VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

203690

చందా వివరాలు

విశాలాంధ్ర

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4.62	రు. 5.00
3 నెలలకు	13.86	15.00
6 నెలలకు	27.72	30.00
సంవత్సరమునకు	44.35	48.00

దినపత్రిక 15 పైసలు

ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 21 సంచిక 166

విజయవాడ 12-9-71 ఆదివారం

8 పేజీలు 18 పై.



పగటి వలె వెలుగు పొందుటకు!
బెంగాల్ లాంపులవారి ఫ్లోరసెంట్ ట్యూబులు
ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జి. వి. పరశురామ్ & కంపెనీ

వరంగల్‌లో ఎర్రజండా యాత్ర

వరంగల్, సెప్టెంబరు 10

కరీంనగర్ జిల్లా నుంచి ఈనెల 7వ తేదీన వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామంలో ప్రవేశించిన ఎర్రజండాకు ఘనంగా స్వాగతం ఇవ్వబడింది. ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి పతాకం వెంట వచ్చారు.

వరంగల్ జిల్లా యువజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆర్. మల్లారెడ్డి యం. కాళిదాసు, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి యల్. వెంకటరామయ్య, వరంగల్ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నంద నారాయణ ఎర్రజండాకు అఖండ స్వాగతం చెప్పారు.

అనంతరం ఎర్రజెండా జిల్లాలోని వివిధ

(మిగతా 2 వ పేజీలో)

బ్రహ్మానందరెడ్డి రాజీనామాకై శ్రీమతి ఇందిరాగాంధి సూచన

తెలంగాణా సమస్యపై చర్చల సందర్భంగా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

తెలంగాణా సమస్య పరిష్కారానికై ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగవలసిందిగా శ్రీ బ్రహ్మానంద రెడ్డికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు సూచించినట్లు తెలియ వచ్చింది.

శ్రీమతి గాంధీ శ్రీ రెడ్డితో నేటి మధ్యాహ్నం పార్లమెంటు భవనంలో జరిపిన చర్చలలో ఈ సూచన చేసినట్లు యు.యన్.ఐ. తెలుపుతున్నది.

శ్రీ రెడ్డి రాజీనామా చేసినట్లయితే, అది ప్రభుత్వానికి, పార్టీ అగ్ర నాయకత్వానికి తెలంగాణా సమస్యను సమర్థవంతంగా చక్కబెట్టడానికి సాధ్యపడుతుందని శ్రీమతి గాంధీ చెప్పినట్లు తెలియవచ్చింది. దీనివల్ల 1972 శాసనసభ ఎన్నికలకుముందే పరిస్థితిని చక్కబెట్టడం సాధ్యపడుతుందని ఆమె చెప్పినట్లు తెలియవచ్చింది.

గుప్తంగా జరిపిన కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశంలో హెచ్చుమంది ఇదే అభిప్రాయాన్ని ప్రకటించినట్లు ప్రధాని చెప్పారు.

తాను అధికారాన్ని అంటిపెట్టుకు కూర్చోవాలని అనుకోవటంలేదనీ, సమస్య పరిష్కారానికి సహాయపడేమాటయితే పదవినుండి వైదొలగటానికి తాను సిద్ధమేనని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినట్లు తెలియ వచ్చింది.

తాను తక్షణం పదవినుండి వైదొలగ దల్చానని శ్రీ బ్రహ్మానందరెడ్డి గట్టిగా చెప్పారనీ, అయితే ప్రధానిమాత్రం కొంతకాలం

(మిగతా 2వ పేజీలో)

గమనిక

యస్. యస్. సి.
(10 వ తరగతి)
పరీక్షా ఫలితాలు
13-9-71 వ తేదీ పేపరులో
ప్రకటించబడతాయి.

మేనేజరు,
'విశాలాంధ్ర'

శాసన మండలి వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 11

24 వ రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ, రాజ్యాంగానికి మరికొన్ని సవరణలను సిఫార్సు చేస్తూ, తీర్మానాలు ఆమోదించిన అనంతరం రాష్ట్ర శాసన మండలి నేడు నిరవధికంగా వాయిదా పడింది.

లూనా-18 విఫలం

మాస్కో, సెప్టెంబరు 11

సోవియట్ యూనియన్ ప్రయోగించిన లూనా-18 మానవ రహిత వ్యోమ నౌక చంద్రునిపై అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంలో నేల దిగుతూ పేలి పోయింది.

భూకేంద్రంతో రేడియో సంబంధాలు తెగిపోయాయని టాస్ ప్రకటించింది.



నేడే చూడండి!
విధిలీల చిత్రమైనది! కొందరిపట్ల పరిస్థితులు ఎంతో కనికరించినా, మరికొందరిపట్ల విధి చాలా నిర్దయగా ప్రవర్తిస్తుంది. అన్నపూర్ణ తనయింటికో గాదు దేశానికే అన్నపూర్ణ కానీ ఏం లాభం? కట్టుకున్న భర్త పరారయ్యాడు. తనవారెవరూ లేని ఈ ప్రపంచంలో ఆమె తిండికి కూడా కరువయింది. బిడ్డలు ఆకలితో అలమటించి పోతున్నారు. అందుకు 'బంగారుతల్లి' ఏం చేసింది? బాబుబక్సర్స్ బంగారుకానుక 'బంగారుతల్లి' చూడండి.
బంగారుతల్లి
లక్ష్మీ పిక్చర్స్
సోల్ డిస్ట్రిబ్యూటర్స్: లక్ష్మీ ఎంటర్ప్రైజెస్



'గర్వంతో ఎగిరిపడె అత్తగారికి గుణపాఠం చెప్పిన చిచ్చుబుడ్డి అల్లుడు!
తప్పక చూడండి!
ఏవియమ్ ప్రొడక్షన్స్ సమర్పించు
బొమ్మా బొరుసా
అరుణ్ ఫిలింస్
AVM
కథ-దర్శకత్వం: కే. బాలచందర్



ఈ రోజు ఆదివారం!
ఆదివారం నాడు మీరు మీ కుటుంబ సమేతంగా సత్కాలక్షేపం చేసి మీ కాలాన్ని సద్వినియోగం చేయాలంటే స్వామివారి వైభవాలు చూచి తరించండి!
తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించు
శ్రీ వేంకటేశ్వర వైభవం
నేడే చూచి తరించండి!



ఈ రోజుల్లో దయ్యాలకు కూడ చోటుందా? వుంటే ఎక్కడుంది?
విఠలాచార్య సమర్పించు
శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ వారి
సి.ఐ.డి. రాజు



సెప్టెంబర్ 17 విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
SBR PICTURES
వై. కన్నయ్య సమర్పించు ఎస్. బి. ఆర్. పిక్చర్స్
నా తమ్ముడు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
నిర్మాత: సూరవరపు భాస్కరరావు
రచన: ఆచార్య ఆత్రేయ
సంగీతం: పెండ్యాల
పూర్ణా ఫిల్మ్స్
NAVRANG
తూర్పు గోదావరి జిల్లా రిలీజు: శ్రీ లక్ష్మీ గణపతి పిక్చర్స్ - కాకినాడ, విజయశ్రీ పిక్చర్స్ ద్వారా

మన రాజకీయాలు

బంగ్లాదేశ్‌కు అనుకూలంగా ప్రపంచ రాజ్యాల మొగ్గు

బంగ్లాదేశ్ విముక్తి పోరాటం ఘన విజయాలు సాధిస్తున్నది. యాహ్యాఖాన్ పశ్చిమ పాకిస్తాన్‌లో సైతం కొత్త చిక్కులు ఎదుర్కొంటున్నాడు. అంతర్జాతీయంగా బంగ్లాదేశ్ పట్ల సహాయ సానుభూతులు అధికాధికంగా పెరుగుతున్నాయి. ప్రజాతంత్ర శక్తులను ఎంతగానో ఉత్సాహపరచే వార్తలు ఇవన్నీ.

బంగ్లాదేశ్‌లో ఎనిమిది తొమ్మిది వంతుల భూభాగం తమ అధీనంలోకి వచ్చిందని ముక్తిఫౌజ్ అధికార వర్గాలు ప్రకటించాయి. పశ్చిమ పాక్ సైనికులు, ప్రాణభయంతో మూకుమ్మడి సెలవులకు దరఖాస్తులు పెడుతున్నారు. ఢాకా నగరంలో సైతం పాక్ పాలకులకు తొత్తులకు భద్రతాభావం లేదు. ప్రజా ద్రోహులైన ప్రభుత్వ అనుకూల వర్గాలు ఢాకా నగరం నుండి పెద్ద ఎత్తున ఖాళీ చేస్తున్నట్లు వార్తలు.

ఈ ఉద్ధృతి ఫలితంగా యాహ్యాఖాన్ కొత్త ఎత్తుగడలు అనుసరిస్తున్నాడు.

బూటకపు చర్యలు

టిక్కాఖాన్‌ను తొలగించి మాలిక్‌ను తూర్పు పాకిస్తాన్ గవర్నర్‌గా నియమించాడు. బూటకపు క్షమాదాన ప్రకటన చేశాడు. ఈ రెండు చర్యలవలన ఎట్టి ఫలితమూ కలుగలేదు, గవర్నర్‌గా పదవీ స్వీకారం చేసిన మాలిక్ అవామీలీగ్ నాయకులతో సంభాషణ జరుపుతానన్నాడు. ఈ పన్నాగమూ విఫలమౌతుంది. ఏమంటే ముజిబుర్ రహిమాన్ నిర్బంధంలో ఉన్నంత వరకూ ఏ ఒక్క అవామీలీగ్ నాయకుడు చర్చల మాటే ఎత్తబోడు.

బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి మహబూబ్ అలం ఢిల్లీ పత్రికా గోష్టిలో ఇదే విషయం స్పష్టం చేసింది. నాలుగు షరతులమీద తాము పాక్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. ఆ నాలుగు షరతులూ ఇవి.

బంగ్లా దేశ్ సర్వస్వతంత్రమైనదిగా గుర్తించాలి. షేక్ ముజిబుర్ రహిమాన్‌ను విడుదల చేయాలి. పాక్ సేనలన్నీ ఉపసంహరించబడాలి జరిగిన నష్టాలకు పూర్తిపరిహారం చెల్లించాలి.

బంగ్లాదేశ్ ప్రభుత్వ వైఖరిని శ్రీ అలం పునరుద్ఘాటించారు. పాక్ సైన్యం హత్యాకాండను ప్రారంభించడం అంతర్యుద్ధానికి మొదలు. అది సాగినంతవరకు తమ ప్రతిఘటన కొనసాగుతూనే ఉంటుందన్నారు.

మరొక వాంఛనీయమైన పరిణామం ఏమంటే బంగ్లాదేశ్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి సలహా సంఘంగా ఏర్పడటం.

ఐక్యసంఘటన

అవామీలీగ్‌కు చెందిన బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ అహ్మద్, విదేశాంగమంత్రి మరికొందరు, అవామి పార్టీకి చెందిన మౌలానా భషానీ, నేషనల్ అవామీపార్టీకి చెందిన ప్రొఫెసర్ ముజఫర్ అహ్మద్, బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీకి చెందిన మణిసింగ్, బంగ్లాదేశ్ నేషనల్ కాంగ్రెసుకు చెందిన మనోరంజన్‌ధార్ — వీరందరూ ఈ సలహా సంఘంలో సభ్యులు.

బంగ్లాదేశ్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ సంఘంలో ఉండటం గమనార్హం.

బూటకపు ఐక్యసంఘటన కమిటీ ఏర్పరచి, భషానీ అనుమతి లేకుండానే ఆయన పార్టీ పేరును అందులో జతచేసిన మార్క్సిస్టు పార్టీ దుష్ట పన్నాగం భగ్నమైంది. మౌలానా ఆనాడే ఆ కుట్రను ఖండించారు. ఇప్పుడు నూతనంగా ఏర్పడిన సలహా సంఘంలో సభ్యత్వం స్వీకరించారు

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించలేదు. కాని ప్రజల ఒత్తిడి ఫలితంగా, అనేక చర్యలు తీసుకోక తప్పలేదు. ఢిల్లీలో బంగ్లాదేశ్ ప్రభుత్వ కార్యాలయం ఏర్పడ్డది. బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి అధికార పూర్వకంగా ఢిల్లీలో పత్రికాగోష్టి జరిపారు. సెప్టెంబర్ 21న ప్రారంభం కానున్న ఐ.రా.స. సర్వసభ్య సమావేశానికి బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గం హాజరుకానున్నది. భారతదేశం, తదితర మిత్రదేశాల సాయంతో బంగ్లాదేశ్ సమస్యను ఐ.రా.స. లోనూ భద్రతా సంఘంలోనూ చర్చనీయాంశం చేయటానికి యత్నాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న మార్పుకు ఇది తార్కాణం.

బంగ్లాదేశ్ వ్యవహారం తమ అంతరంగిక సమస్య అని ప్రపంచాన్ని నమ్మించటానికి యాహ్యాఖాన్ విఫలయత్నం చేశారు. భారతదేశం పాకిస్తాన్ వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నదనే రూపంలో భద్రతా సంఘంలో సమస్యను ప్రస్తావించాలనే కూడా లోగడ యత్నించారు.

ఆ ప్రయత్నాలన్నీ విఫలమైనాయి ఇప్పుడు మరోవలా బంగ్లాదేశ్ సమస్య, అసలు రూపంలో పాక్ నియంత హత్యాకాండను ఖండించే రూపంలో ప్రస్తావనకు రానున్నది.

—సెప్టెంబరు 25కు బంగ్లాదేశ్‌లో హత్యాకాండ ప్రారంభమై ఆరు నెలలు కానున్నది. మొదట్లో ఈ సమస్య స్వరూపాన్ని సరిగా అర్థం చేసుకోని పెక్కు దేశాలు ఇప్పుడు, పాకిస్తాన్ దారుణాన్ని అర్థం చేసుకుంటున్నాయి. ఈ ఆరు నెలల్లో ప్రపంచ ప్రజాభిప్రాయంలో వచ్చిన మార్పును ఐ. రా. స సభ ప్రతిబింబిస్తుందనే ఆశించవచ్చును.

బ్రిటన్ వైఖరిలో మార్పు

మొదట్లో పాక్ హత్యాకాండను బలపరచిన బ్రిటన్ ఇప్పుడు యాహ్యాఖాన్‌ను విమర్శించ సాగింది, దానితో కోపంవచ్చిన యాహ్యాఖాన్ తాను బ్రిటిష్ కామన్వెల్తునుండి నిష్క్రమిస్తానంటూ బెదరించారు. ఆత్మహంకారంతో రొడీషియా ప్రధాని స్మిత్ ఏకపక్షంగా బ్రిటిష్ కామన్వెల్తు నుండి నిష్క్రమించినట్లుగానూ వ్యవహరించాలనుకున్నాడు.

మొదట్లో పాక్‌ను బలపరచిన నేపాల్, ఇండోనేషియాల వైఖరిలో కొంత మార్పు వచ్చింది. శరణార్థులు బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్ళేందుకు వీలు కలిగించే రాజకీయ పరిష్కారం అవసరమని ఈ ఉభయ దేశాలు ఇటీవల ప్రకటించాయి. సింహళ ప్రభుత్వంలోనూ అలాంటి మార్పు వచ్చే సూచన ఉంది. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రస్తుతం సింహళ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు.

పారిస్‌లో జరుగుతున్న అంతర్ పార్లమెంటరీసభ, బంగ్లాదేశ్ శరణార్థుల సమస్య యావత్ప్రపంచానికీ ఆందోళనకరమంటూ తీర్మానించింది.

ఇది అత్యంత ప్రముఖమైన విషయం ప్రపంచంలోని 65 రాజ్యాల నుండి దాదాపు 700 మంది ప్రతినిధులు యీ సభకు హాజరౌతున్నారు, ఇంత విస్తృత వేదికపై నుండి ఈ పాక్ నియంత విధానాల ఖండన వ్యక్తం కావటం ప్రపంచ ప్రజాభిప్రాయంలో వస్తున్న మార్పుకు చిహ్నం.

పశ్చిమ పాకిస్తాన్‌లో యాహ్యాఖాన్‌కు కొత్త చిక్కులు ఏర్పడే సూచనలున్నాయి.

గత ఎన్నికలలో పశ్చిమ పాకిస్తాన్‌లో భుట్టో నాయకత్వానగల పీపుల్స్‌పార్టీకి మెజారిటీ లభించింది. ఆనాడు ముజిబుర్ రహిమాన్‌తో భుట్టో ఒప్పందం కుదుర్చుకుని బంగ్లాదేశ్ స్వయం ప్రతిపత్తిని అంగీకరించి వుంటే, గత ఆరునెలల పరిణామాలు బహుశా మరో రకంగా ఉండేవి. చైనా అనుకూలుడు, భారతవిద్వేషి, బంగ్లాదేశ్ ప్రజల విరోధి ఐన భుట్టో యాహ్యాఖాన్‌తో చేయి కలిపి, బంగ్లాదేశ్ హత్యాకాండను సమర్థించాడు. ముజిబుర్ రహిమాన్‌తో బూటకపు చర్చలు జరిపిన యాహ్యాఖాన్ కుట్రలో భుట్టోకూడా భాగస్వామి. భుట్టో యాహ్యాఖాన్‌లు ఉభయులు కలిసి ఢాకా నుండి ఆకస్మికంగా విమానంలో ముజిబుర్ రహిమాన్‌ను పశ్చిమ పాకిస్తాన్‌కు తరలించిన దారుణాన్ని ప్రపంచం విస్మరించలేదు.

భుట్టోకు ప్రాయశ్చిత్తం

తన పాపానికి భుట్టో నేడు ప్రాయశ్చిత్తం అనుభవిస్తున్నాడు. యాహ్యాఖాన్ పశ్చిమ పాక్‌లో అధికారం తనకు దఖలు చేస్తాడని భుట్టో ఆశించాడు. అలాంటిదేమీ లేదని తానొక నూతన రాజ్యాంగాన్ని ఏర్పరుస్తానని, ఆ ప్రాతిపదికపై కొత్త ఎన్నికలు జరుపుతానని యాహ్యాఖాన్ భుట్టోకు తెలియ చేశాడు.

భుట్టోకు అశనిపాతం అయింది. పీపుల్సు పార్టీలో చీలికవచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాదుకూడదని ప్రతిఘటిస్తే ముజిబుర్ రహిమాన్ వలెనే భుట్టోకుకూడా జైలు ప్రాప్తి తప్పదని యాహ్యాఖాన్ బెదిరించాడు.

పీపుల్సుపార్టీపై దమనకాండ ప్రారంభిస్తే పశ్చిమపాక్‌లో సైతం యాహ్యాఖాన్‌కు ప్రజా ప్రతిఘటన ఏర్పడుతుంది. సింధ్, బెలూచిస్తాన్, పక్తూనిస్తాన్ ఉద్యమాలు తీవ్రరూపం ధరిస్తాయి. యాహ్యాఖాన్ హత్యాకాండలో భాగస్వామి ఐన భుట్టో అధిపత్యం పీపుల్సుపార్టీ నుండి తొలగిపోవటమూ ఖాయం. కనుక తోడు దొంగలైన యాహ్యాఖాన్, భుట్టోలు పరస్పర భర్త్సనకు వెనకాడుతున్నారు.

ఈలోగా మాస్కో వెళ్ళిన పాక్ ప్రతినిధి అనుకున్న దానికంటే ముందుగానే తిరిగి వచ్చాడు, పాక్ హత్యాకాండపట్ల తమ వ్యతిరేకతను సోవియట్ ప్రభుత్వం పదే పదే ఇదివరకే స్పష్టంచేసి ఉంది. అదనంగా పాక్ ప్రతినిధితో మాట్లాడవలసిందేమీలేదని మాస్కో స్పష్టం చేసింది. యాహ్యాఖాన్‌కు చెంపపెట్టు ఇది.

అమెరికా ప్రజాభిప్రాయం అధికాధికంగా యాహ్యాఖాన్‌కు వ్యతిరేకంగా రూపొందుతున్నది. భారత దేశంలో మాజీ రాయబారి గాల్‌బ్రెత్ ఒక ప్రకటనలో స్వయం నిర్ణయాధికారం బంగ్లాదేశ్‌కు యివ్వాలన్నాడు. పారిస్‌లో జరుగుతున్న అంతర్ పార్లమెంటరీ సభలో అమెరికా ప్రతినిధుల్లో సగానికంటే ఎక్కువ మంది బంగ్లాదేశ్ తరఫున భారత్ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు.

యాహ్యాఖాన్ ప్రపంచ ప్రజల నుండి ఎంతగా వేరౌతున్నాడో ఈ ఘటనలన్నీ స్పష్టం చేస్తున్నాయి.

ఇక దిక్కు తోచక, యాహ్యాఖాన్, తన ఆప్త మిత్రుడైన ఇరాన్‌రాజా సలహాకు గాను, టెహరాన్ పరుగెత్తుతున్నాడు.

భ్రమలు కూడదు

ఇన్ని జరిగినా యాహ్యాఖాన్ విధానాలలో మార్పు వస్తుందని ఊహించడం భ్రమే అవుతుంది. అమెరికా ప్రభుత్వం ఈనాటికీ యాహ్యాఖాన్ నిరంకుశత్వాన్ని బలపరుస్తూనే ఉంది. చైనా సరేసరి యాహ్యాఖాన్‌కు నమ్మిన మిత్రదేశం.

ఈ రెంటి అండ చూసుకొని బంగ్లాదేశ్‌లో సరికొత్త సైనిక చర్యలకు యాహ్యాఖాన్ సన్నాహాలుచేస్తున్న సూచనలున్నాయి. వర్షాకాలం ముగిసిన తర్వాత, అక్టోబరు, నవంబరు ప్రాంతాలలో తిరిగి పాక్ సేనల దాడులు ఉధృతం కావచ్చునని వార్తలు. భారతదేశానికి వస్తున్న శరణార్థుల ప్రవాహమూ ఏమీ తగ్గలేదు. బంగ్లాదేశ్‌లో ఏర్పడిన కరువు పరిస్థితులు ఈ ప్రవాహాన్ని మరింత ఎక్కువ చేస్తున్నాయి.

త్వరలో, శరణార్థుల సంఖ్య కోటి సంఖ్యకు చేరవచ్చు.

కనుక కేవలం అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్ని సమీకరించే కృషిలో మాత్రమే నిమగ్నమై బంగ్లాదేశ్ గుర్తింపును వెనక్కు నెట్టటం భారతప్రభుత్వ ఏ పరిస్థితులలోనూ చేయరాదు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించి వారికి ఇతోధికంగా ఆయుధాలు సప్లయి చేయడం ఒక్కటే యాహ్యాఖాన్ తలపెడుతున్న కుట్రలన్నిటికీ విరుగుడు బంగ్లాదేశ్ పోరాటం విజయవంతం కావటానికి ఏకైక మార్గం

గుంటూరు మున్సిపల్ కార్మిక నాయకుల నిరాహార దీక్ష

శాసనమండలిలో ప్రస్తావన

హైదరాబాద్, సెప్టెంబరు 11

గుంటూరు మున్సిపల్ కార్మికసంఘ నాయకుల నిరాహారదీక్షను ప్రభుత్వ దృష్టికి తెస్తూ, నేడు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కనపర్తి నాగయ్య, మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలం వేతన మివ్వలేదని, ఇంతవరకు ఆగస్టునెల వేతనం కూడా ఇవ్వలేదని, వారికి వెంటనే వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

గుంటూరులో 20 సంవత్సరాలుగా పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను ఉద్యోగాల నుండి తీసివేశారని, వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ పరిపాలనా మంత్రి శ్రీ చెంచురామానాయుడుసమాధానం చెపుతూ, నిరాహార దీక్ష విషయం ఇంతవరకు తన దృష్టికి రాలేదని, ఇప్పుడు సభ్యులు తెచ్చిన దృష్ట్యా పరిశీలిస్తామని అన్నారు.

ఫెరర్‌పై ఛార్జిషీట్

—మంత్రి సమాధానం

హైదరాబాద్, సెప్టెంబర్ 11

ప్రస్తుతం అనంతపురం వద్ద నివసిస్తున్న ఫాదర్ ఫెరర్ పైనా, మరో ఎనిమిదిమందిపైనా ఛార్జిషీటు పెట్టడం జరిగిందని పౌర సరఫరాల మంత్రి శ్రీ ఎ. సంజీవరెడ్డి ఈ రోజు శాసనమండలిలో ప్రకటించారు.

ప్రజలకు పంచడానికి ఇచ్చిన బియ్యమును అమ్ముకోవడం, నిధుల దుర్వినియోగం, కుట్ర వగైరా కేసులు వారిపై పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

జనసంఘ్ సభ్యుడు శ్రీ రామారావు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి పై విషయం తెలిపారు.

ఫాదర్ ఫెరరీ విషయంలో రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రత్యేకశ్రద్ధ వహించారని, రాష్ట్రప్రభుత్వం ఆయనకుసహాయం చేస్తుందని శ్రీ తిమ్మారెడ్డి, ఫెరర్‌కు హామీ ఇచ్చారని జనసంఘ్ సభ్యుడు విమర్శించారు.

కాస్మాస్-437 కృత్రిమ ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ నేడు ప్రయోగించింది 95 3 నిముషాలలో కాస్మాస్-437 భూమిచుట్టూ ప్రదక్షిణం పూర్తి చేసిందని టాస్ తెలిపింది.

సింహళ ప్రధానితో స్వరణ్‌సింగ్ చర్చలు

కొలంబో, సెప్టెంబరు 10

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకేతో నేటి సాయంత్రం 1.30 గంటలపాటు రహస్య సంభాషణలు జరిపారు.

చర్చలలో ఉభయదేశాల అధికారులెవ్వరూ పాల్గొనలేదు.

చర్చల వివరాలను గురించి అధికారయుతంగా తెలియక పోయినప్పటికీ, బంగ్లాదేశ్ సమస్యపట్ల ఉభయదేశాలు అనుసరిస్తున్న వైఖరులోగల తేడాను వారు చర్చించినట్లు తెలుస్తున్నది. భారత సోవియట్ మైత్రీ ఒప్పందం, హిందూ మహా సముద్రం భద్రత, తదితర విషయాలను గురించి కూడా వారు చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

భారత-సోవియట్ మైత్రీ ఒప్పందం' భారతదేశం అనుసరిస్తున్న అలీన విధానానికి భంగం కలిగించబోదని శ్రీ సింగ్ సింహళ ప్రధానికి స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

వరంగల్‌లో ఎర్రజెండా

(1వ పేజీ తరువాయి)

కేంద్రాలలో ఈ క్రింది విధంగా పర్యటించింది, ఆయా కేంద్రాలలో బ్యాండు వాయిద్యాలతో ప్రదర్శనలు జరిపిన అనంతరం జరిగిన సభలలో పలువురు నాయకులు ప్రసంగించారు.

యల్లాపూర్‌లో జరిగిన సభలో శ్రీ పాడి మల్లారెడ్డి, హసనపర్తిలో శ్రీ చంద్రమౌళి, శ్రీ రామనరసయ్య, ధర్మసాగర్‌లో శ్రీ వెంకటయ్య, శ్రీ వెంకటరెడ్డి, హనుమకొండలో శ్రీ యస్. వెంకటరెడ్డి, శ్రీ కొర్నేలు ప్రసంగించారు.

వరంగల్ పట్టణంలో సైకిళ్ళ ప్రదర్శనతో ఎర్రజెండాను పూరేగించారు. ప్రదర్శన అనంతరం 5 వేలమందితో బహిరంగ సభ జరిగింది, బహిరంగసభకు శ్రీ ఉప్పలయ్య అధ్యక్షత వహించారు.

8 వ తేదీన ఎర్రజెండాను సర్వంపేట. చెన్నారావు పేటలలో శ్రీ కంది మల్లారెడ్డి, శ్రీ భద్రయ్య స్వాగతం చెప్పారు.

వరంగల్ తాలూకాలోని మామునూరు, పున్నేలు, పనవోలు, పంథిని, వర్ధన్నపేట, రాయపర్తి, నాంచారిమడూరు గ్రామాల గుండా ఎర్రజండా జైత్రయాత్ర సాగింది. ఈ గ్రామాలలో జరిగిన ప్రదర్శనలలోనూ, సభలలోనూ శ్రీయుతులు లక్ష్మీనరసింహారెడ్డి, మహబూబ్ మియా, రామిరెడ్డి. రాజమల్లు, అప్పారావు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఆ రోజు రాత్రి తన్నూర్‌లో జరిగిన బహిరంగ సభకు శ్రీ లాక్యా అధ్యక్షత వహించారు. సభకు 3 వేలమంది ప్రజలు హాజరయ్యారు.

9 వ తేదీ ఉదయం మానుకోట తాలూకా తొర్రూరుకు జైత్రయాత్ర సాగిపోయింది. తొర్రూరులో శ్రీయుతులు వెంకటరామ నరసయ్య, వెంకటమల్లు, వెంకటయ్య, కృష్ణమూర్తి ఎర్రజండాకు బ్యాండు వాయిద్యాలతో స్వాగతం చెప్పారు.

వరంగల్ జిల్లాలో రెండు రోజులపాటు జరిగిన యర్రజండా జైత్రయాత్రకు శ్రీయుతులు ఆర్. మల్లారెడ్డి. యం. కాళిదాసు. యస్. మోహనరావు, ఉప్పలయ్య. మండా నారాయణ నాయకత్వం వహించారు.

తొమ్మిదవ తేదీ ఉదయం 10½ గంటలకు ఎర్రజండా ఖమ్మం జిల్లాలో ప్రవేశించింది

రెబ్బెన గ్రామంలో ఘన స్వాగతం

భారత కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ సందర్భంగా జలియన్ వాలాబాగ్ నుండి ఆగస్టు 15 న బయలుదేరిన ఎర్రజెండా జైత్రయాత్రకు ఉత్తర భారతదేశంలో తన పర్యటనను ముగించుకొని, దక్షిణ భారత దేశంలోని మొదటి రాష్ట్రమైన ఆంధ్రలోని ఆదిలాబాద్ జిల్లాలోని రెబ్బెన గ్రామంలో ఈ నెల 4 వ తేదీ ప్రవేశించిన సందర్భంగా సిర్పూర్ తాలూకా కమ్యూనిస్టు సమితి ఘనమైన స్వాగత మిచ్చింది.

జైత్రయాత్రకు స్వాగతం చెప్పేందుకు కొంతమంది కార్యకర్తలు 14 మైళ్ల దూరం నడిచి వచ్చారు.

ఈ గ్రామంలో జరిగిన ప్రదర్శన శ్రీయుతులు తిరుపతిరావు, జి. మొండి సి. రాజనర్సయ్య, రాజగోపాలరావు నాయకత్వం వహించారు. జండా వెంటనున్న రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి ఎర్రజెండా జైత్రయాత్రను గురించి ఉపన్యసించారు. నల్లగొండజిల్లా బొద్దులగ్రామ బుర్రకథ దళంవారి ఎర్రజండా బుర్రకథ సభికులను ఉర్రూతలూగించింది.

జపాన్ - అమెరికా చర్చలు విఫలం

వాషింగ్‌టన్, సెప్టెంబరు 11

వాణిజ్య ఆర్థిక సమస్యలపై జపాన్, అమెరికాలమధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి, ఈ సమస్యలపై రెండు దేశాల మధ్య మంత్రుల స్థాయిలో గత రెండు రోజులుగా జరిగిన చర్చలు, ఎలాంటి ఒప్పందం కుదరకుండానే నేడిక్కడ ముగిశాయి.

చర్చల అనంతరం ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేయడం జరిగింది. అమెరికా విధించిన 10 శాతం సర్చార్జీ తొలగింపుసమస్య అంతర్జాతీయ ద్రవ్య విధానం తదితర విషయాలపై చర్చలను కొనసాగించగలమని మాత్రమే సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

పాలిటెక్నిక్ కోర్సుల్లో దరఖాస్తులకు గడువు పెంపు

అక్టోబరు 6 వరకు

హైదరాబాద్, అక్టోబరు 11

రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నికల్ కళాశాల కోర్సులలో చేరదల్చినవారు దరఖాస్తులు పెట్టుకోడానికి అఖరుగడువును అక్టోబరు 6వ తేదీవరకు పొడిగించారు,

కొత్తగూడెంలోని ప్రభుత్వ మైనింగ్ సంస్థ మోడల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సులు, హైదరాబాద్ పాలిటెక్నిక్‌లో భారత్ - సోవియట్ ఒప్పందం క్రింద నిర్వహించబడే ఎలక్ట్రానిక్ కోర్సులు, హైదరాబాదు. వరంగల్‌లలో నిర్వహించబడే గర్ల్సు ఒకేషనల్ సంస్థలోని పోస్టు మెట్రిక్ సర్టిఫికెట్ కోర్సులు, హైదరాబాదులోని ప్రభుత్వ ఫైనాన్స్, ఆర్కిటెక్చర్ కళాశాలలో నిర్వహించబడే అయిదు సంవత్సరాల డిగ్రీ కోర్సులకు దరఖాస్తులు పెట్టుకొనేవారికికూడా యీ పొడిగింపు వర్తిస్తుంది.

ఐ.రా.స.కు బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గం

మహబూబ్ ఆలం వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10

త్వరలో జరుగనున్న ఐ. రా. స. సర్వ ప్రతినిధి సభ సమావేశానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు బంగ్లాదేశ్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ మహబూబ్ ఆలం నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో తెలియ జేశారు.

తూర్పు బెంగాల్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యం విషయంలో రాజీపడే ప్రశ్నే లేదని స్పష్టీకరించారు. భారత ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపేందుకు గత పది రోజుల నుండి ఆయన ఇక్కడ వున్నారు.

భారతదేశ నాయకులతో తాను జరిపిన చర్చలను గూర్చి ప్రస్తావిస్తూ బంగ్లా దేశ్ ప్రభుత్వాన్ని, భారత ప్రభుత్వం త్వరలో గుర్తించగలదని, మరికొన్ని దేశాలు భారత దేశాన్ని అనుసరించగలవన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఐ.రా.స. సర్వసభ్య సమావేశానికి 8 మంది సభ్యులుగల ప్రతినిధివర్గం హాజరుకాగలదని అన్నారు.

అత్యంత మిత్రదేశమైన భారతదేశం ఐ.రా.స.లో తమ ప్రభుత్వానికి గట్టి మద్దతు యివ్వగలదని విశ్వసిస్తున్నామని చెప్పారు. ప్రయాణానికి కావలసిన డాక్యుమెంట్లను సంపాదించడం ఏమీ కష్టంకాదని అన్నారు. విప్లవప్రభుత్వ ప్రతినిధులు అనేకమార్లు గతంలో ప్రయాణం చేశారని అతిథ్యంయిచ్చే ప్రభుత్వాలకు అమోదయోగ్యమైనప్రయాణపుడాక్యుమెంట్లు తమకులభించగలవని అన్నారు.

భారతదేశంతోపాటు, అనేక దేశాలు బంగ్లాదేశ్ ప్రజలపట్ల సానుభూతి చూపుతున్నాయని అన్నారు.

బంగ్లాదేశ్‌పట్ల సానుభూతి చూపుతున్న మూడు దేశాల పేర్లు చెప్పవలసిందిగా విలేకరులు కోరగా, బ్రిటన్ పేరు మాత్రం శ్రీ ఆలం తెలియజేశారు. ఇతర దేశాల పేర్లను వెల్లడించలేదు. పశ్చిమ యూరప్ దేశాలు, సోషలిస్టుదేశాలు ఆసియాదేశాలు తమను బలపరుస్తున్నట్లు చెప్పారు.

ఐ. రా. స లో బంగ్లాదేశ్ సమస్యను ఏ విధంగా లేవనెత్తనున్నదీ, శ్రీ ఆలం వెల్లడించలేదు. అంతా ఇతర ప్రభుత్వాలపై ఆధారపడి వున్నదని చెప్పారు.

ఐ.రా.స.లో బంగ్లాదేశ్ ఇంకా సభ్యత్వం పొందలేదు. అందువల్ల బంగ్లాదేశ్ సమస్యను ప్రస్తావించటానికి గల అవకాశాలను గురించి స్నేహదేశాలతో తాము సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.

బంగ్లాదేశ్‌లో పాక్ సైనికులు జరుపుతున్న జనహత్యను ఐరాసలో లేవనెత్తటం జరుగుతుంది. వాటన్నిటికంటె రాజకీయ సమస్య ముఖ్యమైనది.

రాజకీయ సమస్య పరిష్కారం కాని పక్షంలో ఏ ఇతర సమస్యలు పరిష్కారం కావని అన్నారు.

రాజకీయ పరిష్కారానికి షరతులు

రాజకీయ పరిష్కారానికి శ్రీ ఆలం కొన్ని షరతులను సూచించారు,

సర్వ స్వతంత్ర దేశంగా బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం గుర్తించడం షరతులలో ఒకటి.

బంగ్లాదేశ్‌లో పాక్ సైనికులు కొనసాగిస్తున్న మారణహోమాన్ని ప్రస్తావిస్తూ, ఇప్పటికీ శరణార్థుల భారతదేశానికి పెద్ద ఎత్తున తరలివావటం, పాక్ సైనికులు పైశాచిక చర్యలు కొనసాగిస్తున్నారనడానికి నిదర్శనమని చెప్పారు.

పాక్‌తో చర్చలకు సిద్ధమే

బంగ్లాదేశ్ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనేందుకు పాక్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరపటానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని అన్నారు. అయితే నాలుగు వారాలక్రితం బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షులు శ్రీ నజ్రుల్ ఇస్లామ్ ప్రతిపాదించిన నాలుగు షరతుల ప్రాతిపదికగా మాత్రమే ఈ చర్చలు జరగాలని స్పష్టీకరించారు.

బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుని షరతులు

బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షులు శ్రీ నజ్రుల్ ఇస్లామ్ క్రింది షరతులను సూచించారు:

1. సర్వస్వతంత్రమైన దేశంగా బంగ్లాదేశ్‌ను గుర్తించడం.
2. షేక్ ముజిబుర్ రహమాన్‌ను నిర్నిబంధంగా విడుదల చేయటం.
3. బంగ్లాదేశ్‌నుండి పాక్ సైన్యాలు పూర్తిగా వుపసంహరించబడాలి.
4. పాక్ సైనికుల పైశాచిక కృత్యాల వల్ల జరిగిననష్టానికి నష్టపరిహారం చెల్లింపు.

యాహ్యాఖాన్ కీలుబొమ్మ

త్వరలో జరగనున్న ఐ. రా. స. సర్వ ప్రతినిధి సభకు హాజరయ్యే పాక్ ప్రతినిధి వర్గం నాయకులు మహమ్మద్ అలీ పాక్ నియంత యాహ్యాఖాన్ కీలుబొమ్మ అని శ్రీ అలమ్ విమర్శించారు.

గత సార్వత్రిక ఎన్నికలలో మహమ్మద్ అలీ ఓడిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

పాకిస్తాన్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడు శ్రీ నూరుల్ అమీన్‌ను తమ కీలుబొమ్మగా ఎన్నిక చేయుటానికి పాకిస్తాన్ మొదట ప్రయత్నించింది అవామీలీగేతర పార్టీ సభ్యులలో ప్రజలచేత ఎన్నుకోబడిన వ్యక్తి ఈయన ఒక్కడే. ప్రజలచే ఎన్నుకోబడిన వ్యక్తి అవటంచేత శ్రీ అమీన్ పాక్ ప్రభుత్వ విజ్ఞప్తిని తిరస్కరించారు. అయితే అదే పార్టీ ఉపాధ్యక్షులైన మహమ్మద్ అలీ, యాహ్యాఖాన్ కీలుబొమ్మగా ఉండటానికి అంగీకరించారు. గత సార్వత్రిక ఎన్నికలలో మెహమ్మద్ అలికి 12 వేల ఓట్లు రాగా, ఆయనపై గెలుపొందిన అవామీ లీగ్ అభ్యర్థికి 75 వేల ఓట్లు వచ్చాయి.

ఐ. రా. స. కు వచ్చే ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించటానికి ఇంతకంటే మంచివ్యక్తి పాకిస్తాన్ ప్రభుత్వానికి లభించ లేదని అన్నారు.

కార్పొరేట్ సంస్థగా రాయలసీమ అభివృద్ధి బోర్డు

ఎకనామిక్స్ పరిశోధనా మండలి సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 11

రాయలసీమ అభివృద్ధి బోర్డును ఒక కార్పొరేట్ బాడీగా మార్చాలని అప్లయిడ్ ఎకనామిక్స్ పరిశోధనా జాతీయ మండలి సూచించింది.

శ్రీ చెంగల్‌రెడ్డి, శ్రీయుచేంద్రపల ప్రశ్నలకు సమాధానంగా ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగారావు రాష్ట్రశాసన మండలిలో నేడీ విషయాన్ని తెలియజేశారు.

అధిక అధికారాలు యిచ్చి కార్పొరేట్ సంస్థగా మార్చే విషయాన్ని పరిశీలించే ముందు రాయలసీమ ప్రణాళిక మరియు అభివృద్ధిబోర్డుపని తీరును మరికొంతకాలం చూడాలని మంత్రి చెప్పారు.

జాతీయ సమైక్యత శిబిరాల నిర్వహణ

అంతర్రాష్ట్ర విద్యార్థుల ఉపాధ్యాయుల జాతీయ సమైక్యతా శిబిరాలను వివిధ రాష్ట్రాలలో నిర్వహించే కార్యక్రమాన్ని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలికి అప్పగించిందని రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియజేశారు.

బీహారు హర్యానా, జమ్మూ - కాశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లకు ఈ శిబిరాలు ఉద్దేశించబడినవన్నారు. ప్రతి రాష్ట్రం 15 మంది విద్యార్థినులను, ముగ్గురుఉపాధ్యాయినులను పంపాలన్నారు. కొన్నిరాష్ట్రాలు, యీ మేరకు పంపనందున మన రాష్ట్రం నుండి 15 మంది విద్యార్థినులు, ముగ్గురు ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

బంగ్లా శరణార్థుల సమస్య ప్రపంచానికే ఆందోళన

అంతర్ పార్లమెంటరీ మహాసభ తీర్మానం

పారిస్, సెప్టెంబరు 10

బంగ్లాదేశ్ శరణార్థుల సమస్య యావత్ ప్రపంచానికి ఆందోళనకరంగా వున్నదని, ఇక్కడ జరుగుతున్న అంతర్ పార్లమెంటరీ మహాసభ ఏకగ్రీవంగా నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

శరణార్థుల సహాయార్థం కొనసాగుతున్న కృషికి, తూర్పు బెంగాల్‌లో సహాయక చర్యలుకొనసాగించటానికి ఉదారంగా సహకరించవలసిందిగా ప్రపంచంలోని అన్ని ప్రభుత్వాలకు, ప్రభుత్వ-ప్రయివేటుసంస్థలకు తీర్మానం విజ్ఞప్తి చేసింది.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘానికి, ఐ.రా.సకు సకల సౌకర్యాలను కొనసాగించవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరింది.

ఈ విషయానికి సంబంధించి భారతదేశం ఒక ముసాయిదా తీర్మానాన్ని, అమెరికా ఒక ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాయి. అయితే ఈ రెండు ముసాయిదా తీర్మానాల నుండి రూపొందించిన రాజీ తీర్మానాన్ని అంతర్ పార్లమెంటరీ మహాసభ ఆమోదించింది.

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైనికులు కొనసాగిస్తున్న జనహత్యను భారత దేశం రూపొందించిన ముసాయిదా తీర్మానం ఖండించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బెంగాల్ ప్రజలు వ్యక్తం చేసిన కోర్కెలను గౌరవించవలసిందిగా తీర్మానం పాకిస్తాన్‌ను కోరింది.

తూర్పు బెంగాల్ నుండి భారతదేశానికి శరణార్థుల రాకను అరికట్టేందుకు వీలైనన్ని చర్యలు తీసుకోవాలని, కరువు నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని అమెరికా తన ముసాయిదా తీర్మానంలో పాక్‌ను కోరింది. తూర్పు పాకిస్తాన్‌లో శాంతియుత పరిస్థితులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని కూడా పాకిస్తాన్‌ను కోరింది.

రాజీ తీర్మానంలో ఒక పేరాగ్రాఫ్‌ను మహాసభ తిరస్కరించింది.

తూర్పు బెంగాల్ నుండి భారతదేశానికి శరణార్థులు వెళ్ళటాన్ని అరికట్టే నిమిత్తం, భారతదేశంలోని శరణార్థులుభద్రతాభావంతో, స్వచ్ఛందంగా స్వస్థలాలకు వెళ్ళటానికి అనువగు పరిస్థితులను కల్పించే నిమిత్తం, శాంతియుత, ప్రజాతంత్ర చర్యలను కొనసాగించవలసిందిగా ఈ పేరా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరింది.

ఈ పేరాను అంగీకరించినట్లయితే తూర్పు బెంగాల్‌లో పాకిస్తాన్ ఇంతవరకూ తీసుకున్న చర్యలు శాంతియుతమైనవి, ప్రజాతంత్రమైనవని మహాసభ గుర్తించినట్లే కాగలదని ఫ్రెంచి ప్రతినిధి అన్నారు.

ఈ పేరాగ్రాఫ్‌కు అనుకూలంగా భారత ప్రతినిధివర్గంఓట్లతో సహా మొత్తం 295 ఓట్లు రాగా, 101 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. 141 మందిఓటింగ్‌లో పాల్గొనలేదు, పేరాగ్రాఫ్‌ను ఆమోదించటానికి మూడింట రెండువంతుల ఓట్లు అవసరం.

బ్రహ్మానందరెడ్డి రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

పాటు ఆయన్ని కొనసాగాల్సిందిగా కోర వచ్చునని సూచనలు తెలుపుతున్నాయని యు. యన్. ఐ. వ్రాస్తున్నది. కొత్త నాయకత్వానికి నెమ్మదిగా అధికారం బదిలీకి వీలుగా ఆ విధంగా చెయ్యాల్సిందిగా ఆమె కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎప్పుడు రాజీనామా చేసేది, కొత్త నాయకత్వంలో ఎవర్ని ఎన్నుకొనేదీ నేటి సాయంత్రం ప్రధానితో జరిగే చర్చలలో రావచ్చునని భావిస్తున్నారు. అయితే శ్రీ రెడ్డి అనంతరం ఆ పదవి చేపట్టేది ఎవరు అనేది తెలియలేదు."

అయితే ఆంధ్ర ప్రాంతానికి కూడా అంగీకార యోగ్యమైన తెలంగాణా నాయకునికి ముఖ్యమంత్రి పదవి లభించవచ్చని ఒక అభిప్రాయం ఉన్నది, అయితే కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి పదవిని చేపట్టవచ్చని అత్యధికులు భావిస్తున్నట్లు యు. యన్. ఐ భోగట్టా శ్రీ సంజీవయ్య రాయలసీమ ప్రాంతం వారైనప్పటికీ తెలంగాణా ప్రాంత నాయకుల అభిమానాన్ని పొందినవారని యు. ఎన్. ఐ వ్రాస్తున్నది.

రామచంద్రపురం విద్యార్థి భద్రాచలం వద్ద దుర్మరణం

భద్రాచలం, సెప్టెంబరు 11

రామచంద్రపురంకు చెందిన 10 వ తరగతి విద్యార్థి కిశోర్ అనే బాలుడు ఎక్స్‌కర్షన్‌కు యిక్కడకువచ్చి ప్రమాదవశాత్తు యిక్కడ గోదావరిలో కొట్టుకపోయి మరణించాడు.

ఆ విద్యార్థి ఎక్స్‌కర్షన్ బృందంతోబాటు వచ్చాడు. నదిలో స్నానం చేస్తుండగా ప్రవాహంలో పడికొట్టుకపోయాడు

చౌకడిపోల ముందు పేద ప్రజల క్యూలు

హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నాయకుల ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 11

ప్రభుత్వం కిలో రూపాయికి సరఫరా చేసే బియ్యంకు కొనుగోలుకోసం జంట నగరాల్లో పేదప్రజలు గంటల తరబడి క్యూలలో నిలవాల్సి వస్తున్నదని దానివల్ల వారి దినసరి ఆదాయాలు కూడా కోల్పోవలసి వస్తున్నదని పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు ఎ. శ్రీరాములు, ఎం. ఎ. రజాక్‌లు ఒక ప్రకటనలో తెలిపారు,

రోజువారీ కూలిచేసుకుని బ్రతికే పేద ప్రజలకు యిది చాలా నష్టంకల్గిస్తున్నది. అందువల్ల చౌకధరలకు బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం మరిన్ని షాపులను తెరవాలని కంట్రోలు ప్రైవేటు షాపులను తెరవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

కిలో బియ్యం ధర రూపాయి ఉండటం వల్ల పేదప్రజలకు ధర చాలా ఎక్కువైంది, కిలో 80 పైసలకు అమ్మించాలని వారు కోరుతున్నారు.

ఇందుకై ఆందోళన జరిపేందుకు పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రేపు ఒక సమావేశం ఏర్పాటు చేసింది.

ప్రాగా టూల్స్ కార్మికుల పోరాటానికి సంఘీభావం ప్రకటించాల్సిందిగా నగరంలోని అన్ని కార్మిక సంఘాలకు వారు పిలుపు నిచ్చారు, ప్రాగాటూల్స్ కార్మికులకు సంఘీభావంగా ఒక రోజు సానుభూతి సమ్మె జరిపే విషయాన్ని కూడా రేపటి సమావేశంలో కౌన్సిల్ నిర్ణయిస్తుందని ప్రకటన తెలిపింది.

రాష్ట్ర పార్టీ మహాసభసన్నాహాలు

స్వాగతద్వారాల ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాదు సెప్టెంబరు 11

హైదరాబాదులో ఈనెల 21 నుండి 27 వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి 12 వ మహాసభకు హాజరయ్యే ప్రతినిధుల గౌరవార్థం అనేకచోట్ల స్వాగత ద్వారాలు నిర్మించాలని మహాసభల ఆహ్వాన సంఘం ప్రచార విభాగం నిర్ణయించింది. మొత్తం నగరాన్ని 8 విభాగాలుగా విభజించి సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి విభాగంలోను సైకిలు ప్రదర్శనలు, వీధి సమావేశాలు, గోడలపైన నినాదాలు వ్రాయటం తదితర కార్యకలాపాలు ముమ్మరంగా సాగించదలిచారు. ఫ్యాక్టరీలలోను, వివిధ బస్తీలలోను వరుసగా సమావేశాలు జరపటానికి ఒక కార్యక్రమం రూపొందించారు.

హైదరాబాదులో నేడు

యువభారతి అష్టమ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్ భవనంలో 'కావ్యలహరి' గ్రంథాన్ని శ్రీ వానమామలై వరదాచార్యులు ఆవిష్కరిస్తారు. చేమకూర 'విజయ విలాసం' పై దివాకర్లవారు ప్రసంగిస్తారు. శ్రీ నార్ల వెంకటేశ్వర రావు అధ్యక్షతవహిస్తారు. విద్యామంత్రి శ్రీ నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొంటారు.

హిమాయత్‌నగర్‌లో ప్రజా సేవాదళ శిక్షణ శిబిరం ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 11

హిమాయత్‌నగర్‌లో మరో ప్రజా సేవాదళ శిక్షణా శిబిరానికి సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఎ. రజాక్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

మతతత్వవాదులు స్వార్థ ప్రయోజనాలను కోరేవారికి వ్యతిరేకంగా ప్రజా జీవనాన్ని రక్షించేందుకు, ఉద్యమాలను నిర్వహించేందుకు ప్రజాసేవాదళ్ కార్యకర్తలు శిక్షణను నిర్వహించాలని శ్రీ రజాక్ పిలుపు యిచ్చారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రజల రక్షణకై తన జీవితాన్ని అర్పించేందుకు కూడా సిద్ధంగా వుండాలన్నారు.

ప్రజాసేవాదళ్‌లో చేరేందుకుఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చిన యువజనులను, విద్యార్థులను, యువజన, విద్యార్థినాయకులు శ్రీ పుల్లారెడ్డి, శ్రీ రామనర్సింహారావులు అభినందించారు. దేశ సామాజిక, రాజకీయ జీవనాన్ని కలుషితం చేస్తున్న మతవాదులు, అభివృద్ధి నిరోధక శక్తులను పూర్తిగా తుడిచిపెట్టేందుకై ప్రజా సేవా దళ శిక్షణ శిబిరంలో చేరిన వారిని అభినందించారు.

నిక్సన్ ప్రకటన: టాస్ విమర్శ

మాస్కో, సెప్టెంబరు 9

కార్మికులను దోపిడీకి గురిచేసి అమెరికా ప్రభుత్వం తన ఆర్థిక యిబ్బందులను పరిష్కరించుకొనాలని ప్రయత్నిస్తుందని టాస్ నేడు విమర్శించింది.

తెలంగాణాలో ఇంటర్ మీడియట్ ప్యాసైన విద్యార్థులు

హైదరాబాద్, సెప్టెంబరు 11

తెలంగాణాలో 1970-71 సంవత్సరంలో ఇంటర్ మీడియట్ కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థులను డిగ్రీ కోర్సులలో చేర్చుకొనవలసిందని ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్ర శాసనసభ మండలిలో విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడీ విషయాన్ని ప్రశ్నోత్తరాల సమయంలో తెలియ చేశారు.

రెండు విశ్వవిద్యాలయాలు ఇంకా సమాధానం తెలుపలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఆంధ్ర ప్రాంతంలో 1971 మే మాసంలోను, తెలంగాణా ప్రాంతంలో జూన్ 25 నుండి జులై 9 వరకు నిర్వహించడం జరిగిందన్నారు.

కొత్త రైల్వేలైన్ల నిర్మాణం

కొత్త రైల్వేలైన్ల నిర్మాణం నిధుల లభించటంపై ఆధారపడి వుంటుందని ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు రాష్ట్ర శాసన మండలిలో నేడు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదన వున్నదా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా రాష్ట్ర ప్రభుత్వానికి యీ విషయమై ఏమీ తెలియదన్నారు.

గుంటూరు, మాచెర్ల మీటరు గేజ్‌ను బ్రాడ్‌గేజ్‌గా మార్చేందుకు, నడికుడి నుండి సికింద్రాబాద్‌కు మిర్యాలగూడా, నల్గొండల మీదుగా కొత్త లైనును నిర్మాణానికి ప్రాథమిక ట్రాఫిక్ సర్వే జరిపేందుకు కేంద్రం అనుమతించిందన్నారు. భద్రాచలం నుండి కొవ్వూరు వరకు రైల్వే లైనును నిర్మించడంపై యింతకు పూర్వం ఆపిన సర్వేను తిరిగి రూపొందించేందుకు అనుమతి వచ్చిందన్నారు.

గుత్తపత్రికలూ-యాజమాన్య వికేంద్రీకరణ ప్రతిపాదనలు

పత్రికలను గుత్త పారిశ్రామిక కుటుంబాల విష కౌగిలి నుండి విడదీసి, యాజమాన్యాన్ని వికేంద్రీకరించాలన్న ప్రతిపాదన లింకా బిల్లు రూపం ధరించనేలేదు. ఈలోగా, ఈ ప్రతిపాదనను మొగ్గలోనే త్రుంచెయ్యాలన్న విషపూరితమైన దాడి ముమ్మరంగా సాగిపోతోంది.

శ్రీ భూపేష్ గుప్తా

“స్వాతంత్ర్యం ప్రమాదంలో పడింది. దాన్ని మీ శాయశక్తులా కాపాడండి” - అన్న జవహర్లాల్ నెహ్రూ ప్రసిద్ధ వాక్యాలను దిన్లాల దాకా అయిన హిందూస్థాన్ టైమ్స్ దొంగిలించి, తనకు సహజసిద్ధమైన పద్ధతిలో, ప్రజల మనస్సులను గందరగోళ పరచడానికి తప్పుదోవ పట్టించడానికి వాటిని వాడుకొంది. ప్రెస్ ఫౌండేషన్ ఆఫ్ ఆసియా (పి. ఎఫ్. ఎ) అనేదే సంస్థకూడా (దీనికి పెట్టుబడి పెట్టినది ఫోర్డు ఫౌండేషన్) ఇండోనేషియా బాలీ నుండి మొదటిదెబ్బ కొట్టింది. పి.ఎఫ్.ఎ జనరల్ అసెంబ్లీ సమావేశంలో, కంపెనీల చట్టానికి తెచ్చిపెట్టబడిన సవరణలు “భారతదేశంలో “స్వేచ్ఛాయుతము, బాధ్యతాయుతములయిన పత్రికల అస్తిత్వానికి స్వస్తి వాచకం పలకడమే”నని ఒక తీర్మానంలో పేర్కొంది.

సిండికేట్, జనసంఘ్, స్వతంత్రపార్టీ విన్యాసాలను ఆడించే ఆర్. ఎస్. ఎస్. పత్రిక ఆర్గనైజర్, రాజాజీ, తదితర అభివృద్ధి నిరోధకులూ - అందరూ కూడా యీ పాటను తందానతాన పాడుతూ, గుత్త పెట్టుబడిదారులను బలపరచ పూనుకున్నారు. అంతే కాదు. అధికార, మంత్రివర్గ శాఖల్లో బహిరంగమైన తావుల్లో హడావుడిగా గుసగుసలు సాగుతున్నాయి.

కంపెనీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ రఘునాథ రెడ్డిపైనా, సమాచార రేడియో మంత్రి శ్రీమతి నందినీ శతపథిపైనా, రేడియో మంత్రిత్వశాఖ కార్యదర్శి అయిన శ్రీ ఆర్. పి. దత్తుపైనా ప్రత్యేకించి తీవ్రమైనదాడులు జరుగుతున్నాయి. “ఈ బిల్లు ముసాయిదాను పైన పేర్కొనబడిన ముగ్గురే తయారుచేశారు. బిల్లులోని మరింత ప్రమాదకరమైన భావాలు ప్రధాన మంత్రి దృష్టికిగాని, మంత్రి వర్గ దృష్టికిగాని, తీసుకొని పోబడలేదు” అని హిందుస్థాన్ టైమ్స్ సూచించింది.

కొందరు పత్రికా యజమానులూ, వారి తొత్తులైన సంపాదకులూ కూడా ప్రధాన మంత్రి యింటిచుట్టూ తిరుగుతున్నారు.

ప్రభుత్వ ప్రతిపాదన

ఎన్నడో, 1954 లో, ప్రెస్ కమిషన్ నివేదికలో సూచించబడిన సలహాల అమలును యిన్నాళ్ళ తర్వాత జరుప తలపెట్టడం తప్ప, ప్రభుత్వం యిప్పుడు కొత్తగా చేసిందేమీ లేదు. పత్రికల యాజమాన్య వికేంద్రీకరణ వంటి ప్రెస్ కమిషన్ సలహాలు గత 17 సంవత్సరాల పాటు అమలు జరపకుండా తొక్కిపెట్టి వుంచింది. కాని, అప్పట్లో, పార్లమెంటులో యీ నివేదికపై జరిగిన చర్చ క్రమంలో మటుకు, ప్రభుత్వం దానిపై యీ సలహాలు అమలు జరపబడతాయనీ, కొన్ని సూత్రాల విషయంలో అన్నిటికే కొన్ని చర్యలు తీసుకోబడ్తాయనీ హామీ యిచ్చింది.

అయితే, పేజీల సంఖ్యనుబట్టి ధరలను నిర్ణయించే శాసనాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. పత్రికల యాజమాన్య వికేంద్రీకరణ జరగాలని పార్లమెంటులో, పత్రికా రచయితల వేదికపై విడువకుండా డిమాండ్ చెయ్యబడుతూనే వుంది కాని, గుత్తపత్రికాధిపతులూ, ప్రభుత్వ యంత్రాంగంలో తిష్టవేసుకొని ఉన్నవారి దావేదారులూ, పత్రికల యాజమాన్య వికేంద్రీకరణకై ఎంత తెరిపి లేకుండా వచ్చిన డిమాండ్లను మేరకు బుట్ట దాఖలు చేస్తూ వచ్చారు. రేడియో సమాచార శాఖకు బాధ్యుడుగా ఉన్న శ్రీ బెజవాడ గోపాలరెడ్డి “భారతదేశ పత్రికారంగంలో గుత్త యాజమాన్యం ఉన్నదని నేను నమ్మను” అనేటంతవరకూ పోయారు.

“ఫోర్త్ ఎస్టేట్” అని పిలవబడే పత్రికలు, మన దేశంలో బిర్లాలు, గోయెంకాలు, టాటాలు, మఫత్‌లాల్‌లు, జైన్‌లవంటివాళ్ళ స్వంత ఎస్టేట్లుగా మారిపోయాయి. వాటిపై గుత్త పత్రికా యజమానుల కబంధ కౌగిలిని మరింత దృఢతరం చేసేందుకు గాను, ప్రముఖ భారతీయ పత్రికా సంపాదకుల్లో ఒకరైన శ్రీ ఎమ్. చలపతిరావుగారి మాటల్లో - ప్రెస్ కమిషన్ రిపోర్టు వెలువడిన తర్వాత కూడా, 17 సంవత్సరాల కాలం “పెంపొందింపు, తగ్గింపు “అవ్వ జెప్పి ఊరుకొన్నందుకే ప్రభుత్వంపైదాడి చెయ్యాల్సి ఉందిగాని, మరెందుకూ కాదు.

1972 నాటికి పారిశ్రామిక సంస్థల యాజమాన్యాల పత్రికల సర్క్యులేషన్ మొత్తం సర్క్యులేషనులో 60 శాతముంది. అలాంటివే నాలు, మొత్తం సర్క్యులేషన్‌లో 70 శాతం వారి చేతుల్లో ఉంది. ముఖ్యమైన ముఖ్య పట్నాల్లో, సర్క్యులేషన్‌లో 80 శాతం 7 వార్తాపత్రికల కూటముల చేతుల్లో ఉంటూ. మనదేశంలోని దిన పత్రికల మొత్తం సర్క్యులేషనులో 8వ వంతును రామనాథ్ గోయెంకాకు చెందిన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూపు ఆక్రమించింది. యాజమాన్యంలో ఉన్న యీ కేంద్రీకరణను సర్క్యులేషను పై గుత్త పత్రికాధిపతుల అనుపమ వార్తా పత్రికలరిపోర్టుమ సైతం కావర లేదు.

ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రత్యేకించి గమనించాల్సి వుంది. ఈ చెడుగంతా ప్రభుత్వపు అకర్మణ్యత్వం వల్లనే పెరగలేదు.

అడ్వర్టయిజ్‌మెంట్లు వద్ద పెద్ద రుణాలు మొదలైనవి యివ్వడం ద్వారా ప్రభుత్వం గుత్తపత్రికలను, పాముకు పాలుపోసి పెంచినట్లు పెంచింది. ఉదాహరణకు న్యూఢిల్లీలో అనేక అంతస్తుల భవన నిర్మాణానికిగాను హిందూస్థాన్ టైమ్స్‌కు ఎల్. ఐ. సి. రు. 50 లక్షల రుణాన్నిచ్చింది. మధుర నుండి మరో ఎడిషన్ ప్రారంభించేందుకు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు, అహ్మదాబాద్ నుండి మరో ఎడిషన్ తెచ్చేందుకు టైమ్స్ ఆఫ్ ఇండియాకు అనుమతియివ్వబడింది. అందుకుగాను వాటికి న్యూస్ ప్రింటు కోటాలు కూడ యివ్వబడ్డాయి. అప్పటి సమాచార శాఖ మంత్రి రాజ్యసభలో “వాళ్ళకు కొత్త అంగుళం న్యూస్‌ప్రింటు కూడా యివ్వం” అని బల్లగుద్ది చెప్పిన తర్వాతే ఈ న్యూస్ ప్రింట్ కోటాలు యివ్వడం జరిగింది. ఆ యివ్వటం కూడా అంగుళాల న్యూస్‌ప్రింట్ కాక, మైళ్ళ పొడుగుండే న్యూస్ ప్రింటు వారికి అప్పించబడింది.

అలాగే భారతదేశంలోని ప్రధాన వార్తా సంస్థలైన పి. టి. ఐ., యు. ఎన్. ఐ లకు కూడా ప్రభుత్వపోషణ లభించింది. ఈ రెండు సంస్థలు కూడా గుత్తయజమానుల పకీళ్ళలో ఉన్నాయన్న సంగతి అందరికీ తెలిసినదే. పి. టి. ఐ కి లభించే ఆదాయంలో సగం రు. 40 లక్షలు భారత ప్రభుత్వంనుండే లభిస్తున్నాయి. ఇదికాక, ప్రభుత్వం పి. టి. ఐ. కి యితర సౌకర్యాలు కూడా చేస్తోంది. పి. టి. ఐ. నూతన భవన నిర్మాణానికిగాను ప్రభుత్వం రు. 50 లక్షలు అడ్వాన్సుగా యిచ్చింది. లోక్ సత్తాసం. ఆన సత్తాసు రు. 60 లక్షల అడ్వాన్సును ప్రభుత్వం టెలిఫోన్ ద్వారా మంజూరు చెయ్యడం, దానిమీద పార్లమెంటులో పెద్ద గలభాను లేవదీయడం, బహుశా పాఠకులు మరిచిపోయి వుండరు.

దోపిడిలో శతాంశం

ఆర్థిక రంగంలో, బడా వ్యాపార్లు చేస్తున్న బహుముఖ దోపిడీలో గుత్త పత్రికల పెట్టుబడి అన్నది ఒక అంశం మాత్రమే. జనవరి నిమెంటు. జో పరిశ్రమంతోపాటు టట్టా వ్యాపారులు భారతీయ పత్రికలపై గుత్తాధిపత్యం సంపాదించడమన్నది యాదృచ్ఛికంగా జరిగిన విషయం కాదు. గుత్తపెట్టుబడిదారుల ఆధిపత్యంలోవున్న పారిశ్రామిక సంస్థల చేతుల్లో పెద్ద సంఖ్యలో వార్తా పత్రికా సంస్థలను సంపాదించిన ఉదాహరణలున్నాయి. దాటి యీ మిలాఖత్ ప్రత్యక్షమైనదేకాక, ప్రగాఢమైనది కూడా. గోయెంకా గారి పత్రికలను సంపాదించిన విధం టట్టా వ్యాపారంలోను, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీవంటి పరిశ్రమల్లో వాటాలను తమ గుప్పెట్లో పెట్టుకోవడంలోనూ వినియోగించబడ్డాయన్న ఆ విధి యోగాలు పార్లమెంటులోనూ, బయటా కూడా వివరించాయి. ఒక కోటి రూపాయల చెల్లించబడిన పెట్టుబడి మాత్రమే గల గోయెంకా గారి పత్రికలకు రు. 30 కోట్ల విలువగల ఆస్తులున్నాయి.

పత్రికా పరిశ్రమలో తమకుగల గుత్తాధిపత్యాన్ని యీ గుత్త పత్రికాధిపతులు కొందరు పత్రికా రచయితలను కొనివేయ్యడానికి, వారికిబలాదూర్ పెట్టి పత్రికా ప్రపంచంలో పంచమాంగదళాన్నొకదాన్ని సృష్టించడానికి ప్రయోగించడమే అత్యంత హీనమైన విషయం. పెద్ద పత్రికల సంపాదకుల్లో కొందరు ఏ రోజైనా ఇస్లామాబాద్‌లోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో చేరడానికి అవసరమైన యోగ్యతలన్నీ కలిగి వుంటారు.

గుత్త పత్రికాధిపతుల విద్రోహానికి సంబంధించిన యిటీవలి ఘటనలు కొన్నింటిని జ్ఞప్తికి తెచ్చుకోవడం అవసరమనుకుంటాను. బ్యాంకుల జాతీయకరణను గుత్త పత్రికలు వ్యతిరేకించాయి. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఫ్రాంక్ మొరేస్ యిలా రాశారు:

“భారతదేశ పరిపాలన ఢిల్లీలో జరుగుతోందా లేక మాస్కోలో జరుగుతోందా అన్న అనుమానం ఒక్కొక్కసారి కలుగుతూ ఉంటుంది. శ్రీమతి ఇందిరాగాంధీ అత్యంత నాటకీయంగా చేసిన బ్యాంకుల జాతీయకరణ క్రెమ్లిన్ ప్రభువుల మెప్పును సంపాదించిపెట్టుతుందనడంలో సందేహంలేదు.”

స్టేట్స్‌మన్ ఏమందో చూడండి: “ఆర్థిక వ్యవస్థపై నిర్బంధాల పెత్తనాన్ని, దాని ప్రయోజనాలను వ్యక్తి యిష్టాయిష్టాలకో, రాజకీయ అవకాశవాదానికో బలి యివ్వడాన్ని గట్టిగా ఖండించాల్సి వుంది.” “ప్రజల వనరులను తీవ్రంగా కుదించడమే” అంది ది హిందూ. గుత్తపత్రికలు బ్యాంకుల జాతీయకరణకు వ్యతిరేకంగా తీవ్రమయిన ప్రచారం చెయ్యడమేకాక, రాజభరణాల రద్దును కూడ తీవ్రంగా వ్యతిరేకించాయి. దానికి రాజ్యాంగచట్టాన్ని సవరించే పేరున గుత్త పత్రికలు [illegible] అన్నాయి.

అయితే అవే గుత్త పత్రికలు అత్యవసర పరిస్థితుల చట్టాన్ని, రైల్వేల సవరణ చట్టాన్ని బలపరిచాయి. ట్రేడ్ యూనియన్, తదితర ప్రజాస్వామ్య హక్కులపై దెబ్బ తియ్యడమే యీ రెండు చట్టాల ప్రత్యేకత. స్వేచ్ఛకు పూజాపీఠమని చెప్పుకునే యీ గుత్తపత్రికలు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెసును కోరాయి. ఆంతరంగిక భద్రతా చట్టమన్న పేరున అది పునరుద్ధరించబడినప్పుడు గుత్త పత్రికలు అటువంటి చట్టాన్ని గొంతెత్తి బలపరిచాయి. “ప్రాథమిక హక్కుల” పేరున అది యీ పని చెయ్యడమే విడ్డూరమైన విషయం.

స్వేచ్ఛకాదు అదుపు

అభివృద్ధినిరోధక గుత్తపత్రికా యజమానులకు, దాని తైనాతీలకు కావలసిన వాటిలో చిట్టచివరిది స్వేచ్ఛ. నిజానికి వాళ్ళ చేతుల్లో మొట్టమొదట హతమైనది స్వేచ్ఛ. అన్నిరకాల స్వేచ్ఛలూ అలోచనాలిచ్చి, చిట్టచివరకు వాటిని విధ్వంసించడానికి, తమ చేతుల్లో ఉన్న పత్రికలను ఆయుధంగా వాడుకుంటున్నారు. మన దేశంలోని గుత్తపత్రికలు యీ దగుల్బాజీ పని చెయ్యడానికి అవసరమైన శక్తిని యింతవరకూ సంతరించుకొన్నాయి.

1969 ఆగస్టులో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలోను, కాంగ్రెస్‌లో చీలిక వచ్చిన కీలకమైన రోజుల్లోనూ కూడా గుత్త పత్రికల విషవృష్టి వెల్లువెత్తింది. బడాపత్రికల్లో దాదాపు, మితవాదులు అధికారాన్ని హస్తగతం చేసుకొనేందుకు చేసిన ప్రయత్నాన్ని సిగ్గువిడిచి, పచ్చి అబద్ధాలు, వక్రవ్యాఖ్యానాలు, ప్రజల్లో భీతావహం కల్పించడం, రెచ్చగొట్టడం, కొందరు వ్యక్తులపై ఆధార రహితమైన నిందారోపణచేసి వారిని కించపరచడం, అసభ్య అశ్లీల ప్రచారాల ద్వారా దారుణ ప్రజా జాతీయ భావావేశాన్ని, సద్వ్యవహారాన్ని ఆ పత్రికలు ప్రత్యక్షంగా బలపరచ పూనుకొన్నాయి.

ఆ తర్వాత, “బృహత్తర కూటమి” పేరున ఏర్పడిన సిండికేట్ - జనసంఘ్ - స్వతంత్ర - దుష్టకూటమికి గుత్త పత్రికలు విడివిడిగాను, కలిసికట్టుగాను బాకాలుగా మారాయి. అప్పట్లో, ఎవరి స్వేచ్ఛను అవి బలపరచినట్లు?

శ్రమజీవుల ఆశలపట్ల, ఆకాంక్షలపట్ల గుత్త పత్రికలు ఎప్పుడూ ప్రతికూలంగానే ఉంటూ వచ్చాయి. గుత్త పత్రికల్లో ఉద్దేశపూర్వకంగా ప్రజాభిప్రాయం రాకుండా చూసేవారు. శ్రమజీవులను, వారి పోరాటాలను చిన్నచూపు చూడటం, వాటిపై దాడి చెయ్యడమే ప్రథమ ఆదేశంగా పెట్టుకొని, గుత్త పత్రికలు పని చేస్తున్నాయి.

ప్రజా పోరాటాలు అణచివేయ్యడం చూడటం, ప్రజా వ్యతిరేక, జాతీయ వ్యతిరేక కార్యకలాపాలలో పీఠ స్థానాన్ని అలంకరించడం - యివే వాటి పవిత్ర కర్తవ్యం. ఈ విధంగా ప్రజాస్వామ్యానికి, ప్రగతికి గర్వ శత్రువుగా తయారయ్యాయి గుత్త పత్రికలు.

పత్రికా రంగంలో గుత్త యాజమాన్యం పెరిగిపోతున్న విషయాన్ని ఏ విధంగా చూసినా తీవ్రవాద భావాలున్నాయని చెప్పడానికి వీల్లేని ప్రెస్‌కమిషన్ సైతం గుర్తించింది. ఈ కమిషన్‌లో సి. పి. రామస్వామయ్యరు వంటి అభివృద్ధి నిరోధకులున్నారు. దాని అధ్యక్షుడు మాజీ జడ్జి రాజాధ్యక్ష. అటువంటి కమిషను సైతం గుత్త పత్రికా యజమానుల పద్ధతులతో సరిపెట్టుకోలేకపోయింది.

గుత్త పత్రికలపై నిర్బంధాలు విధించాలన్న కమిషను సూచనలపై దుమ్మెత్తిపోసేవారు. రాజాధ్యక్ష, సర్ సి. పి.లు అతి వాములని, “సహ యాత్రికులని” ఆరోపించడానికి సాహసమునుంటారు.

గుత్త పత్రికల ప్రమాదాన్ని ఎదిరించడానికిగాను కంపెనీల చట్టాన్ని సవరించవలసిన మన్న చర్య సంకోచంతో చేసిన చిన్న పాటి చర్య మాత్రమే. 60 వేలకు పైగా సర్క్యులేషన్ ఉన్న పత్రిక దినపత్రికైనా ఒక వ్యక్తి యాజమాన్యం పనికిరాదు. పబ్లిక్ కంపెనీ యాజమాన్యంలోనే ఆ పత్రిక ఉండాలి. ఒక వ్యక్తి స్వయంగా గాని, కొద్ది మంది బంధు మిత్రులతో కలిసిగాని వాటాలలో 5 శాతం కన్నా ఎక్కువ కలిగి యుండరాదు. మొత్తం వాటాలలో ఏ ఒక్క వాటా దారుకూ 1½ శాతానికి మించిన వాటాలుండరాదు. అటువంటి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల సభ్యుల్లో 25 శాతం మంది జర్నలిస్టులూ, 25 శాతం మంది ఆ కంపెనీకి చెందిన నాన్ జర్నలిస్టులూ ఉండాలి. కంపెనీ బోర్డు ప్రెసిడెంటును ప్రభుత్వమే నియమిస్తుంది. 15,000 వరకు సర్క్యులేషను ఉన్న పత్రికలకు చట్టం వర్తించదు. 5 వేలకు పైబడి సర్క్యులేషను ఉన్న పత్రికలపై వ్యక్తి యాజమాన్యం ఉండవచ్చు. ట్రస్టు (ధర్మకర్తృత్వ సంస్థ) లకు కూడా మినహాయింపు లివ్వబడ్డాయి.

ఇప్పుడు చెయ్యతలపెట్టిన చర్యలు పత్రికలపై గుత్త పెట్టుబడి దారులకున్న పట్టును పూర్తిగా భగ్నం చెయ్యవు. పారిశ్రామిక సంస్థలనుండి పత్రికలను పూర్తిగా విడదియ్యలేవు. ఈ చట్టంలోని నిబంధనల నుండి తప్పుకోడానికిగాను యీలోగా వాటాల పునర్విభజన - నివారక చర్యలు తీసుకోకపోతే - జరుగుతుంది. అయినప్పటికీ కూడా యీ సవరణలు ఆమోదింపబడి చిత్తశుద్ధితో అమలు జరపబడినట్లయితే, భారతీయ పత్రికలను ప్రజాస్వామ్య బద్ధం చెయ్యడంలో అది గణనీయమైన ముందంజయే అవుతుంది. డైరెక్టర్ల బోర్డులో గుత్త యజమానుల తొత్తులు కొందరు దూరే ప్రమాదం పూర్తిగా ఉన్నప్పటికీ జర్నలిస్టులూ, నాన్ జర్నలిస్టులూ 50 శాతంగా ఉండే డైరెక్టర్ల బోర్డుల ఏర్పాట్లను ప్రత్యేకించి స్వాగతం చెప్పాల్సి ఉంటుంది. అలా దొడ్డిదారిన డైరెక్టర్ల బోర్డులోకి దూరే ద్రోహుల విషయంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమమే అవసరమయిన శ్రద్ధ తీసుకొంటుంది.

గుత్తపత్రికా యజమానుల దాడుల దృష్ట్యా జర్నలిస్టులు, తదితరులూ జాగరూకులై యుండటమే కాక, సవరణబిల్లును వికోదించే, కనీసం నీరుకార్చేవారి ప్రయత్నాలకు వ్యతిరేకంగా తిరుగు దాడులు కూడా జరపాల్సి వుంటుంది. ఉదాహరణకు కంపెనీల చట్టానికి ప్రతిపాదింపబడిన సవరణలను తిరగదోడడానికి, తుంగలో తొక్కడానికిగాను - దానిని ప్రెస్ కౌన్సిలుకు నివేదించాలని ‘ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్స్ సొసైటీ (ఐ. ఇ. ఎన్. ఎస్.) అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. ఇరానీ చేసిన మోసపూరిత ప్రతిపాదనను పూర్తిగా తిరగ్గొట్టాలి.

కొరగాని ప్రెస్ కౌన్సిల్

ప్రస్తుతమున్న రూపంలో ప్రెస్ కౌన్సిల్ ఎందుకూ కొరగానిసంస్థ. అసలు, గుత్త పత్రికల యజమానులకు మాత్రమే విశ్వాసముంది. ప్రెస్ కౌన్సిల్ చట్టంలో గుత్తధోరణులకు వ్యతిరేకంగా వ్యవహరించేందుకు అవకాశాలున్నాయి. కానైతే, ప్రెస్ కౌన్సిలు మాత్రం గుత్తధోరణులకు వ్యతిరేకంగా చేసినది కొంచెంకూడా కనిపించదు. పైగా, దాని ఛైర్మన్ అయిన రాజగోపాల అయ్యంగార్, తాను సుప్రీంకోర్టు బెంచిలో కూర్చున్నప్పుడు పుటల సంఖ్యనుబట్టి ధర ఉండాలన్న సూచనను త్రోసిపెడారు.

విస్తృతమైన సర్క్యులేషను కలిగి, కొన్ని కుటుంబాల యాజమాన్యాన గల కలకత్తాకు చెందిన అమృతబజార్ గ్రూపు పత్రికలు, మద్రాసుకు చెందిన ది హిందూ లకు మినహాయింపే ప్రయత్నం జరుగుతోంది. ఈ ప్రయత్నాన్ని సాగనివ్వరాదు. ట్రస్టుల మినహాయింపును కూడా వ్యతిరేకించాలి, ట్రస్టీల విధులను కూడా స్పష్టంగా నిర్వచించాలి. అలా చేసిననాడు, గుత్త పత్రికా యజమానులు, వారి బినామీదార్లు కుతంత్రాలను నివారించడానికి తప్ప మరెట్టికొక్కమూ లేకుండా చూసేందుకు అది అవసరం.

పుటల సంఖ్యనుబట్టి ధరలను అమలు జరిపేందుకుగాను రాజ్యాంగచట్టంలోని 19 వ నిబంధనను సవరించడం అవసరం. పెద్ద పత్రికల

(మిగతా 4 వ పేజీలో)

విధ్వంసకర విధానాలను దాచే మాటల గారడి

మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ బెంగుళూరు తీర్మానాలపై సమీక్ష

శ్రీ చండ్ర రాజేశ్వరరావు

1971 ఆగస్టు చివరి వారంలో, బెంగుళూరులో సమావేశమైన మార్క్సిస్టు పార్టీ కేంద్ర కమిటీ, భారతదేశంలోని నేటి రాజకీయ పరిస్థితి పైన, భారత - సోవియట్ మైత్రీ ఒడంబడిక, బంగ్లాదేశ్ ప్రజోద్యమం నిర్బంధాలు మొదలైన కొన్ని ముఖ్య పరిణామాల పైన సుదీర్ఘమైన ఒక రాజకీయ తీర్మానాన్ని చేసింది.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వం యీ పత్రాలలో సమస్యల స్వరూపాన్ని సమగ్రంగా చర్చించి, వాటిపై సరైన నిర్ణయాలకు రావడానికి చిత్తశుద్ధితో ప్రయత్నాలు చెయ్యలేదు. తద్విరుద్ధంగా, కార్యాచరణకు సంబంధించిన తన తప్పుడు అవగాహనను బలపరచుకునేందుకు గాను, అటువంటి పక్షీకరణను తిరస్కరించే యథార్థాలను మసిపూసి మారేడుకాయ చెయ్య ప్రయత్నించింది.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వం, తప్పని సరి అయిన పరిస్థితుల్లో తప్ప, మావో నాయకత్వపు నమ్మకద్రోహాన్నీ, వంచననూ, అవకాశవాదాన్నీ గుర్తించదు. ఒకవేళ గుర్తించినా నామమాత్రపు విమర్శలతో సరిపెట్టుకొంటుంది. సోవియట్ యూనియన్ పైన మాటలు నిప్పులు కురుస్తుంది. భారత కమ్యూనిస్టు పార్టీపై వారు ప్రయోగించే ‘తొత్తు’, ‘ద్రోహులు’, ‘దిగజారుడు గుమ్పు’ మొదలైన దూషణాత్మకమైన నిందారోపణలకు లెక్కలేదు. వాటి విషయంలో వృథా కాలయాపన చెయ్యడం మా కిష్టంలేదు.

ఇటీవల మన దేశంలో జరిగిన బృహత్ ఘటనలు కార్యాచరణకు సంబంధించిన తమ అవగాహనను, రాజకీయ వైఖరిని రుజువు చేస్తున్నాయన్నది మార్క్సిస్టుపార్టీ నాయకత్వపు బూటకపు వాదన. నిజానికి, యథార్థానికివి పూర్తిగా విరుద్ధం. ప్రస్తుత భారత ప్రభుత్వం బడా బూర్జువావర్గ నాయకత్వాన బూర్జువా భూస్వామ్యవర్గాలకు చెందిన పూర్తి అభివృద్ధి నిరోధక, సామ్రాజ్యవాద అనుకూల ప్రభుత్వమని మార్క్సిస్టుపార్టీ కార్యక్రమం పేర్కొంది.

అందుచేత, గుత్త పెట్టుబడిదారుల, భూస్వాముల, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను భంగపరిచే ఏ తీవ్రచర్యనూ భారత ప్రభుత్వం ఆమోదించదని కూడా పేర్కొంది. అదే నిజమైతే, ప్రజోద్యమాల ఒత్తిడి మూలంగానే అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, మాజీ రాజాల ప్రత్యేక సౌకర్యాల రద్దు, లోక్‌సభకు ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికలలో మితవాద కూటమితో ఘర్షణ, ఆస్తి హక్కుకు సంబంధించిన రాజ్యాంగ చట్ట నిబంధనల సవరణ, సామ్రాజ్యవాద వ్యతిరేకమైన భారత - సోవియట్ మైత్రీ సహకార ఒప్పందం వంటి ప్రముఖమైన చర్యలనెట్లా తీసుకొంది? భారత - సోవియట్ మైత్రీ ఒప్పందానికి వ్యతిరేకంగా దేశంలోని అభివృద్ధి నిరోధకులు, విదేశాల్లోని సామ్రాజ్యవాదులంతా ఎట్లా మొత్తుకుంటున్నారో వీరు చూడలేదా? దీన్ని బట్టి, ప్రస్తుత భారత ప్రభుత్వంపై బడా బూర్జువా వర్గపు ప్రభావం గణనీయంగానే ఉన్నప్పటికీ, అది బడా బూర్జువా వర్గంచే పెద్దచెయ్యి సంపూర్ణంగా వరిచేయబడుతుందని రుజువు కావడం లేదా? అలా కాకుండా, మార్క్సిస్టుపార్టీ చెప్పినదే నిజమైనట్లయితే, బడా బూర్జువా నాయకత్వాన గల ప్రస్తుత భారత కేంద్ర ప్రభుత్వం తన ప్రధాన ప్రయోజనాలకే వ్యతిరేకంగా మాట్లాడుతోందన్న అసందర్భమైన నిర్ణయానికి రావలసి ఉంటుందన్న మాట.

భారత ప్రభుత్వ వర్గ స్వభావం

మన దేశంలో - ముఖ్యంగా గత రెండు సంవత్సరాల్లో జరుగుతోన్న ఘటనలను, పరిశీలించినట్లయితే, భారత ప్రభుత్వ స్వభావం పట్ల భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన సరైనదని బోధపడుతుంది. “భారత ప్రభుత్వం మొత్తం జాతీయ బూర్జువావర్గపు వర్గ పాలనా సంస్థ. దానిపై బడాబూర్జువా వర్గానికి గట్టి పట్టు ఉంది. ఈ వర్గపాలనకు భూస్వాములతో ముడిపడిన సంబంధాలున్నాయి. అయితే కొన్ని ప్రభుత్వంపై అభివృద్ధి నిరోధక శక్తుల ఒత్తిడికి దారితీస్తాయి” అని చెప్పింది మనపార్టీ.

భారత కమ్యూనిస్టుపార్టీ తీసుకున్న పై వైఖరిని బట్టి భారత ప్రభుత్వ ద్వైముఖ స్వభావం బోధపడుతుంది. ఒక వంక, దాని బిగిసిన బంధాలు, స్వార్థపర వర్గాలకు అది యిచ్చే సౌకర్యాలు, దాని ప్రజా వ్యతిరేక ధర్మాలు కనిపిస్తాయి. మరోవంక, ప్రజల ఒత్తిడి కారణంగా దాని సామ్రాజ్యవాద వ్యతిరేక, గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక చర్యలు కనిపిస్తాయి.

మార్క్సిస్టుపార్టీ యొక్క అనేక తప్పుడు, అవకాశవాద, విచ్ఛిన్నకర వైఖరులు (మన దేశంలోని వామపక్ష ప్రజాస్వామ్య శక్తుల ఐక్య ఉద్యమానికి హాని కలిగించే) ఆ పార్టీ యొక్క కార్యక్రమానికి సంబంధించిన పొరపాటు అవగాహన నుండి ఉద్భవిస్తున్నాయి. కనీసం యిప్పటి అవసరంగా, యిప్పుడైనా, మార్క్సిస్టుపార్టీ నాయకత్వం తన పొరపాటు అవగాహనను సవరించుకొని, దాని వామపక్ష ప్రజాస్వామ్య శక్తుల సమగ్ర సమైక్యతను విచ్ఛిన్నం చేస్తున్న విచ్ఛిన్నకర విధానాలను మానుకొని, విప్లవాత్మక ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికిగాను భారత కమ్యూనిస్టు పార్టీతో చేతులు కలుపుతుందా?

మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ పత్రాలలో గమనించదగ్గ మరో ముఖ్యాంశమిది: ప్రపంచంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులకు (గ్రేటర్ ఐక్యంగా విలువనిచ్చిన సోవియట్ యూనియన్‌నూ, అవకాశవాద, సంకుచిత జాతీయ దురహంకారపూరిత దుశ్చర్యలు జరిపే చైనా మావోయిస్టు నాయకత్వాన్నీ ఒకేగాటన కట్టివెయ్యడమే అది. తమ పార్టీ మహాసభకు ప్రాతిపదికగా వారు సమర్పించే రాజకీయ తీర్మానంలో వారు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించిన నిరుత్సాహపూరితమైన చిత్రాన్ని చిత్రించారు. (1969 లో మాస్కోలో 75 పార్టీలు పాల్గొన్న ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ ఆమోదించిన పత్రం రివిజనిస్టు పత్రమని వారి ఉద్దేశం). అందులో వారు చెప్పేదేమిటి: “పెద్ద సోషలిస్టు దేశాలు రెండూ అంటే, (సోవియట్ యూనియనూ, చైనా), ఆ దేశాలకు చెందిన రెండు పెద్ద పార్టీలూ, తమతో కోట్లాది మందికి సంబంధించిన ప్రధాన సమస్యలపై అవకాశవాద, పొరపాటు వైఖరి అవలంబిస్తున్నాయి.” అంతటితో ఊరుకోకుండా, ఆ రెండు పార్టీలకూ “ఈ రెండు పార్టీలూ తమ విధానాలను పునర్విమర్శించుకొని, దేశాలన్నింటిలోనూ వృద్ధి చెందుతున్న పోరాటాలకు అత్యధికమైన సహాయాన్నివ్వాలి” అంటూ ఉచిత సలహానివ్వ పూనుకొంది.

మార్క్సిస్టు పార్టీ ఉచిత సలహా!

ఈ సంవత్సరంలో బంగ్లాదేశ్ ఉదాహరణ చాలు మాత్రమే మార్క్సిస్టుపార్టీ [illegible]. బంగ్లాదేశ్ ప్రజలను ఊచకోత కోసిన దుర్మార్గుడు యాహ్యాఖాన్‌కు చైనా నాయకత్వం సకల సహాయాలూ చేస్తూండగా, సోవియట్ యూనియనూ, మరికొన్ని ఇతర సోషలిస్టు దేశాలూ బంగ్లాదేశ్ ప్రజల విముక్తి పోరాటాన్ని బలపరుస్తున్నాయి.

సోవియట్ యూనియన్‌పై బురదచల్లే అవకాశం మార్క్సిస్టు పార్టీకి లేకపోయినా కూడా ఆ రెండు దేశాలను ఒకే గాటన కట్టింది మార్క్సిస్టు పార్టీ పత్రం.

అదే పత్రంలో మరోచోట, సూడాన్ కమ్యూనిస్టు నాయకులను సుమేరీ ఊచకోత కోయించిన సందర్భంలో కూడా, ప్రెసిడెంటు సుమేరీకి మావో అభినందన సందేశాన్ని పంపాడన్న మాతుక పక్షాన్ని మరుగు పరచింది. ఇండోనేషియాలో లాగే సూడాన్‌లోనూ, యావన్మంది కమ్యూనిస్టు నాయకులనూ సుమేరీ మట్టుపెట్టెయ్యక పోవడానికి, సోవియట్ యూనియనూ, జి. డి. ఆర్., బల్గేరియా, హంగేరీలవంటి సోషలిస్టు దేశాలూ సకాలంలో జోక్యం చేసుకోవడమే కారణమన్న విషయాన్ని, తద్విరుద్ధంగానే యీ నాడు సూడాన్ కమ్యూనిస్టు పార్టీ తన ఉనికిని కాపాడగలిగిందన్న విషయాన్ని కూడా యీ పత్రం మరుగు పరచింది. ఇటువంటి స్వయంస్ఫూర్తిక సత్యాలను కూడా మరచిపోయే యీ మార్క్సిస్టుపార్టీ పెద్దలే, ఐక్య అరబ్బు రిపబ్లిక్‌తో కొందరు అభివాద నాయకులపై కుట్ర కేసు బనాయించి విచారణ సాగిస్తున్న ప్రెసిడెంట్ సాదత్ నాయకత్వానగల ఐక్య అరబ్బు రిపబ్లిక్‌తో సోవియట్ యూనియన్ రక్షణ ఒప్పందాన్ని చేసుకొన్నదని ఆక్షేపిస్తున్నారు. ఇంతకన్న సిగ్గుమాలినతనం మరొకటుండబోదు.

పాక్, చైనాలపై చల్లని చూపు

బంగ్లాదేశ్‌పై తాము చేసిన తీర్మానంలో మార్క్సిస్టుపార్టీ నాయకత్వం - బంగ్లాదేశ్ ప్రజలపై జరిగిన అత్యంత హేయమైన అత్యంత భూకర మారణకాండను కొనసాగిస్తున్న యాహ్యాఖాన్ ముఠాపైనాగాని, యీ దారుణ జన హత్యాకాండకు తన సహాయాన్నీ, ఆయుధ సహాయాన్నీ, నైతిక సహాయాన్నీ అందిస్తున్న నిక్సన్, మావో యిద్దరు చైనా నాయకులపైనాగాని, తన విమర్శను కేంద్రీకరించలేదు. అందుకు భిన్నంగా నిజానికి, బంగ్లాదేశ్ ప్రజల విముక్తి పోరాటానికి సహాయం చేస్తున్న ఇందిరా గాంధీ ప్రభుత్వం పైనా, సోవియట్ యూనియన్ పైనా, వారు తమ దాడిని కేంద్రీకరించారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంపట్ల మావోయిస్టు చైనా అనుసరిస్తున్న విద్రోహ వైఖరి వారి మనస్సులను ఎక్కువ బాధించలేదన్న విషయం “చైనా ప్రజా రిపబ్లిక్ దానిని (అంటే, బంగ్లాదేశ్ విముక్తి పోరాటాన్ని) పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారంగా పరిగణించింది” (రాజకీయ తీర్మానం) అన్న మాటల్లో తేల్చి పారేసింది. మార్క్సిస్టు పార్టీ నాయకత్వం బంగ్లాదేశ్‌పై తాము చేసిన తీర్మానంలో, పై మాటలతోనైనా చైనా నాయకత్వ ప్రవర్తన వల్ల “దిగ్భ్రాంతి”ని కూడా వారు వెల్లడించలేకపోయారు. పోనీ అక్కడైనా, యాహ్యాఖాన్ ప్రభుత్వానికి ఆయుధ ధన సహాయాన్ని ప్రత్యక్షంగా చెయ్యడంలోను బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి భారతదేశం సహాయం చేసినట్లయితే సైనిక జోక్యం చేసుకుంటానని హెచ్చరించడం ద్వారా యాహ్యాఖాన్‌కు పరోక్షంగా సహాయం చెయ్యడంలోను మావో నాయకత్వం అనుసరించిన నమ్మకద్రోహాన్ని గురించి ప్రస్తావన కూడా లేకపోవడం గమనార్హం.

అదేవిధంగా, బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటానికి సహాయం చేయవలసిందిగా భారత దేశాన్ని బెదిరించడంలో అమెరికన్ సామ్రాజ్యవాదులతో కుమ్మక్కు అయిన చైనా నాయకత్వంపై విసుర్లు లేవు. బహుశా మార్క్సిస్టుపార్టీ నాయకత్వ దృష్టిలో నిక్సన్ పెకింగ్ పర్యటనకు సూచికగానే యిది కూడా అమెరికన్ సామ్రాజ్యవాదులపై చైనా నాయకుల విజయమేనేమో!

సోవియట్‌పై కారాలు, మిరియాలు

అయితే సోవియట్ యూనియన్ విషయానికి వచ్చేటప్పటికి వారు సోవియట్‌పై కారాలు, మిరియాలు నూరుతున్నారు. రెండు తీర్మానాలలోనూ - ఒకటి బంగ్లాదేశ్ పైనా, రెండవది భారత్-సోవియట్ ఒడంబడిక పైన భారత్ దేశంలోని మితవాద అభివృద్ధి నిరోధకుల బృందగానంలో వారు శ్రుతి కలిపారు. భారతదేశంపై యుద్ధం చేస్తామన్న యాహ్యాఖాన్, చైనా మావోయిస్టు నాయకత్వ బెదిరింపులను భగ్నం చేసిన భారత్-సోవియట్ ఒడంబడికను యావత్ భారత ప్రజ, బంగ్లాదేశ్ ప్రజలు, ప్రపంచ ప్రగతిశీల ప్రజాభిప్రాయం ప్రశంసిస్తుండగా, ఆ ఒప్పందంపట్ల “ఆందోళనలను” వ్యక్తం చేస్తూ, దానిపై దాడి చేస్తున్నారు.

పాకిస్తాన్ సైనిక ముఠా, చైనా మావోయిస్టు నాయకత్వం చేస్తున్న యుద్ధ బెదిరింపులనుండి మన దేశాన్ని రక్షించుకోవాలంటే, అటువంటి సంకోచం లేకుండా బంగ్లాదేశ్ ప్రజల వీరోచిత పోరాటానికి సహాయం చేసేందుకు, సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆర్థిక వ్యవస్థనుండి మన ఆర్థిక వ్యవస్థను రక్షించుకొనేందుకు, సోవియట్ ఇతర సోషలిస్టు దేశాలతో మన దేశ ఆర్థిక సంబంధాలను దృఢతరం చేసుకోవడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిపరచుకొనేందుకు చరిత్రాత్మక భారత్ - సోవియట్ ఒడంబడిక మనకు గొప్ప అవకాశమిచ్చింది.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వం సోవియట్ నాయకత్వంపై యీ క్రింది అభాండాలు వేసింది:

“భారత ప్రభుత్వం తన తటావటాయింపులన్నింటినీ విడిచిపెట్టి, బంగ్లాదేశ్‌ను గుర్తించేందుకై భారత్ - సోవియట్ ఒడంబడిక తోడ్పడి యుండవలసింది.

“భారత్, సోవియట్ విదేశాంగ మంత్రుల సంయుక్త ప్రకటనను చూసినప్పుడు ... బంగ్లాదేశ్ గుర్తింపు సమస్యను వెనుకకు నెట్టే ప్రయత్నం జరిగిందేమోనన్న అనుమానం కేంద్ర కమిటీకి కలిగింది.”

భారత ప్రభుత్వ విదేశాంగ విధానంలో ఊగిసలాటలు లేవని, బంగ్లాదేశ్ పోరాటానికి తగినంత సహాయం చేస్తున్నదని దీని అర్థం కాదు. దాని ఊగిసలాటలకు వ్యతిరేకంగా, బంగ్లాదేశ్‌కు తగినంత సహాయం ఇచ్చేట్లు చేయడానికి, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించేట్లు చేయడానికి, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు పూర్తి దౌత్యస్థాయి గుర్తింపు ఇవ్వడానికి, దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించడానికి, వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్‌తో దౌత్య సంబంధాలను రాయబార స్థాయికి పెంచడానికి, ఎట్టి దాక్షిణ్యంలేకుండా క్యూబా సోషలిస్టు రిపబ్లిక్‌తో వాణిజ్య సంబంధాల అభివృద్ధికి మనమంతా పోరాడుతున్నాం.

అయితే బంగ్లాదేశ్ ప్రజలకు వెన్నుపోటు పొడవడానికి, భారతదేశాన్ని బెదిరించడానికి అమెరికన్‌సామ్రాజ్యవాదులతో కుమ్మక్కు అయిన మావోయిస్టు నాయకత్వ తప్పుడు చర్యలను కప్పిపుచ్చడం, బంగ్లాదేశ్ పోరాటానికి సహాయం చేస్తున్న భారత ప్రభుత్వంపై దాడిని కేంద్రీకరించడం ఏ ప్రయోజనాన్ని నెరవేరుస్తున్నదన్నది ప్రశ్న.

మార్క్సిస్టుల దిగ్భ్రాంతి

బంగ్లాదేశ్ పోరాటంపట్ల మావోయిస్టు నాయకత్వ వైఖరి తమకు “దిగ్భ్రాంతి” కలిగించిందని మార్క్సిస్టుపార్టీ నాయకత్వం చెప్పింది: దానెందుకు దిగ్భ్రాంతి చెందాలి? అందులో కొత్తేమీ లేదు అని మేము చెబుతున్నాము. 1968 లో మావోయిస్టు నాయకత్వం వారిని నయా రివిజనిస్టులుగా ముద్ర వేసి, వారి పార్టీని చీల్చి, నక్సలైట్లను బలపరచినప్పుడే వారు అటువంటి షాక్ తిన్నారు.

సంకుచిత జాతీయవాద దురహంకారం అనుసరిస్తున్న మావోయిస్టు నాయకత్వం నుండి భవిష్యత్తులో ఎటువంటి ఎదురుదెబ్బలనేకం తినడానికి వారు సిద్ధమై ఉండాలి. అటువంటి పరిస్థితులనుండి తమంతటతాము రక్షించుకోవాలని వారు కోరుకుంటే, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికను, దాని వినాశకర పర్యవసానాలకు కారణమైన చైనా నాయకత్వపు 1963 జూన్ లేఖలోని హానికరమైన సైద్ధాంతిక వైఖరులను ఖండించవలసిన అవసరాన్ని గుర్తించేందుకు ఇప్పటికి వారికింకా అవకాశముంది.

ఇవన్నీ ఇలా ఉన్నా, మార్క్సిస్టుపార్టీ

(మిగతా 4 వ పేజీలో)

జైత్రయాత్ర

— ఏటుకూరి ప్రసాద్.

పదండి హో పదండి హో
పదండి ముందుకు
కదం కదం కలిపి మీరు
సాగరే ముమ్ముందుకు
కార్మిక కర్షక లోకం
కంచెలనే కరిగించి
యువజన-విద్యార్థులు
తమ రక్తాన్ని చిలికించి
అరుణారుణ మొనరించిన
ఎర్రని జెండా పట్టుకు ॥పద॥
గుళ్ళ వాన కురిసినా
ముళ్ళ దొంక లడ్డినా
విప్లవ ప్రతిభ శక్తు
అందరినీ పసపోస్తూ ॥పద॥
నిరుద్యోగ పిశాచాన్ని
తరిమి తరిమి కొట్టాలని
ఆర్థిక అసమానత్వం
అంతం చేయాలనీ ॥పద॥

ఎగసి ఎగసి వినువీధుల
ఎర్ర జెండ నెగరేస్తూ
భుజం భుజం కలిపి మీరు
సోషలిజం సాధనకై ॥పద॥

గళం గళం కలిపి జై
అరుణ పతాకకు జై అని
పదం పాడుతూ
ముందుకు పదండి హో
పదండి హో పదండి హో
పదండి ముందుకు
కదం కదం కలిపి మీరు
సాగరే ముమ్ముందుకు

ఈ వ్యవస్థ మారనిదే..!

— గార శ్రీరామమూర్తి

బలహీనుని బలవంతుడు
బలిమిని కాల్చుకు మింగే
ఈ వ్యవస్థ మారనిదే
శాంతి, సుఖం లేదు లేదు!
మత మౌఢ్యం, కుల జాడ్యం
మచ్చుకైన కానరాక
మటుమాయమ్మవ్వనిదే
మానవతకు మనుగడలేదు!
ప్రజల రక్తం త్రావి, క్రొవ్వు
‘యాంకీలు,’ ‘యాహ్యాలు’
నాటి కౌరవపుత్రులు
మట్టిగలిసి మడియనిదే
జనతా పతాక ఎగురదు!
పొరుగువాళ్ళ పేలాలను
పొగరబోతు భూపాలకు
“దొరబాబూ! దండమ్మ”ను
దేబెవాళ్ళ హోదాలకు
“కర్మం” విధి ప్రాప్తి యనెడు
చచ్చు, పుచ్చు నమ్మికలకు
అంతిమ చితి పేర్చనిదే
సమసమాజం వినిరాదు!

అలిస్సాండ్రో వోల్టా

(1745 – 1827)

శ్రీ డి. వెంకటరెడ్డి

“మీరు ఎప్పుడయినా విద్యుచ్ఛక్తిని రుచి చూశారా?— యీ ప్రశ్న ఎవరికైన ఎబ్బెట్టుగా వుంటుంది. కాని యిది ఇటలీలోని పావియా యూనివర్శిటీ ఫిజిక్సు ప్రొఫెసర్ అలిస్సాండ్రో వోల్టా తన విద్యార్థుల నడిగిన ప్రశ్న. తను చేసిన ప్రయోగం గురించి వివరించారు. ఆ ప్రయోగం చేసినపుడు తన నాలుక పీక్కుపోతుందనుకొన్నాడు కాని పుల్లని రుచి చూడగలిగాడు.

వోల్టా ఇటలీ దేశంలో కోమో అనేచోట 1745 ఫిబ్రవరి 18 న జన్మించాడు. కోమో నగరం చాలా ప్రసిద్ధమైనది. అక్కడ "లోమో" సరస్సును చూడటానికి ఎంతో మంది ప్రయాణీకులు వస్తూంటారు. ఎంతో మంది ధనవంతులు సరస్సు సమీపంలో తమ నివాసాలను ఏర్పాటు చేసుకొన్నారు.

వోల్టా మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. అతని బంధువులలో పేరు ప్రఖ్యాతు లున్న వ్యక్తులు కొందరు వుండేవారు. ఎంతో తెలివయిన వోల్టా తన విద్యాభ్యాసాన్ని నిర్విఘ్నంగా కొనసాగించాడు. అతను 17 వ ఏట విశ్వవిద్యాలయ విద్యాభ్యాసాన్ని కూడా పూర్తిచేసి డిగ్రీ తీసుకొన్నాడు. అతను కోమోలోని ఒక పాఠశాలలో ఉపాధ్యాయ పదవి తీసుకొన్నాడు. 1779వ సంవత్సరంలో అంటే అతని 34 వ ఏట పేవియా యూనివర్శిటీలో ఫిజిక్సు డిపార్టుమెంటును స్థాపించటానికి అతనిని నియమించారు. ఆ సమయంలో అతనికి ప్రయోగాలు చేయటానికి కూడా వీలు చిక్కింది.

కోమోలో ఉపాధ్యాయునిగా వున్నప్పుడు "ఎలక్ట్రో ఫోరస్"అనే దానిని కనుగొన్నాడు. దాని పరిశోధనకు సంబంధించిన వివరాలను ఇంగ్లాండులోని ప్రీస్టలీకి ఉత్తరం ద్వారా తెలియజేశాడు. ఆ "ఎలక్ట్రో ఫోరస్" యొక్క ఉపయోగం నిత్యజీవితంలో అంతగా వుండదు కాని. క్లాసు రూములలో స్టాటిక్ ఎలక్ట్రిసిటీ గురించి ఇది ఎక్కువగా వుపయోగపడుతుంది.

ఓల్టా యీ ఎలక్ట్రో ఫోరస్ ను ఆధారంగా చేసుకొని విద్యుత్పరికరాలలో అతి ముఖ్యమైన "కెపాసిటర్", "కండెన్సరు"ల పని చేసే తీరులకు సంబంధించిన అనేక సూత్రాలను రూపొందించాడు. "కండెన్సరు"కు అసలులో ఓల్టా కండెన్సరు అని పేరు పెట్టాడు కాని రాయల్ సొసైటీకి చెందిన అనువాదకుడు దానిని "కండెన్సరు"గా సరిదిద్దాడు. వోల్టా యీ పరికరాన్ని ఎలక్ట్రిక్ ఛార్జీను మేగ్నిఫై చేయటానికి ఉపయోగించాడు. ఆనాడు విద్యుత్తును కొలవటానికి ఉపయోగపడే "ఎలక్ట్రోస్కోప్స్" "ఎలక్ట్రో యుండిస్సు" సెన్సిటివ్ గా వుండేవి కావు. కాని "కండెన్సరు" వుపయోగంతో విద్యుత్తును కొలవటం చాలా తేలికయింది. అతను మైక్రో ఎలక్ట్రోస్కోపు" అనే పరికరాన్ని కూడా నిర్మించాడు.

బొలోగ్నా విశ్వ విద్యాలయంలో జూయాలజీ మరియు ఫిజియాలజీ ప్రొఫెసరు అయిన లూగి గెల్వాని 1791 వ సంవత్సరంలో కప్పల మీద పరిశోధనలు జరుపుతున్నాడు. కోయబడిన కప్ప యొక్క ఒక శరీరభాగంలో ఇత్తడి కొక్కెము నొకదానిని గుచ్చారు. అతని సహాయకుడు ఇనుపకత్తితో ఆ కప్పకాలుకు సంబంధించిన కండరాన్ని నొక్కియుంచాడు. అనుకోకుండా ఆ కత్తి యొక్క పై భాగం యిత్తడి కొక్కెమునకు తగలటంతో అతనికి షాక్ తగిలింది. దానికి కారణం ఏమిటో తెలుసుకోవాలని గేల్వాని అదేవిషయంమీద మరలమరలా పరిశోధనలు చేసి, ఎన్నిసార్లు చేసినా అదే ఫలితాన్ని పొందగలిగాడు. అప్పుడు గేల్వాని తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు. ఆ విద్యుచ్ఛక్తి ఆ జంతువు యొక్క శరీరంలోవుద్భవించినదని అతనిఅభిప్రాయం.

ఆ ప్రచురణనీ వోల్టా చదివాడు. కాని నమ్మలేక పోయాడు. అతను స్వయంగా అదే విషయంమీద పరిశోధన జరిపాడు. తన పరిశోధన పూర్తి అయిన తరువాత అతను యీ విధంగా చెప్పాడు. అదివిషయమై నేను స్వయంగా ప్రయోగాన్ని చేసిచూసి అత్యాసక్తికరమైన ఆ ప్రయోగంపై నాకేర్పడిన అపనమ్మికను తొలగించు కొన్నాను."

విద్యుచ్ఛక్తి జంతువు శరీరంలో నుంచే వుద్భవించిందనే సంగతి మాత్రం వోల్టా నమ్మలేదు. అదే విషయంపై తన పరిశోధనలను కొనసాగించాడు. 1800 సంవత్సరంలో మార్చి 20 న అతను రాయల్ సొసైటీకి ఒక పెద్ద ఉత్తరం వ్రాసాడు. దానిలో తాను కనుకొన్న "వోల్టాయిక్ పైల్" కు సంబంధించిన వివరాలను వ్రాశాడు. వోల్టా సాధిగాను వరుసక్రమంగాను వున్న జింకుప్లేటులను, సిల్వర్ ప్లేటులను తీసుకొన్నాడు, ఉప్పు నీటితో నానబెట్టబడిన కార్డుబోర్డు ముక్కలను కొన్నిటిని తీసుకొన్నాడు. అతను నిర్మించిన సాధనంలో జింకు, కార్డుబోర్డు, సిల్వరు జింకు, కార్డుబోర్డు, సిల్వరు క్రమంలో వాటి నన్నిటిని ఏర్పాటుచేశాడు. ఆ పైల్ యొక్క చివరలద్వారా విద్యుచ్ఛక్తి ఆగకుండా ప్రవహించింది. ఆ విధంగా మొట్ట మొదటగా వోల్టా విద్యుత్తు ఘటాన్ని నిర్మించాడు. ఈనాడు తయారుచేయబడే బ్యాటరీలన్నిటికీ మూలాధారం అదే. అతను నోటిలో టిన్ ను, సిల్వరును పెట్టుకోవటంద్వారాకూడా ఒక విద్యుద్ఘటం తయారు కావటం. తత్ఫలితంగా తాను విద్యుచ్ఛక్తి రుచిని తెలుసుకోవటం జరిగింది. అయితే యీ సంఘటనలో వుపయోగించబడిన లోహములు, విద్యుత్ ప్రవాహక ద్రావకము మాత్రము లేదు.

అతని ప్రయోగము, విద్యుచ్ఛక్తి, రసాయనిక శాస్త్ర పరిశోధనా రంగంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించింది. అతను కనుగొన్న, వోల్టాయిక్ పైల్ వుపయోగంలో చాలా తక్కువ కాలంలోనే శాస్త్రకారులు నీటిని హైడ్రోజను, ఆక్సిజనులుగా విడదీయ గలిగారు, డేవీ సోడియంను, పొటాసియంను కనుగొన్నాడు. ఆ పైల్ మూలంగా విద్యుచ్ఛక్తి అయస్కాంతాలకు సంబంధించిన శాస్త్రవిజ్ఞానం చాలా తొందరగా అభివృద్ధి చెందింది.

వోల్టా ఎన్నో సన్మానాలను అందుకొన్నాడు. నెపోలియన్ వోల్టాను "ఇన్స్టిట్యూట్ డి ప్యారిస్"లో ఉపన్యసించేందుకు అతనిని ప్యారిసుకు రమ్మని ఆహ్వానించాడు. వృద్ధాప్యంతో ఓపిక లేక విశ్వవిద్యాలయంలోని తన పదవికి రాజీనామా యివ్వటానికి సిద్ధపడితే, వారంతా అతనిని ప్రతిసాలి సంవత్సరానికి ఒక్క లెక్చర్ మాత్రం యిచ్చేలాగున, అతనికి వారు సంవత్సరాంతం పూర్తిగా జీతం యిచ్చే లాగున ఒప్పందం కుదుర్చుకొన్నారు. అతను లాంబర్డీ సభ్యునిగా ఎన్నుకోబడ్డాడు. ఆస్ట్రియా చక్రవర్తి వోల్టాను ఫిలసాఫికల్ ఫాకల్టీ అఫ్ పేడ్వా"కు "డైరెక్టరు"గా నియమించాడు. వోల్టా తన 74వ ఏట అంటే 1819వ సంవత్సరంలో తన జన్మ స్థలమయిన కోమోకు తిరిగి వచ్చి అక్కడే 1827వ సంవత్సరంలో తన 82వ ఏట స్వర్గస్థుడయ్యాడు.

కోమోలో వోల్టా స్మృతి చిహ్నంగా అతని విగ్రహాన్నొకదానిని ప్రతిష్ఠాపించారు. అంతకంటె గొప్ప స్మృతి చిహ్నం విద్యుచ్ఛక్తి పేరు వుచ్చరించే ప్రతివారూ అతని పేరు స్మరించటం. విద్యుత్తుయుగ ప్రారంభకుడు వోల్టా. ఈనాడు మానవుని నిత్య జీవితంలో అతి ముఖ్యమయిన "బ్యాటరీ" నిర్మాణానికి నాందివేసినవాడు — వోల్టా!

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా
స్త్రీల
ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
100 జీన్స్ రోడ్ మదరాసు 17

దీర్ఘరోగులకు ఉత్తమవైద్యము
హస్తప్రయోగం, అవయవము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తిశుక్లనష్టం నపుంసకత్వము, ఉబ్బసము (దమ్ము), బోదకాళ్లు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపునొప్పి, చెవుడు, పోస్టుద్వారాకూడాచికిత్స చేయబడును, శ్రీబాలాజీవైద్యశాల, డా. వి. కుమారస్వామిదేవర, ట్రావెలర్స్ బంగళారోడ్, తెనాలి.
ఫోన్ నెం. 551

తెలుగులో
కొత్త సోవియట్ పుస్తకాలు

		పేజీలు	రూ. పై.
1. ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	—లెనిన్	365	1-40
2. మేడే, విప్లవ కార్మికవర్గ మేడేచర్య	—లెనిన్	36	0.50
3. సామ్రాజ్యవాదమూ-సోషలిజంలో చీలిక	—లెనిన్	24	0-30
4. అతివాద బాల్య చాపల్యమూ-పెటీ బూర్జువా మనస్తత్వమూ	—లెనిన్	44	0.60
5. కమ్యూనిస్టు ప్రణాళిక	—కార్ల్ మార్క్స్ & ఏంగిల్స్	94	0-30
6. నిత్యజీవితంలో భౌతికశాస్త్రం-2	—వై. పెరెల్మాన్	294	3.70
7. అమ్మ	—మక్సీమ్ గోర్కీ	391	3-00
8. మక్సీమ్ గోర్కీ కథలు		182	2-40
9. జమీల్యా	—చింగీజ్ ఐత్ మాతోవ్	101	0-40
10. నీలం నోట్ బుక్	ఇ. కజకేవిచ్	188	2-50
11. వర్షంలో నక్షత్రాలు (పిల్లల కథలు)		104	2.00
12. మంచినడత-రెండు పిల్లికూనలు	—ఎస్. మర్షాక్	16	0.45
13. ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు-	అగ్నియాబర్తో	16	0.50
14. అన్నిటికంటె బలమైనదెవరు?-	—వలెరియ్ సుస్లోవ్	20	0.80
15. చిన్నారి చిరుతలు	ఎ. లాప్తెవ్	24	0.70
16. మొసలికాజేసినసూర్యుడు	—క. చుకవ్స్కీ	24	0-50
17. కొమ్ముల గొఱ్ఱెపిల్ల	—ఎస్. చెయ్ పెలోవిచ్	24	0.80
18. హనీకేక్సు పెడతానూ, తాయం పెడతానూ-	—తత్యానా మ్రావినా	24	1.00
19. చిన్నారి కోడిపుంజ-బంగారు మేనిగొను	—ల. ని. టాల్ స్టాయ్	24	0.60
20. వేర్వేరుచక్రాలు	—వి. సుతేయెవ్	24	0-50
21. బాలల కథలు	లెవ్ టాల్ స్టాయ్		0.90

పోస్టేజీ అదనం - ప్రతులకు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్డు :: విజయవాడ—2
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ :: హైదరాబాద్
ADMARK

సూర్యుడస్తమించని ఒలింపిక్ నగరం

—1972 ఒలింపిక్స్ కు సన్నాహాలు

పశ్చిమ జర్మనీ, మ్యూనిచ్ నగరం జరుగనున్న 1972 ఒలింపిక్ క్రీడోత్సవానికి మునుపు ఏ ఒలింపిక్ నిర్వహణకూ జరగనంత వ్యయం జరుగుతున్నది. రాత్రిని పగలుగా మార్చే అధునిక సాధనాలు, క్రీడల వివరాలను అందించటానికిగాను విద్యుత్ గణకయంత్రాలు, ఒలింపిక్ గ్రామం, ఆ రంగంలో నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది.

ఒలింపిక్ క్రీడోత్సవం ఎప్పుడు ఎక్కడ నిర్వహించబడింది? ఏ సంవత్సరం ఏ క్రీడల పోటీలో ఎవరు ఏ బహుమతిని పొందారు? భారతదేశానికి చెందిన జట్టు నాయకుడు ఎవరు? సోవియట్ డిస్కస్ త్రో మహిళా ఛాంపియన్ కు సంతానం ఎందరు? ఒకటేమిటి, ప్రపంచ క్రీడా రంగానికి చెందిన సమస్త సమాచారాన్ని తెలిపే క్రీడా విజ్ఞాన కోశంలాంటి విద్యుత్ గణకయంత్రం 1972 ఒలింపిక్ క్రీడోత్సవంనిర్వహించబడేమ్యూనిచ్ ఒలింపిక్ గ్రామంలో నెలకొల్పబడుతుంది.

1972 ఒలింపిక్ క్రీడోత్సవానికిగాను ఇంతకు పూర్వం ఏ ఒలింపిక్ క్రీడోత్సవానికీ జరగని బ్రహ్మాండమైన వ్యయం జరుగుతున్నది, క్రీడల పోటీల నిర్వహణకు, తదితర కార్యకలాపాలకుగాను 5 విద్యుత్ గణకయంత్రాలు నెలకొల్పబడుతవి. 400 టెలిటైప్, 50 డాటా ప్రింటర్సు ప్యూయింగ్ సాధనాలతో కలిసి పని చేసే యీ విద్యుత్ గణకయంత్రాల సహాయంతో జరిగే పోటీల్లో ప్రతిక్షణం ఆయా క్రీడాకారులు, బృందాలు ప్రదర్శించే క్రీడా విశేషాల్ని ప్రమాణాలతో సహా నమోదు చేసి, క్రీడాకారుల వ్యక్తిగత వివరాలతో ప్రేక్షకులు చదువుకోటానికి వీలుగా ఏర్పరచబడే పెద్ద పెద్దబోర్డులపై ప్రదర్శించటం జరుగుతుంది. ఇదే విధంగా పోటీ పూర్తవగానే జయాపజయాల్తోపాటు గెలిచిన, ఓడిపోయిన బృందాల, క్రీడాకారుల వివరాల్ని కూడా ప్రకటించటం జరుగుతుంది. ఈ క్రీడోత్సవాన్ని దేశదేశాల ప్రజలు టెలివిజన్ ద్వారా తిలకించటానికిగాను వివిధ భాషల్లో వ్యాఖ్యానాల్తో పన్నెండు కార్యక్రమాలు ఒకేసారి ప్రసారం చేయటం జరుగుతుంది.

ఇంటర్నల్ టెలివిజన్ వైర్ నెట్వర్క్ ద్వారా పత్రికా విలేకరులకు, సంస్థలకు 24 గంటలూ పోటీల గూర్చిన సమాచారం ఎప్పటికప్పుడు అందించబడుతుంది. ఇందుకుగాను 1200 మంది రేడియో జర్నలిస్టులు, 1500 మంది సాంకేతిక సిబ్బంది, 7000 టీవీసెట్స్ పై 12 కార్యక్రమాల్ని నిర్వహిస్తారు.

మరొక్కమాట:

ఒలింపిక్ నగరంలో సూర్యుడు అస్తమించడు. అంటే అస్తమించిన జాడ కనిపించదు. టెలివిజన్ ప్రేక్షకులుగూడా ఆ విషయం గమనించలేరు. కారణం కృత్రిమ చంద్రుడూ, వెలుగు బాకులూ, రాత్రినిగూడా పగలుగా మారుస్తాయనడం నిజం.



హాల్లోజెన్ మెటల్ స్టీమ్ విద్యుద్దీపాలు

మాటల గారడి

(3 వ పేజీ తరువాయి)

ప్రకటనలో మేము ఏకీభవించే ముఖ్యమైన అంశం ఒకటివుంది. మనదేశంలోని క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిగూర్చి, ప్రజల దయనీయ పరిస్థితులగూర్చి మార్క్సిస్టుపార్టీ రాజకీయ ప్రకటనలో వ్యక్తంచేసిన అంశాలతో మేము పెద్దగా విభేదించవలసింది లేదు. ఇది కాంగ్రెస్పార్టీ అనుసరించిన పెట్టుబడిదారీ పంథా ప్రత్యక్ష ఫలితమని. ఇందిరాగాంధీ ప్రభుత్వం అనుసరిస్తున్న బూర్జువా విధానాల చట్రంలో అవి పరిష్కరింపబడజాలవని మేము కూడా ఏకీభవిస్తున్నాం.

గుత్తవర్గాలు, భూస్వామ్య వ్యవస్థ, సామ్రాజ్యవాదుల దోపిడీని రూపుమాపడానికి ఉద్దేశించిన విప్లవాత్మక ప్రజాతంత్ర కార్యక్రమాన్ని అనుసరించడం ద్వారానే, ప్రజల్ని వేధిస్తున్న నిరుద్యోగం, అధిక ధరలు, దారిద్ర్యం వంటి తీవ్రమైన సమస్యలు పరిష్కారమౌతాయి. దేశాన్ని ప్రగతి, సోషలిజం మార్గాన తీసుకెళ్ళడం సాధ్యపడుతుంది.

కాంగ్రెస్ లోపల ప్రగతిశీల శక్తులు గణనీయంగా ఉన్నాయన్నది వాస్తవమైనప్పటికీ, భూస్వామ్యవర్గ ప్రయోజనాలు, బలమైన గుత్తవర్గాల ప్రభావంతో కూడివున్న ప్రస్తుత కాంగ్రెసు, దాని ప్రభుత్వం ఆ విధమైన విప్లవాత్మక కార్యక్రమాన్ని ఆమోదించజాలదు. కాంగ్రెసులోని ప్రగతిశీల శక్తులతోసహా సకల వామపక్ష, ప్రజాతంత్ర శక్తులతో కూడిన ఐక్యసంఘటన మాత్రమే ఆ విధమైన విప్లవాత్మక కార్యక్రమాన్ని ఆమోదించగలదు. మన దేశం ఎదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్యలను పరిష్కరించి, దేశాన్ని ముందుకు తీసుకపోగలదు.

కలిసి రావడానికి సిద్ధపడిన వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలు, శక్తుల సహకారంతో సామూహిక రాజకీయ ఉద్యమాలను, పోరాటాలను నిర్వహించి, ప్రస్తుత ప్రభుత్వ విధానాలను వామపక్షం దిశగా మళ్ళించడానికి భారత కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, చర్యలకు వ్యతిరేకంగా, శ్రామిక ప్రజలందరి విస్తృత ప్రయోజనాల రక్షణకు కమ్యూనిస్టుపార్టీ కృతనిశ్చయంతో పోరాడుతుంది. కాంగ్రెస్ లోపల వున్న ప్రగతిశీల శక్తులతో సహా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతా ప్రభుత్వాన్ని కేంద్రంలో అధికారంలోకి తీసుకరావడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని మనం పోరాడుతాం. కాంగ్రెసుకు వ్యతిరేకంగా వామపక్ష ఐక్యత అన్న నినాదం, వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల విశాల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుంది కాబట్టి ఆ నినాదాన్ని మేమూ తిరస్కరిస్తున్నాం.

మార్క్సిస్టుపార్టీ రాజకీయ ప్రకటనలో చెప్పినట్లు "వామపక్షపార్టీల ఐక్యత విచ్ఛిన్నమైనప్పటికీ, తమ ప్రయోజనాలను సమైక్యంగా కాపాడుకోవాలన్న ప్రగాఢమైన కాంక్ష ప్రజల్లో ఉన్న ఫలితంగా కార్మికవర్గ పోరాటాలు. తదితర పోరాటాలు ప్రారంభమవుతాయి ...మామూలుగా ఒకే వేదికపైకి రావడానికి పైతం అంగీకరించని సంఘాలు అలాటి పోరాటాల క్రమంలో పరస్పరం సన్నిహితమవుతాయి" అన్నది వాస్తవం.

ఈ వాస్తవాన్ని మార్క్సిస్టు పార్టీ అంగీకరించినందుకు మేము సంతోషిస్తున్నాం.

ప్రస్తుతం వున్న రాజకీయ విభేదాలు అలా వున్నప్పటికీ, ప్రజల ప్రయోజనాల రక్షణకు గాను ఐక్య ప్రజా ఉద్యమాల నిర్మాణానికి మన పార్టీ ఇతర వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలతో చేయిచేయి కలుపుతుంది. ఈ పార్టీలు గనుక తమ సంకుచిత పక్షపాత ప్రయోజనాలను, దురభిమానాన్ని ప్రక్కన బెట్టి పరిణామాలను అవగాహన చేసుకొనేందుకు, ప్రజాపోరాటాలనుండి గుణపాఠాలు తీసుకొనేందుకు ప్రయత్నిస్తే, నేడు అత్యంత ఆవశ్యకమైన వామపక్ష, ప్రజాతంత్రశక్తుల విశాల ఐక్యతకు కూడా ఈ ఐక్యప్రజా ఉద్యమాలు మార్గం సుగమం చేస్తాయి.

సర్ప యాగం

హత్యా రక్త సిక్త పద్మా జలాలు
భస్మీ పటల బంగ్లా నగరాలు
అనంతకోటి జనాల మరణాలు
కాటు వేశాడు యాహ్యా కర్కోటకుడు
బుస కొట్టాడు భుట్టో బిల్వకుడు
బంగ్లా దేశము భగ్గు మన్నది
దుఃఖపు పొగలు క్రమ్ముకొన్నవి
కోపపు మంటలు అలముకొన్నవి
బంగ్లా యోధుల రక్తం ఉరకలెత్తింది
సర్ప యాగానికి సన్నద్ధులయారు
ముక్తి ఫౌజు హోతలు
విముక్తి ఫౌజు ఉద్గాతలు
అధ్వర్యులు, యాజ్ఞికులు
సదస్యులు, సానుభూతిపరులు
వెవరి స్థానాలు వారు ఆక్రమించారు.
యోధుల కాయాలే సమిధలుగా
చిందిన రక్తమే ఘృతముగా
మహా యాగం ప్రారంభించారు
అగ్ని కీలలు రగిలించారు.
మహాహోమపు అగ్ని జ్వాలలు రగిలాయి
సర్వ స్వతంత్ర బంగ్లా మంత్రాలు మ్రోగేయి
బంగ్లా
సర్వ ప్రళయంగా మారింది
సర్వ ప్రపంచం జజ్జరిల్లింది
కట్ట కట్టలుగా సుళ్లు తిరిగి
ఫాసిస్టు నాగులు పడిపోతున్నవి
దావానలంలో దగ్ధమైపోతున్నవి
భయంతో విషం మ్రింగుతున్నాయి
కళ్ళంబడి రక్తం కక్కుతున్నాయి
హోమాగ్నిలో పడి మాడిపోతున్నాయి
దారుణంగా వుంది వారి పని
దుస్సహంగా వుంది వారి పరిస్థితి
మహా యాగపు తేజస్సు చూడలేక
ముక్తి ఫౌజు వేడికి తట్టుకోలేక
వాసుకికి భరించలేని భయం పుట్టింది
తక్షకుడికి గుండెల్లో దడపట్టింది
విష నాగుల వర్గం సర్వ నాశనం
కాక తప్పని మహా యజ్ఞం
సర్పయాగం
చైనా సహస్రపాదులు
అమెరికా ఆస్తీకులు
విష సర్పాలకు పాలు పోస్తున్నారు
కాసుకి కక్కుర్తి పడే
కాశ్యపులు మళ్ళిపోతున్నారు.
అయినా
భారతీయుల సహకారం మెండుగా వుంది
దేశ దేశాల సానుభూతి దండిగా వుంది
జనమేజయుడవు కావద్దు సర్పయాగం ఆపవద్దు
తక్షకాది మహా విష సర్పాలు
మాడి బూడిద కావలసిందే
అంత వరకు యాగం సాగవలసిందే

— వెంటకోట వెంకటరమణ

చేత్తో తొక్కే సైకిలు

సోవియట్ యూనియనులో, ఉక్రెయిన్ రాష్ట్రానికి చెందిన ఖార్కోవ్ పట్నంలోని గోర్కీ విశ్వవిద్యాలయంలో, చాలా కాలంగా పరిశోధకుడుగా పని చేస్తున్న లియోనిద్ దుతోవ్ సైకిలు ముందు చక్రానికి చేత్తో నడిపే పరికరాన్ని కనుగొన్నాడు.

కాళ్ళతో తొక్కేటప్పుడు వెనుక చక్రమెలా పనిచేస్తుందో, చేత్తో తొక్కేటప్పుడు ముందు చక్రం కూడా అలాగే పనిచేస్తుంది. అటువంటి సైకిలు తొక్కేవానిలా కాళ్లే పని చేస్తాయో, చేతులు కూడా అలాగే పని చేస్తాయి ఎక్కువ శరీర భాగాలు శ్రమను పంచుకోవడంచేత అలసట తగ్గుతుంది.

లియోనిద్ దుతోవ్ తన సైకిలుపై ఎంత కోసుగా వున్న ఎత్తుప్రాంతాలకైనా తేలికగా ఎక్కగలుగుతాడు. రెండు చక్రాలకూ ఛెయినులుండటమే యిందుకు కారణం.

బ్రేకువేసే పద్ధతిలో కూడా లియోనిద్ దుతోవ్ కొత్త మార్పు ప్రవేశపెట్టాడు. కాలి పెడల్ మీద నొక్కినప్పుడు రెండు చక్రాలకూ బ్రేక్ పడుతుంది. అయితే ముందు చక్రం మీదకన్న వెనుక చక్రంమీద బ్రేక్ ముందు పడుతుంది.

చేతుతో తొక్కే సైకిళ్ల యాత్రికులకు చాలా వీలుగా వుంటాయి. అంగవైకల్యం చెందినవారి శరీర వ్యాయామానికి కూడా యీ సైకిళ్లు విశేషంగా ఉపయోగపడతాయి.

గత వేసవికాలంలో లియోనిద్ దుతోవ్ క్రిమియా, కకేసస్ లలో తన సైకిలుపై 1500 కిలో మీటర్లకు పైగా ప్రయాణం చేశాడు. ఈసంవత్సరంఆయన తన సైకిలుపై మాస్కో, లెనిన్గ్రాడ్ లకు వెళ్ళాలనుకుంటున్నాడు.

ఖార్కోవ్ నగరంలోని ప్రసిద్ధ సైకిల్ ఉత్పత్తి సంస్థకుచెందిన నిపుణులు దుతోవ్ సైకిలును విశేషంగా మెచ్చుకున్నారు.

త్వరలోనే, చేత్తోతొక్కే సైకిళ్ళ కొన్నిటిని తయారుచేసి విడుదల చెయ్యాలని ఆ సంస్థ తలుస్తోంది.

గుత్త యాజమాన్య వికేంద్రీకరణ

(3 వ పేజీ తరువాయి)

యొక్క అసలు అన్యాయపు టోపీనుండి చిన్న పత్రికలను కాపాడటానికి యీ మార్పు తప్పనిసరి. దేశం దిగుమతిచేసుకునే మొత్తం న్యూస్ ప్రింటులో దాదాపు 60 శాతం పెద్ద పత్రికలు స్వాహా చేస్తున్నాయన్నప్పుడు ఈ మార్పెంత అవసరమో బోధపడుతుంది. ఈ పెద్ద పత్రికలు తమ పత్రికల్లో 60 శాతం పేజీలను అడ్వర్టైజు మెంట్లకు, మిగిలిన 40 శాతం పేజీలను మటుకే "భావ ప్రకటనా స్వేచ్ఛ"కు వినియోగిస్తున్నాయి. గుత్త పత్రికలీ విధంగా గుత్త పెట్టుబడికి తైనాతీగానే కాకుండా లక్షాధికారులైన పత్రికా యజమానులకు కోట్లకొలది ధనాన్ని సంపాదించిపెట్టే సాధనాలుగా తయారయ్యాయి.

గుత్తపెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తే పి. టి. ఐ., యు. యన్. ఐ. వంటి వార్తాసంస్థలపై గటిచర్యలు తీసుకోకుండా వదిలెయ్యరాదు. ప్రెస్ కమిషన్ సూచనలను వెంటనే అమలు జరిపి, పి. టి. ఐ; యు. ఎన్. ఐ రెంటినీ ప్రభుత్వరంగ సంస్థలుగా మార్చాలి.

గుత్త పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా తీసుకోతలపెట్టిన చర్యల్లో భాగంగా గుత్త పత్రికలపై అదుపుపెట్టే బిల్లును రాబోయే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టడం, ఆమోదించడం జరగాలి. ఈ బిల్లుకు పార్లమెంటులోనూ, అంతకన్న ఎక్కువగా ప్రజల్లోనూ బ్రహ్మాండమైన సహాయం లభిస్తుందనడంలో సందేహంలేదు. మధ్యంతర ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుకు యీ బిల్లు అనుగుణంగా ఉంది. గుత్త పత్రికా యజమానులూ, వారి తోహుకుందార్లూ తెచ్చే ఒత్తిళ్ళకు లొంగరాదు. మన ప్రజాజీవితంలో ఒక దౌర్భాగ్యం ఉంది. గుత్త పెట్టుబడిదారుల తాబేదార్లు కొందరు పత్రికా సంపాదకులుగా ఉండటమే అది.

ఫోర్త్ ఎస్టేటు (పత్రికా రంగం)లో స్వేచ్ఛ నిజంగానే ప్రమాదంలో ఉంది, బూర్జువా సమాజ పరిధిలో సాధ్యమైనంత మేరకు కొద్దిపాటి గుత్తపెట్టుబడి దారీ సంస్థల, కుటుంబాల పిడికిలి నుండి దాన్ని కాపాడవలసిఉంది. ఈ బిల్లు, తగిన సవరణలతో యీ సంవత్సరాంతం లోగా ఆమోదింపబడేలా చూడటం తమ బాధ్యతగా ప్రజాస్వామ్య భావాలు కలిగిన ప్రజలు గుర్తించాల్సి వుంది. బిల్లుకు ఎసరుపెట్ట ప్రయత్నించే వారి విచ్ఛిన్న చర్యలు కొనసాగకుండా చూడాల్సి వుంది.

(న్యూఏజ్, 1971, సెప్టెంబరు 5 వ తేదీ)

అమెరికా ఆర్థిక వ్యవస్థ— కొన్ని మచ్చుతునకలు

పశ్చిమ యూరప్ లో వున్న తన సైన్యాల నిర్వహణకు అమెరికా ఏటా 3,200 మిలియన్ డాలర్లు ఖర్చు పెడుతుంది నాటోకు 14 మిలియన్ డాలర్లు ఖర్చు పెడుతుంది.

* * *

1965-71సంవత్సరాలమధ్య ఇండో-చైనా యుద్ధంలో అమెరికా 120,000 మిలియన్ డాలర్లు వెచ్చించింది.

* * *

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సైనిక ఖర్చుల క్రింద 80,000 మిలియన్ డాలర్లు ఖర్చుపెట్టాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. అంటే గతసంవత్సరంకన్నా 3,000 మిలియన్లు ఎక్కువ.

* * *

1970-71 ఆర్థిక సంవత్సరంలో అమెరికా బడ్జెట్ లో 23,200 మిలియన్ డాలర్లు లోటు వుంది.

* * *

ఈ ఏడాది రెండవ భాగంలో అమెరికా చెల్లింపుల సమతూకంలోటు5,760 మిలియన్లకు చేరుతుంది. ఈ ఏడాది మొదటిభాగంలో లోటు 5,500 మిలియన్లు మాత్రమే వుండేది.

* * *

వివిధ దేశాల్లో మొత్తం 51,900 మిలియన్ల అమెరికన్ డాలర్లు వున్నాయి అమెరికా బంగారు నిల్వలకు యిది 5 రెట్లు ఎక్కువ.

* * *

అమెరికాలో సంభవించిన ఆర్థిక మాంద్యంవల్ల ఎన్నో కంపెనీలు దివాలా ఎత్తాయి [illegible] సంవత్సరం యిలా దివాలా ఎత్తిన వాటిలో 194,000 కంపెనీలు వున్నాయి.

* * *

అమెరికాలో ద్రవ్యోల్బణం నేరాలు దేశం యొక్క అత్యంత తీవ్రమయిన సమస్యగా అమెరికన్లు భావిస్తారని ఇటీవల అమెరికాలో జరిగిన అభిప్రాయసేకరణలో వెల్లడైంది.

* * *

1960 నుంచి అమెరికా వైద్య ఖర్చులు అంతకంతకూ పెరిగి పోతున్నాయి. జీవన వ్యయంకన్నా వైద్య ఖర్చులు యిప్పుడు రెండురెట్లు యెక్కువ పెరిగాయి. వైద్య ఖర్చులు భరించే స్తోమతలేని అమెరికన్లు యెంతోమంది వున్నారని ప్రెసిడెంట్ నిక్సన్ ఇటీవలే పేర్కొన్నారు.

వైద్య విజ్ఞాన వ్యాసావళి — 1

ఎన్ని గుండెలు నీకు!!

వైద్య శాస్త్రం చాలా విస్తృతమైనది. ఎన్నో విభాగాలున్నాయి. మానవుని ఆరోగ్యవంతునిగా వుంచేందుకు నిరంతరం ప్రయోగాలు సాగుతూనే వున్నాయి-వుంటాయి క్రొత్తగా కనుగొన్న విషయాల్ని కొన్ని వందల మెడికల్ జర్నల్స్ ప్రచురిస్తూనే వుంటాయి. ఇన్ని జరుగుతున్నా మన దేశంలో ముఖ్యంగా. కావలసిన మేరకు కాదుకదా, కనీసం అందులో పదవ వంతైనా వైద్య శాస్త్ర పరిజ్ఞానం సామాన్యుడికందటంలేదు

తెలుసుకోగలిగిన మేధావికి కొద్ది కొత్త విషయాలే తెలిసినా సామాన్యుడికి కొంత ఎనాటమీ - ఫిజియాలజీ తెలియచేయాలన్నది నా సంకల్పం. వీటికి పాఠకుల దగ్గర నుండి వచ్చే స్పందన చూచుకొని, మిగిలిన వైద్య విజ్ఞాన విశేషాలనుకూడా సులభతరం చేయాలని నా ఆశయం

— రచయిత

డా॥ పరుచూరి రాజారామ్

బి. యస్సి; యం. బి. బి. యస్.

ఆశ్చర్యపోతున్నారా నేనెవర్నని? నేనే: మీ గుండెను. మాట్లాడుతున్నాను. ఎన్నాళ్ళనుంచో మీతో నాగోడు చెపుదామనుకొంటున్నాను. ఎక్కడ, మీరు వింటేగా. ప్రొద్దున, వాడెవడో మీతో మాట్లాడుతూ "ఎన్ని గుండెలు నీకు, నన్ను కాదనడానికి!" అన్నాడు కదూ నాకు నవ్వొచ్చింది వాడి అజ్ఞానానికి. మీకేకాదు, ఏ మనిషికయినా వుండేది ఒక్క గుండే: ఊపిరితిత్తుల్ని కూడా గుండె క్రింద లెక్కపెట్టాడేమిటి ఆ పెద్ద మనిషి?

ఎందుకైనా మంచిది, నా వివరాలు చెప్తాను వినండి. నేనేమీ సౌందర్యానికి కాను: కాగా పోగా మీరు తరచు వేసే ఆఠీను గుర్తు అంత అందంగా కూడా వుండను. నా రంగు ఎరుపూ, కాఫీ రంగూ కలిపినట్లుగా వుంటుంది. అందరికంటే నమ్మకమైన బానిసను - మీకు నేను: మీ కవితనూ మృదుమధురంగా గానం చేసినట్లుండను నేను: 6" పొడవు: అత్యంత విశాలమైన చోటు, 4" వెడల్పు-నా బరువు పన్నెండు ఔన్సులు. నన్ను లిగమెంట్స్ అనేవి పట్టి వుంచుతాయి మా ఛాతీలో ఎడమ పక్కన (అప్పుడప్పుడూ గుండెనొప్పి అని డాక్టరు దగ్గరకు వెళ్తారు. మా డాక్టరు 'ఎక్కడ' అని అడిగితే కుడి ప్రక్క చూపెడతారు కొందరు!)

అయ్యో నేను మీ కవులు గానం చేసినంత సున్నితమైన దాన్నికాను: అతికష్టించి పనిచేసే ఒక పంపును నేను (నీళ్ళ పంపు కాదు డోయ్!) గట్టిగా మాట్లాడితే రెండుభాగాల పంపుని-మరి విలవేస్తే నాలుగు గదులున్న రెండు భాగాల పంపుని, ఇంత ఇదిగా ఎందుకు చెప్పుతున్నానంటే కప్పకు కూడా నేనున్నాను. కాని అక్కడ నాకు 3 గదులే! ఇంకా కొన్ని చిరుజీవాల్లో నేనొక గొట్టంలా వుంటాను. క్రమపరిణామంలో మానవులలో మాత్రం ప్రకృతి నాకు నాల్గు గదుల ఏర్పాటు చేసింది: నాలో ఒక భాగం రక్తాన్ని శుభ్రపరచడానికి ఊపిరితిత్తులకు పంపితే రెండో భాగం రక్తాన్ని దేహానికంతకూ సరఫరా చేస్తుంది. నేను 'పంప్' చేస్తే రక్తం ఎంత దూరం ప్రయాణం చేస్తుందో తెలుసా? కనీసం మీరు ఊహించనుకూడా లేరు. ఒక రోజుకు 60 000 మైళ్ళ దూరం లెక్కకు వస్తుంది. మీరేమో నేను అతి సున్నితమైన దాన్నను కొంటారు, ఎలా?

మీకు 45 సంవత్సరాలొచ్చేసరికి, 300,000 టన్నుల రక్తాన్ని నేను సరఫరా చేస్తున్నానుగదా?

ఆ మాటకొస్తే నాలాంటి యంత్రాన్ని తయారుచేసి బయట ప్రయోగిస్తే ప్రతి రోజూ 4000 గ్యాలన్ల చెరువు నొకదాన్ని నింపవచ్చు తెలుసా?

అః ఏమిటో లెండి! ఎన్ని గుండెలు మీకు అనే బూతు జనానికి నేనేం చెప్పేది?

నేను విశ్రాంతి తీసుకుంటే ఏమౌతుంది, గుండె ఆగి చనిపోతా ననుకొంటున్నారు గదూ? ఒక రకంగా నిజమే, కానీ నేను విశ్రాంతి తీసుకుంటూనే వున్నాను. అదెలా సాధ్యం?

నా పనిని (ప్రక్క గదుల్లో) ఒకటి 3/10 వంతు సెకండులో ముడుచుకొంటుంది. అప్పుడు దేహానికంతకూ రక్తం ప్రసరిస్తుంది అప్పుడు. అక్కడినాకు అరసెకండు విశ్రాంతి వుంటుంది. మీరు నిద్రించేప్పుడు మీ దేహంలోని అతి సన్నని రక్తనాళికలు (కాపిల్లరీస్) పనిచేయవు. అందువల్ల నాకు శ్రమ తగ్గుతుంది. అప్పుడు నిజానికి నేను: నిమిషానికి 72 సార్లు కొట్టుకోను తెలుసా? 66 సార్లే కొట్టుకుంటాను.

నా గురించి మీరాస్టే ఆలోచించరు గనుక మీకు గుండె జబ్బేమో అని మీరు ఆందోళన పడితే నేనుకూడా జబ్బుపడాలా అని అనుమానిస్తాను!! అసలు మీరు నిండుగా వచ్చేసరికి గుండె జబ్బు! మొన్న రాత్రి మీరు నిద్రపోతోటూ నేను మామూలుగా కొట్టుకోవటం లేదని, ఒక క్షణం ఆగి కొట్టుకోవటం మొదలు పెట్టానని అనుకున్నారు గదూ! పైగా ఆందోళన పడ్డారు! అనవసరమండీ!

మీకు కారుంది గదూ! మీ కారెం చేస్తుంది? బ్యాటరీలద్వారా కరెంటుత్పత్తి చేస్తుంది. తద్వారా స్టెప్టోయినుంచి శక్తి ఉత్పత్తి చేస్తుంది. కరెంటు వుత్పత్తి ఒక్క క్షణమాగితే: అలాగేనాకు కావలసిన కరెంటు నేను ఉత్పత్తి చేసుకుంటాను. ఎప్పుడైనా ఒక సారి లోపం వస్తుంది. ఇదెన్నోసార్లు జరుగుతుంది. ప్రమాదమేమీ లేదు. అయితే మొదటిసారి మీరు గుర్తించారు గనుక బెంగపడ్డారు.

నీకశలలొస్తుంటాయి గనుక అప్పుడప్పుడు? వస్తే కంగారుపడి లేస్తారు. గుండె దడదడలాడుతుందంటారు. ఇంట్లో అంతా మీ చుట్టూ చేరి గోల! ఆ గోలమూలంగా ఇంకా ఎక్కువగా కొట్టుకుంటాను. ఇంకా ఎక్కువ దడ వస్తుంది.

మరేం చేయాలని అడుగుతారా? మీ మెడలు, చెవుల వెనుకగా క్రింది దవడ వెనుకగా నా నేస్తం 'లెగస్' అనే నరం (అంటే సిరకాదు: మీరంతా సిరకూ నరానికీ తేడా లేకుండా నరం ఇంజెక్షన్ అంటుంటారు. నరం అనేది ఒకగొట్టం లాంటిది కాదు. కడ్డీ వంటిది. సిరలూ ధమనులూ గొట్టాలాంటివి. నరంలోకి ఏమీ వెళ్ళదు ఇంజెక్షన్ ఇచ్చేదీ, మనకు పైన కనపడేదీ సిరలు మాత్రమే!) వుంటుంది. మెల్లగా అక్కడ రుద్దితే దడ కొంత వరకూ తగ్గుతుంది.

ఏ జబ్బొచ్చినా నన్నే నిందిస్తారు. పది రోజుల క్రితం మీకు ప్రొద్దున సంటుంతే ఛాతీలో నొప్పి వచ్చిందిగదూ! మీరు గుండె నొప్పని తల్లడిల్లారు. నేను విశ్రాంతిగా వున్నాను, ఎందుకో తెలుసా! అసలు నా నుండి రాలేదు మీకా నొప్పి!! నిజమాడితే నిష్ఠూరమంటారు! మీరా రోజు రాత్రి తెగతిని ఏ విశ్రాంతి లేకుండా పనికి కూర్చొన్నారు. మీ కడుపులో (జఠరాశయం) వాయువులు చేసి, పైకి ఎగదట్టి నొప్పి వచ్చింది. మీరేమో దానికి నేనే కారణమనుకున్నారు!!

మీకు తిండీ తిప్పలూ వున్నట్లే నాకూ వుంటాయి తెలుసా? ఆ మాటకొస్తే ప్రతి జీవకణానికి కూడా వుంటాయి. మీ కెందుకు తెలుస్తుంది? చీటికీ మాటికీ డాక్టరు దగ్గర కెళ్ళడం తప్ప మీకేమీ తెలియదు.

నాకు కావలసిన శక్తి కూడా రక్తం నించే వస్తుంది. నిజానికి నా బరువు మీ బరువులో 200 వంతు. అయినా మీ రక్తములో 20 వంతు నేనే వాడుకుంటాను. ఏం అమాత్రం కూడా నోచుకోలేదా నోరెళ్ళపెట్టున్నారు? అయితే నా నాలుగు గదుల్లోంచీ (కర్ణికలు 2, జఠరికలు 2) ప్రవహించే రక్తాన్ని నేను వాడుకోను. నాకు ప్రత్యేకంగా 'కొరొనరీస్' అనే ధమనులు రక్తాన్ని ప్రసరిస్తాయి.

ఏమిటి కథ ఈ పదం బాగా అర్థమైనట్లుంది? తెలిసింది లెండి: ఏ పేపరు చూచినా ఫలానావారు కొరోనరీ థ్రామ్బోసిస్‌తో చనిపోయారు అని వుంటుంది! అందుకే మీకది బాగా తెలిసింది. ఈ ధమనులు చాలా సన్నగా వుంటాయి. వాటిలో క్రొవ్వు చేరితే మరీ సన్నబడతాయి. ఒక వేళ క్రొవ్వు పూర్తిగా వాటిని మూసేస్తే నేను చచ్చిపోతాను! అంటే మీరు చచ్చిపోతారు!! మీరారోగ్యంగా వుండాలనుకుంటారు. కాని జాగ్రత్త తీసుకోరు. నేను చక్కగా పనిచేస్తే మీకు 70 ఏళ్ళ దాకా ఢోకా వుండదని. ఏం జాగ్రత్తలు తీసుకోవాలంటారా? బోలెడు! ఉదాహరణకి మీ బరువెంతో చెప్పండి! ఇకిలిస్తూ చెపుతున్నారే 'నేనీ మధ్య బరువెక్కుతున్నాను!' ఒక పౌను క్రొవ్వులో 400 మైళ్ళ పొడవైన కాపిల్లరీస్ వుంటాయి. అంటే అంతదూరం నేను రక్తాన్ని పంప్ చేయాలి కదా!

అన్నట్లు మొన్న మీ డాక్టరు రక్తపుపోటు చూచి 140/90 అన్నారు. అదేమిటో తెలుసా? నేను ముడుచుకొన్నప్పుడు 140 మిల్లీమీటర్లు (పాదరసం ప్రమాణం!) వుందన్నమాట!

మొదట్లోనే చెప్పానుగా, అరసెకండు విశ్రాంతి వుంటుందని. అప్పుడు 90 వుందన్నమాట. ఆ రెండిటిలోనూ, తెలుసుకో దలిస్తే 90 అన్నదే ముఖ్యం. సంఖ్య పెరుగుతున్నదంటే నా విశ్రాంతి తరిగిపోతున్నదని అర్థం. అలాంటప్పుడు మీరు పని ఒత్తిడి పెంచుకొంటే నాకు ఒత్తిడి పెరుగుతుంది, అంటే మీ గొయ్యి మీరే తీసుకుంటున్నారన్న మాట!!

మీ రక్తపుపోటుని మీ అదుపులో వుంచుకోవాలంటే క్రొవ్వు పదార్థాలు తగ్గించండి! ముఖ్యంగా జంతువుల సంబంధమైన క్రొవ్వు అంటే నెయ్యి, మీగడ, లాంటివి. నూనెలు, కాయ సంబంధమైన క్రొవ్వు పదార్థాలు, అవి హానిచేయవు.

మీరు విపరీతంగా సిగరెట్లు మానాలి! మీరు కాల్చే ప్రతి సిగరెట్ లోనూ పొగలు 'నికోటిన్' లోపలి కొస్తుంది. అదంటే నాకు భయం! మీరు గబగబ సిగరెట్ కాలిస్తే నేను 72 సార్లు కాక 82 సార్లు కొట్టుకుంటాను, మీరేమో నా గుండె దడదడ మంటుందని డాక్టరు దగ్గరకెళ్తారు. ఆడుసుతొక్కనేల: కాలు కడగనేల?

పైగా ఆవేమిటండీ! నిద్రలేకుండా అర్ధరాత్రుళ్ళు అపరాత్రుళ్ళ తిరుగుడు! తిరగటమేమో కార్లలోనా! ఇలాంటివి నాకు పడవు. కొద్ది వ్యాయామం కావాలి. ఓపికలేదంటే నడవదు. వీలైతే ఒక మైలు నడవండి. వీలైతే మీ మేడ మీదికి క్రిందికి 5 సార్లు తిరగండి ఒక అంతస్తేగా!

మీ ఎత్తుకు తగ్గ బరువున్నారో ఎక్కువున్నారో మీ డాక్టర్నడగండి. బరువు పెరగకూడదు. కొద్దిపాటి వ్యాయామం తప్పనిసరిగా చేయండి, అలాచేస్తే నిమ్మళ్ళి బాధించను నేను.

కాదంటారో?

ఎన్ని గుండెలు మీకూ;;

తమ్ముడికి జాబు

- యస్సార్

డియర్ తమ్ముడూ.

నీ ఉత్తరం చదువుకొని కాస్త నవ్వుకున్నాను కాస్త ఆలోచించాను. మేము హైస్కూల్లో చదివే కాలంలో "నువ్వు మంత్రివైతే ఏం చేస్తావు?" "నువ్వు కోటీశ్వరుడవయితే ఏం చేస్తావు?" "నువ్వు మత ప్రచారకుడివైతే ప్రజలకు ఏం బోధిస్తావు" లాంటి ప్రశ్నలు ఇచ్చేవాళ్ళు తెలుగుకాంపోజిషన్ క్లాసుల్లో, కానీ, యిప్పుడు మీకు బి.ఏ. క్లాసులకు కూడా మొన్న అలాంటి ప్రశ్నలే ఇచ్చారని నీ జాబులో రాశావు.

బహుశా,-కాలేజీ పట్ట భద్రుల మనస్తత్వాన్ని సర్వే చేసేందుకు అలాంటి ప్రశ్నలడిగుంటారనుకుంటా. ఏదిఏమైనా నీ జాబులోని ఈ విషయం చదివిన వెంటనే ఎప్పుడో ఆ మధ్య చదివిన ఒకపుస్తకంలోని విషయం జ్ఞాపకానికి కొచ్చింది నాకు.

యాహోత్ అనే రష్యన్ రచయిత ఫిలాసఫీ (తత్వశాస్త్రం) అంటే ఏమిటని ప్రశ్నించి ఇలాసమాధానమిస్తాడు. "ప్రకృతి సమాజం - ఆలోచన - వీటికి సంబంధించిన పరిణామ సూత్రాలగురించి తెలియ చెప్పే విజ్ఞాన శాస్త్రమే- ఫిలాసఫీ"అంటే. ఫిలాసఫీ మనకి ప్రపంచంపట్ల ఒకనిర్దిష్ట దృక్పథాన్ని కలిగిస్తుందన్న మాట. అయితే మనిషిలోకంలో అందరకూ ప్రపంచంపట్ల ఒకే నిర్దిష్టమైన దృక్పథం ఎందుకులేదు? అని ప్రశ్నించి ఆ రచయిత ఇలా సమాధానమిస్తాడు, సమాజంలోని ప్రజలంతా ఒకే వర్గానికి చెందినవారుకాదు కాబట్టే వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు - ప్రపంచంపట్ల సామాజిక పరిణామాలపట్ల విభిన్నమైన దృక్పథాలుంటాయి. అని వివరిస్తూ ఈక్రింది ఉదాహరణ ఇస్తాడు ఆ రచయిత.

"పశ్చిమజర్మనీ లోని కొన్ని స్కూళ్ళ విద్యార్థులకు "నువ్వు కోరుకున్నదల్లా చేయగలిగే శక్తినీకుంటే నువ్వేం చేస్తావు?" అనే సబ్జక్టు ఇచ్చి సమాధానాలు రాయమన్నారు. వాళ్ళ సమాధానాలేమో తెలుసా,

"ప్రపంచంలోని స్కూళ్ళన్నింటినీ దగ్ధం చేస్తాను" అని ఒకడు సమాధానమిచ్చాడు. "ప్రతిచోటా బాంబులు విసురుతాను" అని మరొకడు సమాధానమిచ్చాడు. ఇంకొక్కడేమో "కొంపకు నిప్పంటించి ఏట్లో దూకుతాను" అని రాశాడు. కానీ ఇదే ప్రశ్నకు జవాబు రాయమని సోవియట్ స్కూలు విద్యార్థులని అడిగితే. "సైగోంవరకి స్వేచ్ఛ కల్పిస్తా" అని ఒకడు, "అటంబాంబుల్ని, హైడ్రోజన్ బాంబుల్నీ నిషేధింపిసాధేస్తా"నని ఒకడు. "ప్రపంచమంతటా శాంతి పూలు పూయిస్తా"నని మరొకడు జవాబులురాశారు.

జర్మనీ పిల్లల జవాబులకు, సోవియట్ పిల్లల జవాబులకూ అంతభేదం ఎందుకుంది? అంటే వాళ్లు పెరిగిన సామాజికవాతావరణమే అందుకు ప్రధాన కారణం అంటాడు ఆ రచయిత.

పోతే ఇదేదో ప్రచారం కోసం రాస్తున్నానని అపార్థం చేసుకోకు, ఇలా జరిగిందనడానికి కనీసం ఎక్కువ అవకాశాలు వున్నాయా? లేదా? ఆలోచించు. మాట వరుసకు నీలాంటి కాలేజీ కుర్రాళ్ళే వున్నారు. చేతినిండా డబ్బులుంటే వాళ్ళు సాధారణంగా ఏం చేస్తుంటారు? జేమ్స్‌బాండ్ సినిమా కెళ్లారు. పేకాట ఆడ్తారు. లేకపోతే రమణి. రంజనిలాంటి పత్రికలు తెగ కొంటారు. అవునా? అందరూ అలాంటివని చేస్తున్నారని కాదు నేననడం. ఎక్కువశాతం విద్యార్థులు అలా చేస్తున్నారు. ఏమంటావ్? వాళ్ళయినా అలా ఎందుకు చేస్తున్నారంటే - వాళ్ళకు అందుబాటులో వున్నవి అవే కనుక. ఏ థియేటర్ కెళ్ళినా జేమ్స్‌బాండే ప్రత్యక్షం. దాక తెలుగు జేమ్స్‌బాండ్ ఆర్ ఇంగ్లీష్ బాండ్; ఏ వీధికెళ్ళినా సెక్సు పత్రికల దొంతర్లే.

కాబట్టి పశ్చిమ జర్మనీ, సోవియట్ విద్యార్థుల జవాబుల వ్యత్యాసాన్ని గూర్చి నీకింక సందేహంరాదనుకుంటా.

నువ్వు ఆ రచయిత రాసిన పుస్తకం చదవాలనుకుంటే నాకు తెలిపితే - పుస్తకం పేరు, దొరికే అడ్రసూ అందిస్తా.

ఇక వుంటా.

గ్రంథ సమీక్ష

దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు?

తాపీ ధర్మారావు

పరిశోధక గ్రంథం వెల: రు. 3/- లు

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ఏలూరురోడ్డు, విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్,
సుల్తాన్ బజార్, హైదరాబాదు.

భారతీయ, పొనీషియా, క్రీట్, మెసపొటేమియా, ఖాల్డియా, బాబిలోనియా మొదలైన ప్రాచీన నాగరికతల్లో స్త్రీ స్వామ్యం సంభోగ స్వేచ్ఛ, దేవతావాదను ప్రకృతి ఫలవంతం కావడానికి సంభోగమే ముఖ్య సాధన అన్న అభిప్రాయమూ స్పష్టంగా కనిపిస్తాయి. దేవాలయాలు క్రీడా మందిరాలుగా ఉండేవని లిఖితపూర్వకమైన రుజువులున్నాయి. పవిత్రమైన దైవభక్తికి మూడవ ఆయన సంభోగం జరపనివారు పాపులన్న భావన విరివిగా అమల్లో ఉండేది.

ఆ కారణం చేతనే స్త్రీ-పురుష గోప్యాంగాలు ప్రజలకు పూజార్హాలయాయి, అవే ఈశ్వరలింగ, పానవట్టాలు.

బృహదారణ్యక ఉపనిషత్తులో స్త్రీ మర్మాంగాన్ని యజ్ఞవేదిగా భావించవలసిందనీ అక్కడుండే బహిశ్చర్మరోమాదులను పవిత్రములయిన విషయాలుగా భావించ వలసిందనీ సూచించారు. సంభోగ సమయంలో ఆ విషయాలు జ్ఞాపకముంచుకున్న వారు వాజపేయ యజ్ఞం చేసిన పుణ్యం పొందుతారని చెప్పబడింది.

పెద్దలెంతోమంది చూస్తూండగా బహిరంగ సంభోగం, గుర్రంతో అశ్వమేధయాగం, యజ్ఞం చేస్తున్న వాని భార్యను ఇంకొకడు పడక క్రిందకు పిలుచుకుపోవడం, దేవదాసీత్వం, అతిథికి భార్య నర్పించే పద్ధతి, పౌండరీక యజ్ఞాలు, ఇదుకునాళ్లు, కంచుకోత్సవాలు - వీటన్నింటికీ మూలార్థమేమిటి? వీటికీ, దేవాలయాలకీ, దేవతా ప్రతిమలకీ సంబంధమేమిటి? మొదలైన సవాలక్ష విషయాలను సహేతుకంగా తాపీజీ యీ గ్రంథంలో వివరించారు.

దైవనామంలోని మిథ్యను ఎగుర కొట్టినంతగా, కొన్ని డజన్ల నాస్తిక కేంద్రాలు సాధించలేనివని అమూల్యమైన ఈ పరిశోధన గ్రంథం సాధించిందనడంలో ఎట్టి అతిశయోక్తి లేదు.

[illegible] యీ గ్రంథ ప్రాముఖ్యం, పాఠకులకు దీని పట్ల ఉన్న ఆదరాభిమానాలు బోధపడతాయి.

బహుముఖ ప్రజ్ఞాశాలి, కవి, పండితుడు, విమర్శకుడు, నాటకకర్త, అభ్యుదయ రచయితల ఉద్యమ ప్రముఖులు, హేతువాదీ అయిన తాపీధర్మారావుగారి యీ పరిశోధన గ్రంథాన్ని యువకులు, విద్యార్థులు విరివిగా చదివి, వివేక జ్ఞానసంపదను సంతరించుకొంటారని, మరిన్ని వివరాలతో, కొన్ని చిత్రాలతో ప్రచురిస్తామని వాగ్దానం చేసిన ఉదాత్త ముద్రణను రచయిత సాధ్యమైనంతత్వరలో వెలువరిస్తారని ఆశిస్తాను.

పెళ్లి పుట్టుపూర్వోత్తరాలు

తాపీ ధర్మారావు

వెల. రు 3.00

విశాలాంధ్ర ప్రచురణాలయం,
ఏలూరురోడ్డు, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్,
సుల్తాన్‌బజారు, హైదరాబాదు.

* * *

మన సమాజంలో పెళ్ళి తంతు పెరిగి పెరిగి పెద్ద భూతంగా తయారైంది. దేశ కాలపరిస్థితులను బట్టి, ఇరుగు పొరుగు వారి ఆచారాలు అనుకరించడం బట్టి పూర్వమెప్పుడో అవలంబించిన ఆచారాలను ఆ పరిస్థితులు మారిపోయినా యీ నాటికీ పట్టుకొని మనం వేలాడుతున్నాం. ఇకనైనా యీ అనవసర ఆచారాల బెడదంతా విడిచిపెట్టి రుణాలపాలు కాకుండా పెళ్లి తంతును సులభం సరళం చేసుకోవలసిన అవసరమెంతైనా ఉంది. అందుకు యీ పుస్తకం ఎంతైనా తోడ్పడుతుంది.

పెళ్లి అంటే ఏమిటి? ఆ వ్యవస్థ ఎప్పుడు, ఎందుకు ఎలా అమల్లోకి వచ్చింది? ఏ యే రూపాంతరాలు పొందింది? తోడి పెళ్లి కొడుకు అంటే ఎవరు? మేనరికాలు ఎలా అమల్లోకి వచ్చాయి? తాళిబొట్టూ, చేతి గాజులూ ఎందుకొచ్చాయి? ఈనాటి పెళ్ళి తంతులు ఎంతవరకు శాస్త్రీయం? వాటిలో రావలసిన మార్పులేమిటి? మొదలైన అనేక ప్రశ్నలను యుక్తి యుక్తంగా, హేతుబద్ధంగా, శాస్త్రీయంగా యీ గ్రంథంలో జవాబిచ్చారు. రచయిత.

అనవసర ఖర్చులను, ఆడంబరాలను, ఆటపాటలు, అలకలకు తావులేనిమైన యీనాటి పెళ్ళిళ్ళ సూచవలసిన అవసరాన్ని ప్రబోధించే యీ పుస్తకం విలువ యీనాడు మరింత పెరిగింది. అందరూ, ముఖ్యంగా యువతీ యువకులు, విద్యార్థులు శ్రద్ధగా చదవవలసిన పుస్తకమిది

—ఉమారాజ్

స్వీకారం

1. మరో మలుపు
కుమారి సరస్వతీరావు
పుటలు: 116: వెల: రు 2.50

2. పగటి కలలు
ద్వివేదుల సోమనాథశాస్త్రి
పుటలు: 136:: వెల: రు. 3.00
పై రెండు పుస్తకాలు దొరుకుచోటు:
ఛాయా పబ్లికేషన్స్, విజయవాడ.

* * *

మహానాయకులు
తుర్లపాటి కుటుంబరావు
250 పేజీలు: రు 3.00.
శ్రీ సుందరరామానుజ పబ్లికేషన్స్,
లబ్బీపేట:: విజయవాడ-2.

* * *

చంద్రిక కథ
సుబ్రహ్మణ్య భారతి
వెల॥ రు. 2.50
ప్రతులకు,
బంగోరె జమీన్ రైతు, నెల్లూరు-1

* * *

సాహిత్య వివేచన
సుప్రసన్న
పుటలు: 137:: మూల్యం: రు. 4.00
సాహితీ బంధు బృందం,
5/714, బస్టాండ్ బజారు,
హనుమకొండ, వరంగల్-1

సంస్పందన
ఎ. సూర్యప్రకాశ్
72 పేజీలు: ఒక రూపాయి
ఇందూరు భారతి
3-12-32, అశోక్ వీధి,
నిజామాబాద్.

1. ఉద్యోగ పర్వాలు
(వ్యంగ్య కథలు)
బేశ్వనల్లి వెంకటలక్ష్మీనారాయణ
136 పుటలు:: రు. 2.50

* * * *

2. నరుడు
అడివి బాపిరాజు
155 పేజీలు రు. 2.50

* * * *

3. పునాది రాళ్లు
వేదుల శకుంతల
267 పుటలు రు. 2.50

* * * *

4. వడ్ల గింజలు
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
166 పేజీలు రు. 2.50

* * * *

5. ప్రేమను పంపు
చలం
168 పేజీలు రు. 2.50

* * *

6. ఆ రాత్రి
చలం (కథలు)
164 పేజీలు రు 2.50

* * * *

7. వివాహం
చలం (కథలు)
144 పేజీలు రు. 2.50

* * *

8. అరుణ
చలం
127 పేజీలు రు. 2.50

* * *

9. వైజయంతీ విలాసం
సారంగు తమ్మయ్య
172 పేజీలు; వెల రు. 2.50

* * *

10. కళా పూర్ణోదయము
(మూలటి సంపుటి)
పింగళి సూరన
288 పేజీలు:: రు 3 00

* * *

పై పది పుస్తకాలకు
యం. శేషాచలం, అండ్ కో,
మచిలీపట్నం, మద్రాసు, సికిందరాబాదు.

కామ్రేడ్ ఫెల్మన్

మూలం: సోవియట్ పౌరుడు కృటిక్

అనువాదం: జి. కాట్రగడ్డ

వినండి, దేశ దేశాల కార్మికులారా, వినండి!
వినండి, ఫెల్మన్ గురించి వినండి!
విశ్వ విపంచీ, ఆలాపించు విషాదగీతం!
రగిలించు ప్రతి గుండెలోనా, ప్రతీకార జ్వాల!

కరకు కసాయి చేతులలో
నలిగి ఆరిపోయింది స్వాతంత్ర్య ధృవతార
లేదు, లేదు మన భ్రాత
మరిక లేదు శ్రామిక నేత

కామ్రేడ్ ఫెల్మన్!
ఎవ్వరూ వేరుచేయలేరు
నిను మానుంచి!
పురోగమిస్తాం
నీ నినాదంతోనే

శత్రు ముష్కరులు బలిగొన్నది
నీ శరీరం మాత్రమే:
చిరంజీవులు నీ ఆశయాలు!
ప్రజలలో తరతరాలు జీవిస్తావు!
సందేహం లేదు
నిను గన్న జాతి నిదుర మేల్కొని
నీ మహదాశయాలకు
రూప కల్పన చేస్తుంది!

[ఈ రచన జరిగింది 1944 ఆగస్టు 24 న-అంటే ఫెల్మన్‌ను నాజీలు చంపిన ఆరు రోజులకు, ఆ నాడు మృతవీరుని సంస్మరణార్థం బుచెన్ వాల్డ్ కాన్సెంట్రేషన్ కాంపులో బందీలుగానున్న 33 దేశాల ప్రతినిధులు రహస్యంగా సమావేశమయ్యారు. అప్పుడు వారిలో ఒకరైన కృటిక్ రష్యన్ భాషలో రచించిన గేయమిది.]

దేవుడెవరు?
ఎమ్. సుబ్రహ్మణ్యం
85 పేజీలు; రు. 2.00
ప్రతులకు:
స్వామి బ్రహ్మానందగిరి సద్గురు మహరాజ్, బ్రహ్మానంద నిలయం, తెనాలి, గుంటూరుజిల్లా.

నిప్పురవ్వలు
(వచన కవితా సంపుటి)
కామిశెట్టి శివశంకర్
వెల: రు 1.50.
లక్ష్మీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, లాలాపేట్, గుంటూరు-3.

ఇంకో బిడ్డ కావాలనుకునే ముందు

ఆలోచించండి

ఇప్పుడున్న బిడ్డ సంరక్షణ గురించి శ్రద్ధ వహించరా?

జీవనాధారమైన పాలు, దుస్తులు, ఆట వస్తువులు, పుస్తకాలు....మీరు ఇవన్నీ ఆమెకు కావాలనుకునేవి. అయితే ఇంకో బిడ్డ అప్పుడే వుత్పన్నమవుతే, ఇది సాధ్యపడక పోవచ్చు. అందుకని మరోబిడ్డ అంత త్వరితంగా అక్కరలేదని అనుకోరూ?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు కచ్చితంగా ఇదే అనుకుంటున్నారు. అన్ని విధాల సంసిద్ధంగా వుండేవరకూ, వారు ఇంకోబిడ్డ ఆగమనాన్ని వాయిదా వేసుకుంటున్నారు. మీరు కూడ నిరోధ్ సహాయంతో వారివలె చేసుకోవచ్చు. నిరోధ్‌ని వాడటం ఎంతో సులువు, సురక్షితమూ అవటంచేత, పురుషుల సంతాన నిరోధక రబ్బరు తొడుగుగా ప్రపంచమంతటా పేరు పొందింది. ఈ రోజే ఒక ప్యాకెట్టును ఎందుకు కొనకూడదు?

అన్ని చోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమవుతున్నాయి. ఎందుకంటే దాని ధర ప్రభుత్వ సహాయం ద్వారా తక్కువగా వుంచబడింది.



ఇంకో బిడ్డ కావాలనుకునేవరకూ,

నిరోధ్ వాడండి.

లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సులువైన సంతాన నిరోధక తొడుగు!

daVp 70/290

[illegible]

సి. ఐ. డి. రాజా చిత్రంలో ఒక సన్నివేశం

చిత్ర సమీక్ష

తిండిపోతు రాముడు

ఒక వ్యక్తి ఎంత అసమర్థుడైనా అతనిలో బలీయమైన ఆకాంక్ష, ఒక పట్టుదల ఏర్పడినపుడు తన జీవితంలో తాననుకున్నదాన్ని ఎలాగైనా సాధించాలనే కృతనిశ్చయానికి వచ్చినపుడు ఆ వ్యక్తి దాన్ని సాధించి తీరతాడు. అయితే ఆఖరి కోరి కావాలనుకున్న తన ధ్యేయాన్ని మించి కోటీశ్వరుడై కూడా తానాశించిన దాన్ని పొందలేనపుడు ఆ మనిషి హృదయంలో చెలరేగే సంక్షోభం మాటల కందనిది.

'తిండిపోతు రాముడు' చిత్రంలో శివాజీగణేశన్

తనకంత వేదనకల్గించిన తన ప్రేయసి దానికి కారణం చెప్పేసరికి ఆమెను క్షమించి ఆమె కోసం ఆమె అర్థించిన బాధ్యతను స్వీకరించి, అందుకోసం ఎంతత్యాగానికైనా సిద్ధం కావటం అతని మానసిక ఔన్నత్యానికి గీటురాయి. ఈసత్యాన్ని చాటిచెప్పేగాధ లక్ష్మీగణేశ్ పిక్చర్స్ వారి 'తిండిపోతురాముడు' ఒక ఘట్టంలో గుండెలవిసేలా నవ్విస్తూ మరో ఘట్టంలో గుండెలు కరిగించి కన్నీరు కురిపించే మహానటన శివాజీగణేశన్ సొత్తు. తిండిపోతు రాముడిగా, అతరువాత పాపులర్ హీరో జయకుమార్‌గా శివాజీగణేశన్ జీవించారు.

మూర్ఖుడుగా అమాయకుడుగా ఉన్న రాముణ్ణి ఒక ప్రమాదంనుండి రక్షించింది అప్పుడే జమీందారు చెల్లెలు జానకి. ఆ తరువాత ఆమె అతడి హృదయాన్ని గిలిగింతలు పెట్టి అతడిలో ఆశలు రేపింది. అతడు ఆమె నిర్మలమైన మనసుతో ప్రేమించాడు. అమె అతన్ని చూసి జాలిపడింది. తానుయవాలంగా అన్నమాటలకు అతడుమేత విడిచి దూకి కాలు విరగ్గొట్టుకున్నాడు, తన కోసం అన్నచేత అవమానించబడి దెబ్బలు తిన్నాడు. ఆ అమాయకుడువల్ల ఆమె హృదయంలో జాలిస్థానే ప్రేమ ఉదయించింది.

లక్షాధికారైతేనే తన చెల్లెల్ని యిచ్చి పెళ్ళిచేస్తానన్నాడు జమీందారు. లక్షాధికారినై జానకిని పెళ్ళాడతానన్నాడు రాముడు.

అతడు తిరిగి వచ్చే వరకూ వేచి ఉంటానని చిరునవ్వుతో వీడ్కోలిచ్చింది జానకి. రాముడు పట్నంవెళ్ళి అదృష్టం తిరిగి జయకుమార్ పేరుతో గొప్ప సినిమానటుడై కోటీశ్వరుడై స్వగ్రామం తిరిగి వచ్చాడు. ఊరు ఊరంతా స్వాగతం చెప్పింది. అన్నవమానించిన జమీందారు చేతులుకట్టుకుని ఆతిథ్యానికి ముందుకువచ్చాడు. తనెవరో అప్పుడు చెప్పాడు రాముడు జానకి ఎక్కడా అని అడిగాడు. ఆమెకు పెళ్ళయిపోయిందన్నాడు జమీందారు. రాముడు నమ్మలేకపోయాడు.

కాని అది నిజమే. ఆమెకి పెళ్ళయింది. అతని గుండెల్లో అగ్నిపర్వతాలు బద్దలయ్యాయి, అయితే ఒక పూరింట్లో పేదరాలిగా బతుకుతూ, కట్టుకున్న భర్త ఏదో పాత కక్ష సాధించగా నానాబాధలూ పడుతూ ఈ స్థితిలో పసిబిడ్డతో ఆమెని చూసినపుడు గుండె తరుక్కుపోయింది, రాముడు ఆమెని క్షమించగలిగాడు.

ఇక్కడినుండి కథ శరవేగంతో ఎవరూ ఊహించలేని మలుపుతో సాగుతూ రాముడి ఔన్నత్యాన్ని చూపుతూ మంచి పట్టుగా సాగుతుంది చివరకు జానకి కుటుంబాన్ని కలపాలనే ధ్యేయాన్నికూడా సాధించగలుగుతాడు రాముడు. అయితే తానుమాత్రం నిర్భాగ్యుడై నవ్వుతూ [illegible] వెనక్కు వెళతాడు.

ఈ చిత్రంలో ప్రధాన పాత్రలలో శివాజీగణేశన్, కె. ఆర్. విజయ (జానకి)పాత్రల్లో జీవించారు. ఇతర పాత్రలలో నంబియార్, రామదాసు, ముత్తురామన్, ప్రభాకర్ జేబి రాణి పాత్రలకు న్యాయం చేశారు.

డైలాగులు గూడా లేకుండా కొన్ని ఘట్టాల్లో శివాజీగణేశన్ చూపిన హావభావాలు, చూసి తీరాల్సిందే. అర్ధనగ్న దృశ్యాలు, వెకిలిచేష్టలు లేకపోయినా ఈ చిత్రం మనోహరంగా నిర్మించబడింది. ఎం.ఎస్. విశ్వనాథం సంగీతం. అనువాద మాటలు, పాటలు, మాధవన్ దర్శకత్వం నిర్వహించారు. నిర్మాత శ్రీమతి రంగతిలకం. శ్రీ ఫిలింస్‌వారు ఆంధ్రలో విడుదల చేశారు.

— మల్లిక్

డి. బి. ఎన్. ప్రొడక్షన్స్ నెం. 4

డి. బి. ఎన్. ప్రొడక్షన్స్ వారి ప్రొడక్షన్స్ నెం. 4 చిత్రానికి ఈ నెల 3 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు వాహినీ స్టూడియోస్‌లో శ్రీచక్రవర్తి అయ్యంగార్ ప్రారంభోత్సవం చేశారు. ఎన్. టి. రామారావు స్విచ్ ఆన్ చేశారు. శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు యం. పి. క్లాప్ కొట్టారు. శ్రీయుతులు నాగిరెడ్డి, చక్రపాణి, పి. పుల్లయ్య, ఏ. వి. సుబ్బారావు, టి. వి. యస్. శాస్త్రి మొదలగు నిర్మాతలు, కృష్ణ, పద్మనాభం, జి. వరలక్ష్మి, గీతాంజలి, రమాప్రభ మొదలగు నటీనటులు యీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. శ్రీ వి. రామచంద్రరావు దర్శకత్వం వహిస్తున్న యీ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ, గీతాంజలి మొదలగు వారు నటిస్తున్నారు. నిర్మాత. శ్రీ డి. వి. నారాయణ. విడుదల శ్రీఫిలింస్.

శ్రీ రమణ చిత్ర వారి బుల్లెమ్మ-బుల్లోడు

శ్రీ రమణ చిత్ర వారి "బుల్లెమ్మ బుల్లోడు" చిత్రానికి ప్రసాద్ స్టూడియోస్‌లో ఈ నెల 3 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు స్విచ్ ఆన్ చేశారు. శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు యం. పి. క్లాప్ కొట్టారు.

చలం, విజయలలిత మొదలగు వారు నటిస్తున్న 'బుల్లెమ్మ-బుల్లోడు' చిత్రానికి దర్శకత్వం వి. నాగాంజనేయులు. నిర్మాత. శ్రీ. ఎస్. ఆర్. చలం. విడుదల శ్రీఫిలింస్.

'మానవుడు-దానవుడు' రికార్డింగ్ ఉత్సవం

నిర్మాత శ్రీ పి. చిన్నపరెడ్డి ఉషశ్రీ ప్రొడక్షన్స్ బేనర్ క్రింద నిర్మించే తృతీయ చిత్రం "మానవుడు-దానవుడు" తాలూకు పాటలను ఈనెల 14వ తేదీ విజయా గార్డెన్‌లో రికార్డు చేస్తారు.



'ఆప్ ఆయే బహార్ ఆయీ' చిత్రంలో సాధన, రాజేంద్రకుమార్

మానవ జీవితాన్ని ప్రతిబింబించే విప్లవాత్మక క్యూబను చలనచిత్ర కళా ఖండాలు

"సాంస్కృతిక రంగం ఏ కొద్దిమందికో పరిమితం కారాదు. ప్రజలందరూ పాల్గొనగలగాలి. అప్పుడే ప్రజల అనువైన రూపంలో ఆనందాన్ని, విజ్ఞానాన్ని అందించే నూతన సాంస్కృతిక కళాఖండాలు ప్రజలే సృష్టించుకుంటారు"

అని 1971 మే నెలలో హవానా నగర మందు జరిగిన విద్యా విషయాల ప్రధమ జాతీయ కాంగ్రెసు తుది సమావేశంలో ఫిడెల్ కాస్ట్రో చెప్పిన మాటలు అక్షరాలా నిజమని 'లూసియా' లాంటి క్యూబను చిత్రాలను చూచిన ప్రతివారికీ అవగాహన కాగలదు.

క్యూబాలో విప్లవం జయప్రదమయి ఫిడెల్ కాస్ట్రో నాయకత్వాన ప్రజాతంత్ర రిపబ్లిక్ ఏర్పడిన తర్వాత, విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో అనేక విప్లవకర మార్పులను ప్రభుత్వం ప్రజల అండదండలతో తీసుకొని వచ్చింది. దాని ఫలితాలలో ఒకటి "క్యూబన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సినిమా ఆర్ట్" (క్యూబా సినీ కళాక్షేత్రం) వ్యవస్థాపన. 1959వ సంవత్సరం మార్చి 24 వ తేదీన ఈ సంస్థ రూపొందించబడింది. అప్పటి నుండి నేటి వరకు ఈ సంస్థ గణనీయమైన కృషిచేసి, ఫిడెల్ కాస్ట్రో చెప్పిన మాటలకు అనుగుణంగా ప్రజా కళాక్షేత్రంగా రూపొందింది. ఆ మాటలను అక్షరాలా రుజువు చేసింది. ఈ విషయంలో క్యూబా ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రభుత్వం చేసిన మొట్టమొదటి చట్టంలో సినిమా గురించి యిలా వుంది:

"సినిమా ఒక కళ. ఈ కళకు గల ప్రత్యేక లక్షణాలను బట్టి, ఇది ఒక దృక్పథాన్ని అద్దంలా ప్రతిబింబింపచేసే అసమానమైన శక్తి కలిగివుంది. తద్వారా వ్యక్తిగత, సాముదాయక జాగృతిని పెంపొందిస్తుంది. అంతేకాదు. స్పష్టమైన, ప్రగాఢమైన విప్లవశక్తుల అభివృద్ధి చెందుటకు దోహదం చేస్తుంది. విప్లవ పురోగతికి, విప్లవ విజయానికి అండగా నిలబడుతుంది."

"అంతరాత్మను సంబోధించేటట్లుగా ప్రజలలో గల అజ్ఞానాన్ని రూపుమాపడానికి, వీరి సమస్యలను పరిష్కరించి సరియైన మార్గంలో తీర్చిదిద్దే విధానాలను రూపొందించుకునేందుకూ, మానవజాతి మనుగడకు అవసరమయిన అధునాతన, విప్లవాత్మకమైన దృక్పథాన్ని ప్రతిబింబించే విధంగా 'సినిమా' కృషిచేయాలి."

మరి యీ లక్ష్యాన్ని, ధ్యేయాన్ని సాధించేందుకు క్యూబను చలన చిత్రాలు ఎంత వరకు జయప్రదమయ్యాయి? అని ప్రశ్నవేస్తే ఈమధ్య ఢిల్లీలో ఏర్పాటు చేయబడిన క్యూబను చలన చిత్రోత్సవంలో ప్రదర్శింపబడిన చిత్రాలను చూచిన నాబోటి వారు "పూర్తిగా జయప్రదమయ్యాయి" అని గట్టిగా సమాధానమివ్వగలరు.

ఈ చలనచిత్రాలలో మేటిది "లూసియా". ఈ చిత్రానికి 1969 సంవత్సరమందు మాస్కోలో జరిగిన ఆరవ అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవంలో ప్రథమ బంగారు పతకం లభించింది. అదే సంవత్సరంలో ఈ చిత్రానికి 'ఫిలిం ప్రెస్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్' వారి అవార్డు కూడా లభించింది. గత సంవత్సరం జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవ సందర్భంలో యీ చిత్రం ప్రదర్శింపబడి ప్రేక్షకుల మన్ననలను పొందింది.

లాప్రైమిరా కార్గా అల్ మాచెట్ (ఫస్ట్ ఛార్జ్ ఆఫ్ దిమాచెట్). చురకత్తి మొదటి (వేటు) అనేది మరొక ఉత్తమచిత్రం. "జువాన్ క్విన్ క్విన్ అద్భుతదర్శనాలు" అనేదిసామ్యూల్ ఫిజో రచించిన నవల ఆధారంగా తీసిన మరో చిత్రం. ఒక బూర్జువా వ్యక్తిజీవితంలో ఒక ఘట్టాన్ని వివరించే యింకొక చిత్రం మెమోరీస్ ఆఫ్ అండర్ డెవలప్‌మెంటు.

"అపూ చంద్"

ఈ పైన వివరించిన ఉత్తమ చిత్రాలతో పాటు, అనేకానేక క్యూబను చిత్రాలు ఏ దేశంలో ప్రదర్శింపబడినా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటున్నాయి. వాటిలో "లా ఒడెసా డెల్ జనరల్ జోస్", "పేస్ అనేస్ డి యూహా", "హోమ్ ప్రెస్ డి మారో", "డియుంబో", "ఎల్ బ్లా వకో డీలా హోరా", "లాస్ ప్రైమిరోస్ (టీయాన్నా ఆనోస్" — అనేవి పేర్కొనదగ్గవి. డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణంలోకూడా "క్యూబన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సినిమా ఆర్ట్" సంస్థ ఎంతో అభివృద్ధి సాధించింది, విద్యావిషయక చిత్రాలు, కార్టూను చిత్రాలు నిర్మించుటలో పేరు తెచ్చుకున్నది. "దెస్పేగో ఎలాస్ 18.00" అనే చిత్రానికి 1969 సంవత్సరంలో భారతదేశమందు జరిగిన నాలుగవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో 'బంగారునెమలి' బహుమతి లభించడం అందరికీ తెలిసిందే.

క్యూబను చలన చిత్రాలు ఒక ప్రక్క కళాత్మకంగా అభివృద్ధి సాధించుటయేగాక, ప్రజలకు అవసరమైన వినోదాన్ని, విజ్ఞానాన్ని అందిస్తున్నాయి, మానవజాతికి విప్లవ సందేశాన్ని అందజేస్తున్నాయి.





'బంగారు తల్లి' దర్శక, నిర్మాతలతో ఇష్టాగోష్ఠి దృశ్యం. మాట్లాడుతున్నవారు ఈ చిత్రం హోల్ డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీ-కంబైన్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ కె. జయదేవ్, నటుడు కృష్ణంరాజు, అధ్యక్షత వహించిన శ్రీ తుర్లపాటి కుటుంబరావు, నిర్మాత శ్రీ హరిబాబు, దర్శకుడు శ్రీ చాణక్య.

నిర్మాతల అభిరుచిని బట్టి మంచి చిత్రాలు

'బంగారుతల్లి' దర్శకుడు శ్రీ చాణక్య వివరణ

నిర్మాతల అభిరుచి ఉత్తమమైనదైతే మంచిచిత్రాలు తప్పకవస్తాయంటూ 'బంగారుతల్లి' నిర్మాతలు శ్రీయుతులు చేగొండి హరిబాబు, నాదు శేషగిరిరావుల ఉత్తమాభిరుచి ప్రశంసించదగినదని విజయవాడ పత్రికా విలేకరులతో జరిగిన ఇష్టాగోష్ఠిలో 'బంగారుతల్లి' చిత్ర దర్శకుడు శ్రీ చాణక్య అన్నారు.

బాబూ పిక్చర్స్ వారి "బంగారుతల్లి" చిత్రం ఆంధ్రలో విడుదలైన సందర్భంగా విజయవాడ వచ్చిన నిర్మాత శ్రీ హరిబాబు, దర్శకుడు శ్రీ చాణక్యల గౌరవార్థం హోల్ డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీ కంబైన్స్ వారు మనోరమ హోటల్‌లో యీ గోష్ఠి ఏర్పాటు చేశారు.

లక్ష్మీ ఫిలింస్ జనరల్ మేనేజర్ శ్రీ సీతారామయ్య స్వాగతంచెప్పారు. శ్రీ జయదేవ్ దర్శక నిర్మాతలకు, నటుడు కృష్ణంరాజుకు పూలమాలలు వేశారు. ఈ సభకు శ్రీ తుర్లపాటి కుటుంబరావు అధ్యక్షత వహిస్తూ ఈ చిత్రంలోని విశిష్టతను వివరించారు.

నిర్మాత శ్రీ హరిబాబు చిత్ర నిర్మాణవిశేషాలను వివరిస్తూ తానుకూడా నటుడు కావటం వలన తనకుకూడా మంచి అభిలాషవుండటం వలన యీ చిత్రం నిర్మించ గలిగామని, తమ యూనిట్‌లో ప్రతిఒక్కరూ తమ స్వంత చిత్రంగా పట్టుదలతో కృషిచేశారనిఅన్నారు.

దర్శకుడు శ్రీ చాణక్య మాట్లాడుతూ ఎన్ని సాధకబాధకాలున్నా యూనిట్ అంతా ఒక కుటుంబంగా పనిచేసిందనీ, కథలో బలం వున్నందునే ప్రతి ఆర్టిస్టు ఉత్సాహంతో పట్టుదలతో నటించారని, అలాగే సాంకేతిక నిపుణులు పనిచేశారని, నిర్మాతల ఉత్తమాభిరుచి ప్రశంసించదగినదని అన్నారు. తాను తిరిగి తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహించాలనుకుంటున్నానని అన్నారు.

శ్రీ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ చిత్రంలో తనకొక మంచిపాత్ర నిచ్చి, తాను నటించడంలో పూర్తి సహకారం యిచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంకా ఈ చిత్రం గురించి శ్రీయుతులు వలాది కనకారావు, వీరాజీ మాట్లాడారు.

లక్ష్మీ కంబైన్స్ అధినేత శ్రీ జయదేవ్ మాట్లాడుతూ నిర్మాతలు అనేక వ్యయప్రయాసలకు ఎదుర్కొని నిర్మించే "బంగారుతల్లి"లాంటి ఉత్తమ కథాచిత్రాలకు ప్రభుత్వ ప్రోత్సాహం కూడా వుండాలని, పన్ను మినహాయింపు లాంటి సహకారం యిచ్చి ప్రోత్సహించటం ఎంతైనా అవసరమని అన్నారు.

సభకు శ్రీమతి సురభి బాలసరస్వతికూడా హాజరయ్యారు. శ్రీ జయదేవ్ వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ పుల్లయ్య షష్టిపూర్తి నేడే

—విజయవాడలో

ప్రముఖ సినీ దర్శక నిర్మాత శ్రీ పి. పుల్లయ్య షష్టిపూర్తి ఉత్సవం విజయవాడ అలంకార థియేటర్‌లో నవయుగ ఫిలింస్ అధ్వర్యాన ఈ నెల 12 వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

శ్రీ పుల్లయ్య నెల్లూరులో 1911 మే నెల 6 వ తేదీన జన్మించారు. వీరి తండ్రి శ్రీ పోడుదాసు రామయ్య. తల్లి శ్రీమతి రంగమ్మ. ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసుకొని, మద్రాసు లయోలా కళాశాలలో చేరారు. ఒక ప్రక్క విద్యాభ్యాసం చేస్తూ మరో ప్రక్క ఆయన నాటక కళ మీద దృష్టిని సాగించారు. కళాశాల విద్యార్థులు వేసే నాటకాలలో దుర్యోధనుడు, శ్రీకృష్ణుడు మొదలయిన పాత్రలను నిర్వహించి శ్రీ పుల్లయ్య పారితోషికాలనుకూడా స్వీకరించారు. 1914 లో వారు పట్టభద్రులయ్యారు.

కళాపిపాసి అయిన శ్రీ పుల్లయ్య ఒక బ్రిటిష్ గ్రామఫోను రికార్డు కంపెనీలో పని చేయడం జరిగింది. అప్పుడే వారికి యడవల్లి, కపిలవాయి రామనాథశాస్త్రి మొ॥ అయినమహా నటుల సాంగత్యం లభ్యమయింది. తరువాత శ్రీ పుల్లయ్య తన సహచరులయిన ఎ. రామయ్య, అమన్‌లతో చేరి స్టార్ కంబైన్స్ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ మొదటి తెలుగు చిత్రం 'హరిశ్చంద్ర'. శ్రీ పుల్లయ్య సినిమా టెక్నిక్‌ను అచిరకాలంలోనే నేర్చుకొని 'హరిశ్చంద్ర' చిత్రానికి దర్శకత్వం వహించారు. 'సారంగధర' చిత్రంలో కథానాయిక పాత్రధరించిన శ్రీమతి శాంతకుమారి ఆయనకు అర్ధాంగి అయింది.

వివిధ యంత్రాల సహాయంతో, ఈ స్వప్న పరంపర నంతటినీ, విపులమైన విధం ద్వారా ప్రదర్శించడానికి, తన సృజనాత్మక శక్తితో శ్రీ పుల్లయ్య కృషి చేస్తారు.

శ్రీ పుల్లయ్య నిరాడంబరుడు. ప్రచారం కోసం, పేరు ప్రతిష్ఠలకోసంకాక ప్రతి కార్యాన్ని ఆయన నిష్కామంగాపనిచేసి అనిర్వచనీయమైన ఆత్మానందాన్ని పొందుతారు.

ఆయన అనేక చిత్రాలకు దర్శకత్వం వహించారు, ఎన్నో ఉత్తమ చిత్రాలను ప్రజానీకానికి అందజేశారు.

'ప్రేమనగర్' చిత్రంలో నాగేశ్వరరావు

ఆప్ ఆయే బహార్ ఆయా

జీవితాలు సుఖ, దుఃఖాల, చీకటి వెన్నెలల వలెనే సమంగా మానవుని వెన్నాడుతూ వుంటాయి. విషాదం వెనుకనే మందహాసం వెల్లివిరుస్తుంటుంది. రోహిత్ శీలాలు ఒకరి కోసం ఒకరు పుట్టారా అనిపించుకొనేటంత గాఢంగా ప్రేమించుకున్నారు. అయితే వారి ప్రేమ సుగమంకాలేదు. ఇద్దరూ అనేక కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది, ప్రేమ, ద్వేషం, అనురాగం అవమానాల మధ్య జరిగిన తీవ్ర సంఘర్షణను లోగడ ఆస్‌కాపంఛీ, ఆయామిలన్ కిబేలా, అంజానా, అమన్ వంటి ఉత్తమ చిత్రాల దర్శక నిర్మాత మోహన్‌కుమార్ ఈస్టుమన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం "ఆప్ ఆయే బహార్ ఆయీ" (మీరు వచ్చారు, వసంతం వచ్చింది) అనే చిత్రాన్ని నిర్మించారు.

సాధన, రాజేంద్రకుమార్‌లు నాయికా నాయకులు. ప్రేమ్‌చోప్రా, రాజేంద్రనాథ్, బాబు, రాజ్‌మెహరా, మీనాక్షి, ముంతాజ్ బేగంలు నటించిన యీ చిత్రం ఆంధ్రలో విజయ సారథి ఫిలింస్‌ద్వారా యీ నెలలోనే విడుదల కానుంది.

ఈచిత్రానికి దర్శకుడు మోహన్‌కుమార్. వేద్‌రాహి మాటలు, ఆనంద్‌బక్షి పాటలు వ్రాయగా లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం సమకూర్చారు.

'నా తమ్ముడు' ఈనెల 17న విడుదల

శ్రీ వై. కన్నయ్య సమర్పించు ఎస్. వి. ఆర్. పిక్చర్స్‌వారి 'నా తమ్ముడు' చిత్రం ఈ నెల 17 న ఆంధ్రలో పూర్ణావారి ద్వారా విడుదల కానున్నది.

శోభన్‌బాబు, జగ్గయ్య, నాగభూషణం, రాజబాబు, అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, భారతి, మణిమాల, ప్రసన్నరాణి, రమాదేవి, నిర్మల, పుష్పదేవి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రచన ఆత్రేయ, సంగీతం పెండ్యాల, దర్శకత్వం శ్రీ కె. యస్. ప్రకాశరావు. నిర్మాత శ్రీ సూరవరపు భాస్కరరావు.



'నా తమ్ముడు' చిత్రంలో అల్లు రామలింగయ్య, ప్రసన్నరాణి

హిందీ చిత్ర సమీక్షలు:

లడ్కీ పసంద్ హై

బిడ్డల ప్రవర్తన గానీ, భవిష్యత్తు గానీ, అది చెడు గానీ, మంచి గానీ తల్లిదండ్రులు, వారి ప్రవర్తన మీద ఆధారపడి వుంటుందనే కథాంశాన్ని వివరించే చిత్రం రావల్ ఫిలిమ్స్ "లడ్కీ పసంద్ హై" (ఈస్టుమన్ కలర్.)

వేశ్యాలోలుడైన రాయ్‌సాహెబ్ చమన్‌లాల్‌కు కవలపిల్లలు. రేఖ, రజని, ఇల్లాలు కూడావుంది. ఒకరోజు అతను వేశ్యను, ఆమె తల్లిని యింటికే తెస్తాడు. వాళ్ళను కూడా శాశ్వతంగా తనదగ్గరే వుండాలనేది అతని సంకల్పం, అందుకు భార్య కమల అంగీకరించలేదు.

దాంతో ఆమె పుట్టింటికి వెళ్ళింది, తనతోపాటు రజనిని తీసుకువెళ్ళింది. రేఖ మాత్రం తండ్రిదగ్గర వుండిపోయింది. కాని వేశ్యాప్రవర్తన తెలుసుకున్న చమన్‌లాల్ ఒక రోజు ఆమెను తుపాకితో కాలుస్తాడు. జైలుకెళ్తాడు. ఇక రేఖ ఆ వేశ్య తల్లి కట్టుబాట్లలో, అలవాట్లలో పెరగవలసివచ్చింది.

రజని చదువుకున్న ఒక ఉత్తమ యువతిగా, రేఖ ఒక నర్తకిగా పెరిగారు. రజని చదువుకున్న యువకుడు సూరజ్‌ను ప్రేమించింది, అతనూ ప్రేమించాడు.

రేఖకు తను బ్రతికే బ్రతుకుమీద యిష్టంలేక యిల్లు విడిచింది. రజని తన ప్రియుడు సూరజ్ యింటికి బయల్దేరింది.

రైల్లో రజనిని రేఖ అనుకొని దుండగులు పట్టుకుపోయారు. స్పృహ పోయిన స్థితిలో వున్న రేఖను రజని అనుకొని సూరజ్ తీసుకెళ్ళాడు.

రేఖ, రజని అక్కా, చెల్లెళ్ళని ఎలా తెలుసుకున్నారు? సూరజ్ ఎవరిని పెళ్ళాడాడు? రజనీ ఎలా కాపాడబడింది? చివరకు అందరూ ఎలా కలుసుకున్నారు? ఊహించే సమాధానాలకన్నా, చెప్పేకన్నా చిత్రం చూస్తేనే బాగుంటుంది.

రేఖ రజనీలుగా ముంతాజ్ ద్విపాత్రాభినయం చేసి, తన నటనలో చక్కని వైవిధ్యాన్ని ప్రదర్శించింది.

సూరజ్‌గా నూతన నటుడు దీపక్‌కుమార్ కొన్నిసన్నివేశాలలో చురుకుగా నటించారు.

రెండో, మూడో చక్కని పాటలు, ముంతాజ్ సరికొత్త నృత్యాలు ఈచిత్రంలో చెప్పుకోదగిన ఆకర్షణ.

రాజేంద్రనాథ్, జూనియర్ మెహమూద్‌ల హాస్యం మరికొంత రిలీఫ్‌గా వుంది.

ఇంకా సజ్జన్, జీవన్, సులోచన, లలితలు నటించిన ఈ చిత్రానికి సోనిక్ ఓమి సంగీతం కూర్చారు. నిర్మాత బి. యల్. రావల్, కథ స్క్రీన్‌ప్లే, మాటలు బి. యల్. రావల్ రాశారు.

బి. యల్. రావల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో శ్రీ వెంకటరమణవారు విడుదల చేశారు.

— వీరా

'లడ్కీ పసంద్ హై' చిత్రంలో ముంతాజ్

లగన్

రాజేష్ (అజయ్‌సహాని) ప్రేమ్ (ప్రేమ్‌చోప్రా)లు పార్వతి (సులోచన)కుమారులు. ఇద్దరితోనూ ఆమె చిన్నానుంచి తిరిగిరాగానే భర్త మిత్రుడు సేవక్‌రామ్ తనవద్ద ఆయన దాచుకున్న నగలు, డబ్బు జాగ్రత్తగా తిరిగి ఇచ్చి వేస్తాడు.

ప్రేమ్ సేవక్‌రామ్ కుమార్తె కాంతిని తమ్ముడు రాజేష్ కాంతి చెల్లెలు దుర్గను (ఫరీదాజలాల్) పెళ్ళి చేసుకొంటారు. పెళ్ళయిన పిదప అందమైన అమ్మాయిలంటే ఆరాటపడే ప్రేమ్ కల్పన (బిందు) అనే వన్నెల విసనకర్రను చూసి ప్రేమలోపడి, సుగుణాలరాశియైన భార్యను అలక్ష్యంచేసి, కల్పనను పెళ్ళి చేసుకోడానికి ప్రయత్నిస్తాడు. భార్య గర్భవతి అని తెలిసి ఆ గర్భంలోని శిశువు మరణించడానికి మందుయిస్తే తల్లి వారించింది. తమ్ముడు కోపం ఆపుకో లేక కొడతాడు.

గుండె ఆగిపోయి తల్లి మరణిస్తే అన్న నెన్నడూ కొట్టనని తమ్ముడు రాజేష్‌చే ప్రమాణం చేయిస్తుంది. భార్యనుంచి కోర్టులో విడాకులుపొంది కల్పనను పెళ్ళి చేసుకొనడానికి ప్రేమ్‌సిద్ధపడగా రాజేష్ కాంతిని, బిడ్డను తీసుకువచ్చి ఆ వివాహం చెడగొడతాడు. ప్రేమ్ కల్పనను తీసుకుని పారిపోతాడు. రాజేష్, కాంతి అందరూ వెంబడిస్తారు.

అన్న తుపాకి పేల్చి గాయపరచినా రక్తసిక్తమైన చేతులతో ప్రేమ్‌పై తిరగబడక, అతని అవ్యక్తతను నిరసిస్తూ ఎలా అతనిలో పరివర్తనాన్ని కొనివచ్చి కాంతి సంసారాన్ని నిలబెట్టినది తెరమీదనే చూడాలి.

రాజేష్‌గా అజయ్ సాహిణీ, ప్రేమ్‌గా ప్రేమ్ చోప్రాలు ప్రతిభావంతంగా నటించారు. కాంతి పాత్రను నూతన్ చక్కగా పోషించింది. దుర్గగా ఫరీదాజలాల్ నటన బాగుంది. జగదీప్, [illegible] హాస్యం అందించారు.

సులోచన, నజీర్‌హుసేన్, ఇర్మల్, కైలాష్ చోప్రాలు కూడా నటించిన ఆర్. ఎల్. కె. కంబైన్స్ వారి 'లగన్' ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి దర్శకుడు రామన్న.

కథ: కె. ఎస్. గోపాలకృష్ణన్, మాటలు పండిట్ ముఖరాంశర్మ, పాటలు: ఆనంద్ బక్షి, సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సమకూర్చారు.

మోహన్ ఫిలింస్ ద్వారా ఈ చిత్రం విజయవాడ శ్రీనివాస మహల్‌లోను, ఇతర కేంద్రాలలోను విడుదలైంది.

అందాజ్

సెప్టెంబర్ 17 విడుదల

వినోద ప్రధానమైన చిత్ర దర్శక నిర్మాతగా రజతోత్సవ చిత్రాల నిర్మాతగా పేరు పొందిన దర్శక నిర్మాత జి. పి. సిప్పీ ఈ సారి కొత్త తరహా కథను ఈస్ట్‌మన్ కలర్‌లో హిందీలో నిర్మించారు.

సోనియా సాహిణీ, అజిత్ అల్లరి పిల్ల అరుణా యిరాని రాజ్ కిశోర్, అభి భట్టాచార్యలుకూడా నటించిన ఈ చిత్రానికి రమేష్‌సిప్పీ దర్శకుడు. శంకర్ జైకిషన్‌లు సంగీత దర్శకులు. శ్రీ విజయలక్ష్మీఫిలింస్ ద్వారా ఈ నెల 17 న విజయవాడలోను, ఇతరకేంద్రాలలోను విడుదల.



'అందాజ్' చిత్రంలో రాజేష్‌ఖన్నా

మన్‌మందిర్

మనసును మించిన మందిరం మరొకటిలేదని తెలిపే మహత్తర సాంఘిక ఈస్టుమన్‌కలర్ హిందీచిత్రం విజయశ్రీ పిక్చర్స్ సమర్పించు "మన్‌మందిర్."

దీపక్ (సంజీవకుమార్) నిజాయితీ గల టాక్సీడ్రైవర్, అతనికి తగ్గ భార్య కృష్ణ (వహీదారెహమాన్). చెల్లెలు లక్ష్మితో తృప్తిగా కాలం గడుపుతుంటారు.

దీపక్ నిజాయితీకి ముగ్ధుడై ఆ పట్టణంలోనే నివసిస్తున్న కోటీశ్వరుడైన సేఠ్ లక్ష్మిని కోడలుగా చేసుకోవాలనే కుతూహలంతో తన కోరికను దీపక్‌కు తెలుపుతాడు. దీపక్ సంతోషంతో పొంగిపోయి ఈ విషయం తన చెల్లెలికి చెప్పకుండానే పెళ్ళి చూపులకు తన చెల్లెలితో సేఠ్ యింటికి వస్తాడు. పెళ్ళి మాటలు జరుగుతుండగానే లక్ష్మి హఠాత్తుగా కూలిపోయింది. లక్ష్మి గర్భవతి అని డాక్టర్‌గా పనిచేస్తున్న సేఠ్ కొడుకు పరీక్షించి చెపుతాడు. దీపక్ ఆశలన్నీ పేకమేడల్లా కూలిపోతాయి. తన చెల్లెలు గర్భందాల్చటానికి కారణం తన భార్యతమ్ముడైన రాజాఅని తెలుసుకొని అతనిని అంతం మొనర్చటానికి వెంటపడతాడు. ప్రమాదవశాత్తు రాజా కారు క్రింద పడి పోతాడు, చెల్లెలు లక్ష్మి ఇంటినుండి పారిపోతుంది. కృష్ణ బెంగతో ఆసుపత్రిలో ప్రసవించి చనిపోతుంది. ఇక మిగిలింది దీపక్, పసికందు మోహన్.

రాజా ఏ విధంగా ధనవంతుడై పోతాడు. లక్ష్మి, రాజాకు దక్కుతుందా? మోడువారిన దీపక్ ఆశలు చిగురిస్తాయా? వీటన్నింటిని ప్రేక్షకులకు నచ్చే విధంగా దర్శకుడు చాణక్య చిత్రంలో మలిచాడు. వానికి సంజీవ్‌కుమార్, వహీదా జీవం పోశారు. సైడ్‌హీరో, హీరోయిన్‌లుగా నటించిన మెహమూద్, అరుణయిరానీల సరససల్లాపాలు, కథాగమనంలో చక్కగా అతికాయి.

చిత్రంలోని పాత్రలన్నీ సాత్త్విక స్వభావం కలవై నందువల్ల ప్రేక్షకులకు విలన్‌పై కసి వెళ్లగించే అవకాశం లభించదు అందుచే పాత్రల సుఖదుఃఖాల అనుభూతిని పొందుతారు.

హెలెన్ డ్యాన్సులు, మృదుమధురమైన లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం, హిట్ సాంగ్స్ గల ఈ చిత్రం ఆంధ్రలో ఎస్.ఎస్. ఫిలింస్‌ద్వారా విడుదలైంది.

— జనార్దన రెడ్డి

హీర్ రాంఝా

హిమాలయ ఫిలింస్ బ్యానర్ క్రింద దర్శక, నిర్మాత చేతనానంద్ ఈస్టుమన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం "హీర్ రాంఝా" పంజాబీ జానపద సాహిత్యంలో పేరుపొందిన ఆ హీర్ ప్రేమికుల కథను వివరిస్తున్నది.

రాంఝా తఖ్త్‌హజారా గ్రామంలో జమీందారీ కుటుంబంలోనివాడు, ఝూంగ్ గ్రామానికి వెళ్ళిన సందర్భంగా హీర్ (ప్రియ)ని చూసి ప్రేమిస్తాడు. ఆమెకూడా అతన్ని ప్రేమిస్తుంది, తమవిరోధి కుటుంబానికిచెందిన పిల్లవాడని అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళు పట్టు బడతారు. రాంఝాహీర్ తండ్రివద్ద గోపాలకుడుగా చేరతాడు. అతని సౌజన్యం చూసిఅమెతండ్రి(జయంత్)పెళ్ళికిఒప్పుకున్నా తల్లి, మేనమామ ప్రాణ్ ఒప్పుకోరు. సైదా అనేవానికి కట్టబెడతారు. కాజీ (జీవన్) అబద్ధమాడతాడు. ఆమె అత్తవారింటికి వెళ్ళినా భర్తతో మాట్లాడదు. రాంఝాదేశాలపాలై పిచ్చివానిలా తిరుగుతూ హీర్ గ్రామానికి వస్తాడు, అక్కడే ఇద్దరు కలుసుకొని పారిపోతూ పట్టుపడతారు. ఆ దేశపు రాజా (పృథ్వీరాజ్‌కపూర్) న్యాయస్థానంలో పోలీసులు కేసు పెడతారు.

కాన్ పరీక్షలో కాజీ తన తప్పు ఒప్పుకొంటాడు. హీర్ రాంఝాతో తన గ్రామం వెళ్లి మహావైభవంగా పెళ్ళి చేసుకొంటాడు. అత్తవారింటికి వెళ్ళేందుకు పల్లకిలో ఎక్కేముందుగా మేనమామ విషంకలిపిన తినుబండారాలు పెడతాడు.

అత్తవారి యింటిదగ్గర రాంఝా అక్కాచెల్లెళ్ళు, బంధువులు నాట్యంచేసి పల్లకి తలుపు తెరచి చూచేసరికి ఆమె మృతిచెంది వుంటుంది.

ప్రేమికులుగా రాజ్‌కుమార్, ప్రియ అద్భుతంగ నటించారు.

హీర్ మేనమామగా ప్రాణ్, హీర్ తండ్రిగా జయంత్, కాజీగా జీవన్, రాజుగా పృథ్వీరాజ్ తమపాత్రలకు న్యాయం చేశారు. సన్నివేశాలచిత్రీకరణలో దర్శకుడు అసమాన ప్రతిభ ప్రదర్శించారు. కైఫీ అజ్మీ పాటలు వ్రాయగా మదన్‌మోహన్ సంగీతం సమకూర్చారు.

చిత్రంలో కన్నుల పండుగచేసిన నాట్యాలు, మనోహరమైన సంగీతం: వర్ణరూపంలో శ్రీ బాలాజీ పిక్చర్స్ ద్వారా విజయవాడ శ్రీనివాస్‌మహల్‌లోను, ఇతర కేంద్రాలలోను విడుదలైంది.



'లగన్' చిత్రంలో ఫరీదాజలాల్, అజయ్‌సాహిణీ

ఎర్రజెండా జైత్రయాత్ర దృశ్యాలు

తిరువూరు బహిరంగసభలో ప్రసంగించుతున్న రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ కె. ప్రతాపరెడ్డి.

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు నాయకుల వద్దనుండి అరుణ పతాకాన్ని స్వీకరించిన జిల్లా యువజన (కృష్ణా) కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు.


చక్కగా అలంకరించబడి అరుణపతాక జైత్రయాత్ర చేస్తున్న జీపు.
ఫోటోలు : ఎమ్. వైకుంఠరావు.

విజయవాడలో జైత్రయాత్ర

విజయవాడ, సెప్టెంబరు 10

కొచ్చిన్‌లో జరగనున్న భారత కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ సందర్భంగా జాతీయోద్యమ చరిత్రలో మృతవీరుల స్మారక చిహ్నంగా నిలచిన జలియన్ వాలాబాగ్ నుండిబయలుదేరిన ఎర్రజెండాకు నేటిసాయంత్రం యిక్కడ వేయి సైకిళ్ళతో యువకులు ఘనమైన స్వాగతం చెప్పారు.

విజయవాడకు సమీప గ్రామమైన గొల్లపూడికి పట్టణం నలుమూలల నుండి యువజనులు, విద్యార్థులు ఉత్సాహోత్సాహంతో ఎదురేగి ఎర్రజెండాకు స్వాగతం చెప్పి, పట్టణంలోకి ఊరేగింపుగా తీసుకొనివచ్చారు. ఈ రోజు ఉదయం తిరువూరు నుండి బయలుదేరిన ఎర్రజెండా జైత్రయాత్ర దారిలో పల్లెగ్రామాల మీదుగా సాయంత్రం 6 గంటలకు గొల్లపూడి చేరుకొంది.

విజయవాడ హైదరాబాద్ రోడ్డు మీద సంధ్యారుణ కాంతుల్లో ఎర్రజెండా రెపరెపలాడుతూ, వందలాది యువకులు నినాదాలు యిస్తూ సైకిళ్ళపై ఉరుము సాగిపోతుంటే, అరుణ సముద్రం కదులుతున్నట్లుగా అనిపించింది.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని వెంకటరత్నం ఎర్రజెండాకు పూలమాలవేసి స్వాగతం చెప్పారు.

ఎర్రజెండా జైత్రయాత్ర కృష్ణాకాలేజి సమీపాన బ్రాహ్మణ వీధినుండి వేణుగోపాలస్వామి వాకిట మీదుగా కొత్తూరు, తాడేపల్లి రోడునుండి కాశేశ్వరరావు మార్కెట్‌చుట్టి లోబ్రిడ్జి నుండి రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా, పూర్ణానందంపేట బావాజీపేట సత్యనారాయణపురం, గాంధీనగరం చుట్టి ఏలూరురోడ్డు చేరుకుంది.

అక్కడ నుండి నక్కలరోడ్డు మీదుగా ప్రకాశం రోడ్డు, రాజగోపాలాచారి స్ట్రీట్ మీదుగా కొత్తవంతెనదాటి కృష్ణలంకరోడ్డున సాగి భాస్కరరావుపేట రైలు గేటు సమీపించింది.

ఎర్రజెండా జైత్రయాత్రలో విద్యార్థులు, యువకులు దిక్కులు పిక్కటిల్లేటట్లు ఎర్రజెండా జిందాబాద్, 9 వ కమ్యూనిస్టు మహాసభ వర్ధిల్లాలి. నిరుద్యోగ సమస్య పరిష్కరించాలి. బంగ్లాదేశ్ పోరాటం వర్ధిల్లాలి. బంగ్లాదేశ్‌ను గుర్తించాలి అనే నినాదాలు యిచ్చారు.

దారి పొడుగునా ప్రజలు రోడ్లకిరు ప్రక్కలా నిలబడి అత్యంత ఆసక్తితో జైత్రయాత్రను వీక్షించారు.

రాత్రి 9 గంటలకు భాస్కరరావుపేట రైలుగేటువద్ద జరిగిన బహిరంగసభకు శ్రీ చలసాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణం, ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు, ప్రదేశ్ విద్యార్థి నాయకులు శ్రీ చలసాని రాధాకృష్ణ, ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి ఎర్రజెండా ప్రాముఖ్యతను, జరగనున్న 9 వ భారత కమ్యూనిస్టుపార్టీ ప్రాధాన్యతను వివరిస్తూ మాట్లాడారు.

తిరువూరులో ఘనస్వాగతం

తిరువూరు, సెప్టెంబరు 10

అరుణారుణకాంతులను వెదజల్లుతూ భారత కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభకు గౌరవ పురస్కారంగా బయలుదేరిన ఎర్రజెండా జైత్రయాత్ర దళం నేడు 9 గంటలకు తిరువూరు వచ్చింది. తాలూకా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ఈ దళానికి తిరువూరు పట్టణంలో స్వాగతం ఇవ్వబడింది. ఈ స్వాగతోత్సవంలో 300 మంది ప్రముఖులు పాల్గొన్నారు. యువజన విద్యార్థి పతాకాలు ధరించిన యువకులు కమ్యూనిస్టుపార్టీ జెండాలతో యేతెంచిన పార్టీ సభ్యులు, అభిమానులు, పెద్దలు యీ స్వాగతోత్సవానికి వన్నె తెచ్చారు.

ఎర్రజెండాకు తాలూకా కమ్యూనిస్టు సమితి తరఫున కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు, ఎల్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. వెంకయ్య, మహిళా సమాఖ్య తరఫున శ్రీమతి అనంతోజు రామకోటమ్మ, చింతలపాడు గ్రామశాఖాకార్యదర్శి శ్రీ రామిశెట్టి కృష్ణయ్య, తిరువూరు పట్టణ శాఖా కార్యదర్శి శ్రీ ఎ. జగన్నాథాచార్యులు పూలమాలలు వేశారు. పలువురు అభిమానులు పూలమాలలు సమర్పించుతూ ఎర్రజెండా యెడల ఆదరాభిమానాలు వ్యక్తపరిచారు.

రాష్ట్ర, జిల్లా యువజన నాయకులు శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, యస్.నాగేశ్వరరావులు స్వాగతోత్సవంలో పాల్గొన్నారు.

చీరాల సెంటరులో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రతాపరెడ్డి శ్రీ కొల్లి నాగేశ్వరరావులు ఎర్రజెండా యాత్ర ప్రాముఖ్యతను విపులీకరించినారు.

అనంతరం ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు వాసిరెడ్డి వెంకటపతి, దుగ్గినేని వెన్నారెడ్డిగారలు ఖమ్మం జిల్లా అరుణ పతాక యాత్రా విశేషాలు వివరించి, శ్రీ కొల్లి నాగేశ్వరరావుకు ఎర్రజెండాను అందజేశారు.

తిరువూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు అరుణ పతాక యాత్రలో పాల్గొన్నవారికి అభినందనలు తెలియజేస్తూ, యీ అరుణ పతాకకు స్వాగతంచెప్పే అవకాశాన్ని కలిగించినందుకు తిరువూరు తాలూకా సమితి తరఫున హర్షం వెలిబుచ్చారు.

సభానంతరం ఎర్రజెండా యాత్రతో వస్తున్న బుర్రకథ దళంవారు "ఎర్రజెండా" గీతాలాపనచేస్తూ, వీధులగుండా ఊరేగింపు ప్రారంభమై పట్టణం చివరిదాకా కొనసాగింది. ఊరేగింపులో పాల్గొన్నవారుజెండాకు వందనం అనునట్లుగా యాత్రాదళం విజయవాడ తాలూకాకు ఉత్సాహపూరిత నినాదాలతో కొనసాగిపోయింది.

రామచంద్రపురంలో

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 11

నిన్న ఉదయం ఎర్రజెండా జైత్రయాత్ర తిరువూరునుండి మైలవరం నియోజకవర్గంలోని రామచంద్రపురం చేరుకొంది.

రామచంద్రపురంలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ఎర్రజెండాకు స్వాగతం చెప్పారు.

అక్కడనుండి కొత్తగూడెం, పుల్లేరు గ్రామాలమీదుగా ఎర్రజెండా చంద్రగూడెం చేరింది.

దారి పొడవునా జై జై నినాదాలతో గ్రామీణ పేదప్రజానీకం ఎర్రజెండా యెడల ప్రేమ ఆదరణ వ్యక్తపరిచారు.

ఆ తరువాత మైలవరం చేరుకోగానే మైలవరం సమితి కమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ పల్నాడు కోటయ్య, యువజన నాయకులు శ్రీ ఏ. వాసుదేవరావు, తదితర్లు ఎర్రజెండాకు పూలమాలలువేసి స్వాగతం చెప్పారు.

మైలవరం, చెవుటూరు, కొండూరు, కొండపల్లి, గుంటుపల్లి గ్రామాల్లో సభలు జరిగాయి.

ఈ సభల్లో యువజన సమాఖ్య నాయకులు శ్రీయుతులు ప్రతాపరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు కమ్యూనిస్టునాయకులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ ప్రాధాన్యత, ఎర్రజెండా చరిత్రను వివరిస్తూ మాట్లాడారు.

కృష్ణాజిల్లాలో ఎర్రజెండా జైత్రయాత్రకు ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు నాయకత్వం వహించారు. జిల్లాలో ఈ జైత్రయాత్ర కార్యక్రమ నిర్వహణలో యువజన నాయకులు శ్రీ ఎస్. నాగేశ్వరరావు ప్రధానపాత్ర నిర్వహించారు.

కృష్ణాజిల్లా నుండి ఎర్రజెండాకు వీడ్కోలు

నిన్న విజయవాడలో ఎర్రజెండా జైత్రయాత్ర జయప్రదంగా ముగించుకొని, నేటి ఉదయం గుంటూరు జిల్లాకు ప్రయాణమై వెళ్ళింది.

ఉదయం కృష్ణాబ్యారేజి వద్ద గుంటూరు జిల్లా కమ్యూనిస్టుపార్టీ, యువజన విద్యార్థి సంఘ కార్యకర్తలు ఎర్రజెండాకు స్వాగతం చెప్పి, గుంటూరు జిల్లాకు తీసుకొనివెళ్ళారు.

ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు, గుంటూరుజిల్లా యువజన నాయకులు శ్రీ డి. సాంబశివరావుకు ఎర్రజెండాను అప్పగించి, వీడ్కోలు చెప్పారు.

గుంటూరుజిల్లా నుండి శ్రీయుతులు కె. రామమూర్తి, డి. సాంబశివరావు, సత్యనారాయణరెడ్డి, తాలూకా పార్టీ నాయకులు శ్రీ శివారెడ్డి, ప్రెస్ యూనియన్ నాయకులు శ్రీ శివరామకృష్ణ యువజన నాయకులు శ్రీ భీమిరెడ్డి రంగారెడ్డి తదితరులు ఎర్రజెండాకు స్వాగతం చెప్పారు.

వీడ్కోలు సందర్భంలో శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, శ్రీ ప్రతాపరెడ్డి, శ్రీ సాంబశివరావు ఎర్రజెండా జైత్రయాత్ర ప్రాధాన్యతను తెలియజేస్తూ మాట్లాడారు.

పశ్చిమగోదావరిజిల్లా కమ్యూనిస్టు మహాసభ ప్రారంభం

భీమవరం, సెప్టెంబరు 10

పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ నేడిక్కడ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది.

శ్రీ ఇందుకూరు సుబ్బరాజు అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తూ ప్రపంచంలో 3 వ భాగంలో ఈ అరుణ పతాకంక్రింద ప్రభుత్వాలు ఏర్పడి ఉన్నాయని ఉద్ఘాటించారు.

ఈ పతాకంక్రింద వియత్నాంలో వీరోచిత పోరాటం జరుగుతున్నది. మనరాష్ట్రంలో 3 వేలమంది వీరులు ఈ పతాకంక్రింద పోరాడి అమరులు అయ్యారు.

అమరవీరుల ఆశయాలకై ఈ పతాకంక్రింద సమీకృతులై పోరాటాలు సాగించాల్సిందిగా మహాసభ ప్రతినిధుల నుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పిలుపునిచ్చారు.

శ్రీయుతులు మద్దాలి వెంకటస్వామి, పి. కృష్ణంరాజు, పి. విజయసారధిలు అధ్యక్షవర్గంగా ఎన్నికయారు.

సారథ్య సంఘంగా శ్రీయుతులు వంకా సత్యనారాయణ, ఇందుకూరు సుబ్బరాజు, మారెళ్ళ నరసింహారావు, భూపతిరాజు సుబ్బరాజులు ఎన్నికైనారు.

అర్హతల సంఘంగా శ్రీయుతులు డి. వి. వి. ఎస్. వర్మ, గోపాలకృష్ణ, బి. యస్. రాజు ఎన్నుకోబడ్డారు.

అనంతరం మాటే, జోగ్లేకర్, సత్యనారాయణరెడ్డి, మక్తుం, శ్రీపాద లక్ష్మీనరసింహం, సోవియట్ అంతరిక్ష యాత్రికులు, బంగ్లాదేశ్ అమరవీరుల స్మృతికి సంతాపం ప్రకటిస్తూ సూడాన్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు మహగౌబ్‌ను హత్యచేసిన సూడాన్ ప్రభుత్వాన్ని ఖండిస్తూ తీర్మానాలు చేశారు.

అనంతరం శ్రీ వంకా సత్యనారాయణ జిల్లా పార్టీ నిర్మాణ నివేదిక, శ్రీ ఇందుకూరి సుబ్బరాజు రైతురంగంపై నివేదిక, శ్రీ కోండ్రు సుబ్బారావు వ్యవసాయ కార్మిక సంఘంపై నివేదిక, శ్రీ మారెళ్ళ నరసింహారావు కార్మిక సంఘంపై నివేదిక నిచ్చారు.

మహాసభ ఆవరణను అత్యంత శోభాయమానంగా అలంకరించారు. జిల్లాలో అనేక కొత్త ప్రాంతాలనుండి అన్ని వర్గాలకు చెందినవారు ప్రతినిధులుగా వచ్చారు. ప్రధాన ముఖద్వారానికి శ్రీపాద లక్ష్మీనరసింహం పేరు పెట్టారు.

ఎర్రజెండా యాత్రకు సర్వత్రా ఆదరణ

విజయవాడ పత్రికాగోష్ఠిలో శ్రీ చంద్రప్పన్ వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 11

జలియన్ వాలాబాగ్ నుండి ఆగస్టు 15 వ తేదీన బయలుదేరిన ఎర్రజెండా జైత్రయాత్ర, ఇప్పటికి 9 రాష్ట్రాలలో పర్యటించి ఆంధ్రప్రదేశ్‌లో చేరుకున్నదని, దారి పొడుగునా ప్రజలు ఆదరాభిమానాలు వ్యక్తపరచారని ఈ జైత్రయాత్ర ద్వారా ముఖ్యంగా యువజనులకు కమ్యూనిస్టుపార్టీ సందేశాన్ని అందించడమే ప్రధాన ఉద్దేశమనీ అది సాధించగలిగామని నేటి పుదయం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అఖిల భారతి యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు శ్రీ సి. కె. చంద్రప్పన్ తెలియచేశారు.

9 రాష్ట్రాల్లో ఇప్పటికి 6 వేల కిలోమీటర్లపైగా జైత్రయాత్ర సాగిందని, ఆంధ్రప్రదేశ్ నుండి తమిళనాడు బయలుదేరి వెళుతుందని అన్నారు.

ఒక విలేకరి ప్రశ్నకు జవాబు చెబుతూ గ్వాలియర్ పరిసర ప్రాంతాల్లో జనసంఘం వారు జైత్రయాత్రకు అవరోధం కల్పించాలని చేసిన ప్రయత్నాలను, స్థానిక ప్రజలు వమ్ము చేశారని తెలిపారు.

కొచ్చిన్‌లో జరుగనున్న 9వ, భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ అత్యంత ప్రాధాన్యత వహిస్తుందని, దేశంలోని అతివాద, మితవాద [illegible] ఎదుర్కొని, దేశ భవిష్యత్తుకు, సోషలిజం సాధనకు స్పష్టమైన కార్యక్రమాన్ని నిర్ణయించగలదని అన్నారు.

జైత్రయాత్ర ప్రచారం ప్రధానంగా యువజనులను ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, భూ సంస్కరణలు లాంటి విషయాలపై యువజనులు చేపట్టాల్సిన కార్యక్రమాన్ని వివరించి, సమీకరించుటకు దోహదం కాగలదని అన్నారు.

కృష్ణాజిల్లా పార్టీ మహాసభ తేదీల మార్పు

విజయవాడ, సెప్టెంబరు 10

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ ఈనెల 16, 17, 18 తేదీలలో గన్నవరం తాలూకా తేలప్రోలులో జరుగుతుంది. తేదీలలో మార్పు గమనించవలసిందిగా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

16 వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ రాజకీయ రిపోర్టుతో మహాసభ ప్రారంభమవుతుంది. శ్రీ బద్దం ఎల్లారెడ్డికూడా మహాసభకు హాజరవుతారు. ప్రతినిధి రుసుం రు. 3/-లు.

18 వ తేదీన తేలప్రోలులో జరిగే బహిరంగసభలో శ్రీయుతులు వేములపల్లి శ్రీకృష్ణ, బద్దం ఎల్లారెడ్డి, మందపాటి నాగిరెడ్డి ఉపన్యసిస్తారు. ప్రజానాట్య కార్యక్రమం వుంటుంది.

యాజమాన్యం వికేంద్రీకరణ బిల్లును వచ్చే పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి

బొంబాయి, విజయవాడ పత్రికాఉద్యోగుల సమావేశాలలో డిమాండ్

విజయవాడ, సెప్టెంబరు 10

పత్రికా పరిశ్రమలో యాజమాన్య వికేంద్రీకరణకు వచ్చే పార్లమెంటు సమావేశంలోనే బిల్లును ప్రవేశపెట్టాలని నేడు బొంబాయి, విజయవాడలలో జరిగిన వార్తా పత్రికల, వార్తా సంస్థల ఉద్యోగుల సభలు డిమాండ్ చేశాయి.

పత్రికా పరిశ్రమలో గుత్తాధిపత్య వ్యతిరేక వారం సందర్భంగా యీ సభలు జరిగాయి. బొంబాయిలో జరిగిన సమావేశానికి అఖిలభారత పాత్రికేయుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. బి. కోల్పే అధ్యక్షత వహించారు.

ప్రస్తుత యాజమాన్యం పద్ధతిని తమకు అనుకూలంగా యజమానులు మార్చుకొనకుండా ఉండేందుకు తక్షణమే ప్రభుత్వం ఆర్డినెన్సును జారీ చేయాలని యీ సభ డిమాండ్ చేసింది.

గుత్తాధిపత్య వ్యతిరేక వారాన్ని పాటించాలని, అఖిలభారత వార్తా పత్రికల ఉద్యోగుల సమాఖ్య, పాత్రికేయుల సమాఖ్య, సి. టి. ఐ. ఉద్యోగుల సమాఖ్య సంయుక్తంగా పిలుపు నిచ్చాయి.

సంఘటితమైన పద్ధతిలో పోరాటాన్ని సాగించడానికి కాన్ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా పై ఫెడరేషన్‌లను యీ సమావేశం కోరింది.

సభకుముందుగా టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఫ్రీ ప్రెస్ జర్నల్ పత్రికల ఎదుట పత్రికా ఉద్యోగులు, పాత్రికేయులు ప్రదర్శనలు జరిపారు.

సభలో శ్రీయుతులు మదనేత, రిపోర్టర్ తదితరులు ప్రసంగించారు.

విజయవాడలో

విజయవాడలో శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో నేటి సాయంత్రం విజయవాడ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ యూనియన్, జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. జి. బాలకృష్ణ అధ్యక్షతన గోష్ఠి జరిగింది.

ఏ. పి. డబ్ల్యు. జె. అధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ ప్రసంగిస్తూ యాజమాన్యవికేంద్రీకరణ బిల్లు పత్రికా పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగుల, పోరాటాలవలననే వస్తున్నదని అంటూ ఆ బిల్లు పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

పత్రికా పరిశ్రమలో గుత్తాధిపత్యం నిర్మూలనకు ఉద్యోగులు, పాత్రికేయులు సాగిస్తున్న పోరాటానికి ఎ.పి.టి.యు.సి. మద్దతు సర్వదా ఉంటుందని ఆయన వాగ్దానం చేశారు.

జాతీయోద్యమ కాలంలో కొన్ని ఆశయాలను, సిద్ధాంతాలను, ప్రజానీకం భావాలను ప్రతిబింబింపజేయడానికి పత్రికలు ఉండేవి. కాని యిప్పుడు కొన్ని స్వార్థపర వర్గాల ప్రయోజనాలను కాపాడుతూ కొన్ని పత్రికలు వ్యవహరిస్తున్నాయని విశాలాంధ్ర సంపాదకులు శ్రీ ఏటుకూరి బలరామమూర్తి తెలిపారు.

ప్రభుత్వం నుండి లక్షల రూపాయలను ఋణాల రూపంలో పొంది సామాన్య ప్రజానీకానికి వ్యతిరేకంగా గుత్త పత్రికలు తయారయ్యాయని ఆయన చెప్పారు.

ప్రజాభిప్రాయాన్ని మలచడానికి పత్రికలు ఒక ప్రధానమైన సాధనం. ఈ సాధనం గుత్తపెట్టుబడిదారుల చేతులలో వున్నది. ఈ సాధనాన్ని వారినుండి తీసివేస్తేనేగాని దేశం పురోగమించదు అని ఆయన అన్నారు.

గుత్తపత్రికలపైన అదుపు అవసరం, అందుచేతనే పత్రికా పరిశ్రమలో యాజమాన్యం వికేంద్రీకరణకు బిల్లు అవసరం. ఈ బిల్లుగనుక వచ్చినట్లయితే కొంతలో కొంతైనా మేలుజరగడానికి అవకాశం వుందని ఆయన చెప్పారు.

పత్రికలలో పనిచేసే కార్మికునికి, పాత్రికేయునికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు.

కొన్ని పత్రికలు కలుగజేస్తున్న కలుషిత వాతావరణాన్ని తొలగించాలని ఆయన కోరారు.

సి. ఐ. టి. యు. ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు ప్రసంగిస్తూ బిల్లును మరమత్తులతో కూడిన మద్దతును ప్రకటించారు.

ఈ బిల్లు యే రూపంలో ఉన్నదీ తెలియదు. దానిని సమగ్రంగా పరిశీలించాలి. ఈ బిల్లు నిజంగా పాత్రికేయులకు అంత మంచిని కలుగజేస్తుందన్న నమ్మకం తనకు లేదని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఈ బిల్లును తీసుకరావడంలో రాజకీయ ఉద్దేశ్యం ఉందని ఆయన చెప్పారు.

కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వీరమల్లయ్య ప్రసంగిస్తూ బిల్లులోని అంశాలను మార్పు చేయాలని అన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ అండవల్లి సత్యనారాయణ ప్రసంగిస్తూ మధ్యంతర ఎన్నికలకు ముందు కాంగ్రెసుపార్టీ చేసిన వాగ్దానాలను అమలుచేయించేందుకు పోరాడాలని, మొత్తం అన్ని రంగాలలో గుత్తాధిపత్యం నిర్మూలనకు ఆందోళన చేయాలని అన్నారు.

లయోలాకళాశాల ఫిజిక్స్ విభాగం అధిపతి శ్రీ వి. వి. కృష్ణారావు మాట్లాడుతూ గుత్తాధికారం హాని కలిగించే వ్యవస్థ అని, దాని నిర్మూలనకు పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అభ్యుదయకర చర్యలను నిరోధించేందుకు కాంగ్రెసును అభివృద్ధి నిరోధకులు చేజిక్కించుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని అలానే యాజమాన్య వికేంద్రీకరణ బిల్లును రాకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆ కుట్రలను ఎదుర్కోవాలని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యదర్శి మాట్లాడుతూ యాజమాన్యం వికేంద్రీకరణ బిల్లు పరిధిలోకి అన్నిరకాల పత్రికలు రావాలని అన్నారు.

తరువాత విజయవాడ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె పూర్ణచంద్రరావు బిల్లుపట్ల యూనియన్ వైఖరిని వివరించారు.

పాలకవర్గం వారు వినియోగించుకోవడం కోసమే ఈ బిల్లును తీసుకవస్తున్నారని చేస్తున్న వాదన అర్థంలేనిదని కార్మికుల ప్రాబల్యం కొరకు మాత్రమే తాము పోరాడతామని శ్రీ పూర్ణచంద్రరావు చెప్పారు.

ఈ సభకు ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, విశాలాంధ్ర, ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక కార్మికులు, జర్నలిస్టులు, కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు.

మెజారిటీ వాటాలపై డిమాండ్

బిల్లులో యజమానులు తమకు అనుకూలంగా వ్యాఖ్యానించుకొని తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నించే అంశాలున్నాయి. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, ఆలిండియా న్యూస్ పేపరు ఎంప్లాయీస్ ఫెడరేషన్‌లు ప్రతిపాదించిన సూచనలను, అంశాలను దృష్టిలో పెట్టుకొని బిల్లులోని లొసుగులను తొలగించి సర్వసమగ్రమైన బిల్లును తీసుకురావాలని ఈ గోష్ఠి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు తీర్మానించింది.

పత్రికలలో పాత్రికేయులకు, కార్మికులకు మెజారిటీ షేర్లు, బోర్డు ఆఫ్ డైరెక్టర్లలో మెజారిటీ సభ్యులు ఉద్యోగులకు చెందినవారు ఉండేవిధంగా బిల్లును రూపొందించాలని కూడా ఈ సమావేశం ప్రధానిని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

తెనాలి రిక్షా కార్మిక సమ్మె విరమణ

యజమానులతో ఒప్పందం

తెనాలి, సెప్టెంబర్ 10

గత ఆరు రోజులుగా జరుగుతున్న రిక్షా డ్రైవర్ల సమ్మె రేపటితో విరమింపబడుతుంది. యజమానులు, కార్మిక ప్రతినిధుల మధ్య నేడిక్కడ ఒప్పందం కుదిరినందున సమ్మె విరమింపబడుతుంది.

రిక్షా బండ్ల అద్దెను రు. 1.60 కు పెంచినందుకు నిరసనగా కార్మికులు సమ్మె చేశారు. సాయంత్రం 7 గంటలకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీరాములు సమక్షంలో ఒప్పందం జరిగింది. రేపటినుండి బండికి, పూటకు రు. 1.25 అద్దె 1.3.72వ తేదీ నుండి రు. 1.30 అద్దెను తీసుకునేందుకు యజమానులు అంగీకరించారు.

సంప్రదింపులలో కార్మికుల తరఫున శ్రీ ఈదర సాంబశివరావు, శ్రీ దొప్పలపూడి సాంబశివరావు, యజమానుల తరఫున శ్రీయుతులు లక్ష్మయ్య, సూర్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్రాల సరిహద్దు

సమస్యల పరిష్కారం

బెల్గాంజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిమాండ్

బెల్గామ్, సెప్టెంబరు 10

మహారాష్ట్ర - మైసూరు, మైసూరు - కేరళ సరిహద్దుసమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ బెల్గామ్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

ఇటీవల నాగపూర్, వైరాగ్ ప్రాంతాల్లో పోలీసులు జరిపిన కాల్పులను ఖండిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ కాల్పులకు కారకుడైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ రాజీనామా చేయాలని కూడా ఆ తీర్మానం డిమాండ్ చేసింది.

ఆర్టికల్ 31ను సవరిస్తేనే తీవ్రమైనమార్పులుసాధ్యం

శాసనసభలో శ్రీ రాజేశ్వరరావు స్పష్టీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ప్రైవేటు ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పుడు నష్టపరిహారం చెల్లించే సమస్యకు సంబంధించిన ఆర్టికల్ 31 (2)ని సవరించడంవల్లనే తీవ్రమైన మార్పులు సాధ్యమవుతాయని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు నేడు శాసనసభలో అన్నారు.

25 వ రాజ్యాంగసవరణబిల్లుపై చర్చలో ఆయనపాల్గొన్నారు. చర్చఅనంతరం బిలును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. శ్రీ రాజేశ్వరరావు తన ప్రసంగంలో ఇలా అన్నారు:

సుప్రీంకోర్టు నిర్ణయాల దృష్ట్యా నష్టపరిహారం చెల్లింపులో ఏర్పడిన యిబ్బందులను అధిగమించేందుకు మొదటి అవకాశంలోనే పార్లమెంటు పై సవరణను ఆమోదించాలి. ప్రజావసరాలకోసం ప్రైవేటు ఆస్తిని స్వాధీనంచేసుకుంటే నష్టపరిహారం యివ్వాలని ఆర్టికల్ 31 (2) చెప్తోంది. నష్టపరిహారం మార్కెట్ విలువతో సమానంగా ఉండాలని బ్యాంకుల జాతీయకరణసమస్యలో సుప్రీంకోర్టు వాక్యం చెప్పింది. దీనివల్ల గనులు, టీ తోటలు, స్వదేశీ విదేశీ సంస్థలు మొదలైనవాటి స్వాధీనంలో సమస్యలు ఉత్పన్నమయ్యాయి.

ఈ ఆర్టికల్‌లో "నష్టపరిహారం" అనే పదం తొలగించి "మొత్తం" అనే పదం చేర్చాలి. అందువల్ల ఆ మొత్తాలను రాష్ట్రాలు వాయిదాల పద్ధతిలోగానీ, బాండ్ల మాదిరిగాగానీ చెల్లించబడుతాయి.

కోర్టుల పరిధి నుండి ఏ చట్టాన్నయినా పార్లమెంటుగానీ, శాసన సభగానీ తొలగించి ఆదేశిక సూత్రాలు అమలుజరిపేందుకు కొత్త క్లాజు31 (సి) ఉద్దేశించబడింది, అయితే ఆర్టికల్స్ 14, 19, 31, లను [illegible] ఉల్లంఘిస్తున్నదనే ప్రాతిపదికపై విస్తృతమైన అధికారాలు దుర్వినియోగం చేయబడతాయనే భయాలకు తావిస్తున్నది. పార్లమెంటులోని పార్టీలన్నీ ఈ విషయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలించాలి.

తీర్మానాన్ని సభ ఆమోదించిన అనంతరం, రాజ్యాంగానికి మరికొన్ని సవరణలు చేయాలని సూచించింది. ప్రభుత్వోద్యోగుల సామాజికంగా విద్యావిషయకంగా వెనుకబడిన తరగతులవారికి రాజ్యాంగపరమయిన గ్యారంటీలు యిస్తూ సవరణలుచేయాలని తెలిపింది. ఈ విషయమై 4 తీర్మానాలు చేయబడ్డాయి. రాష్ట్రాలలోని స్థానికాధికార్లు కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై పన్నులువేసే అవకాశం కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలని కూడా సూచించారు. ఆదేశిక సూత్రాల అమలుకు ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకునే సందర్భంలో సుప్రీంకోర్టు, హైకోర్టుల రిట్ల పరిధిని కుదించాలని కాంగ్రెస్ సభ్యులు శ్రీ జి. వెంకటరెడ్డి అన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై స్థానికాధికార్లు పన్నులు వేయాలని యిచ్చిన సూచన పట్ల కాంగ్రెస్ సభ్యులు శ్రీ సిహెచ్. హనుమయ్య హర్షం ప్రకటించారు.

చిన్న చిన్న చర్యలు తీసుకునేకంటే ప్రాథమిక హక్కుల జాబితానుండి ఆస్తి హక్కును తొలగిస్తే మంచిదని సిండికేట్ నాయకులు శ్రీ టి. ఏ. యస్. చలపతిరావు అన్నారు.

ఈ సవరణలవల్ల మైనారిటీల హక్కులకు భంగం కలుగుతుందేమోనని మజ్లిస్ సభ్యులు శ్రీ సలావుద్దీన్ ఒవైసి భయం వ్యక్తం చేశారు.

క్లాజు 31 (సి) వల్ల ఏర్పడబోయే అధికారాలు ఆస్తికి మాత్రమే సంబంధించినందున ఎట్టిభయాలకూ తావులేదని చర్చకుసమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ముస్లింలీగ్ ఏకీకరణ యత్నాల విఫలం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

గత సంవత్సరం పాకిస్తాన్‌లో జరిగిన ఎన్నికలలో ఘోర పరాజయం పొందిన ముస్లింలీగ్‌ను ఉపయోగించుకునేందుకు పాక్ సైనిక ముఠా చేసిన యత్నం విఫలమైంది.

ముస్లింలీగ్‌లోని 3 పక్షాల విలీనీకరణకు వ్యతిరేకంగా పాక్ ముస్లింలీగ్ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ ఖయూంఖాన్ తుది నిర్ణయం చేసినట్లు డాన్ పత్రిక వ్రాసింది.

శాసన మండలి హౌస్‌కమిటీ సభ్యులు

సభాధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 11

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితిపై పరిశీలన జరిపేందుకు శాసన మండలిలో 10మంది సభ్యులుగల హౌస్‌కమిటీని ఏర్పాటు చేసినట్లు సభాధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి నేడు ప్రకటించారు.

ఈ కమిటీలో శ్రీయుతులుడాక్టర్ సిహెచ్ దేవానందరావు అప్పలనాయుడు, ఎ. వెంగల్‌రెడ్డి, కలపాల సూర్యప్రకాశరావు, కె. ఎల్. మహేంద్ర, జి. బాపనయ్య, ఎం. ఆర్. శ్యామరావు, కె. ప్రభాకరరెడ్డి, డి. ఎస్. పి. రెడ్డి, వి. రామారావులు వున్నారు.

డాక్టర్ దేవానందరావు ఈ కమిటీకి అధ్యక్షులుగా నామినేట్ చేయబడ్డారు. ఈ కమిటీ తన నివేదికను శాసనమండలి వచ్చే సమావేశంలో సమర్పించాలని స్పీకర్ చెప్పారు.

గురువారంనాడుసభలో సాంఘికసంక్షేమ హాస్టళ్ళపై చర్చ సందర్భంగా ఆ హాస్టళ్ళు చాలాహీనంగా నిర్వహించబడుతున్నాయని సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

హౌస్ కమిటీని ఏర్పాటు చేయాలనే అభిప్రాయాన్ని అన్ని పార్టీలవారు వ్యక్తపరిచారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నెం. 1/71

ఈ క్రింది సైజులో రెండు వేర్వేరు గేజీలు కల్గిన పోలిథిన్ సంచులు సప్లయి చేయుటకు కిలోగ్రాముకు రేటులను కోట్ చేస్తూ తెల్లకాగితముమీద సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. 200 గేజి 12.1970 సెం. మీ × 20.32 సెం. మీ సైజు.

2. 150 గేజి 12.1970 సెం. మీ × 20 32 సెం. మీ సైజు వీటికి అడుగున 2.54 సెం. మీ (1″) లోపల చివరిఅంచు నుండి 0,4 3 సెం, మీ (1/6″) వెడల్పు కలిగిన (7.62 సెం. మీ (3″) దూరముగా రెండుకంతల బెజ్జాలు కలిగివుండాలి. సీలు వేసినటెండర్లు జిల్లా అటవీశాఖాధికారి, బాంబూ ప్లాంటేషన్ డివిజన్, నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి 25.9.1971 న గాని అలోపునగాని చేరునట్లు పంపాలి. సుమారుగా కావలసిన మొత్తం పోలిథిన్ సంచులు 850 కిలోలు. 25.9.71న సాయంత్రము 5 గంటలవరకు తీసుకోబడిన సీలువేసిన టెండర్లు జిల్లా ఫారెస్ట్ ఆఫీసరు వారిచేత సాయంత్రము 5 గంటలకు నర్సీపట్నం వారి ఆఫీసులో టెండర్లు తెరవబడును. ఆ తేదీ తరువాత వచ్చిన టెండర్లు అంగీకరించబడవు. టెండరు ఫారముగాని లేక టెండరు ఫీ గానిలేదు. టెండరు ఫైనలైజ్ అయినతరువాత ఇండెంట్ తీసుకున్న తరువాత ఒక నెలరోజులలోపల సప్లయిలు ప్రారంభించాలి. సప్లయిలు నర్సీపట్నంకు యస్ ఆర్. యం. టి పార్శిల్ సర్వీసుద్వారా డెలివరీ చేయాలి. సరుకు పూర్తిగాను మరియు సంతృప్తికరంగాను చేరినతరువాతనే పేమెంటు ఇవ్వబడును. రైల్వే రిసిప్ట్ బ్యాంకుద్వారా అంగీకరించబడదు. అక్సెప్ట టెండరుదారు జిల్లా ఫారెస్టు ఆఫీసరువారితో అగ్రిమెంటు వ్రాసుకోవాలి. మరియు ఈ ఆఫీసు నుండి కన్ఫర్మేషన్ ఆర్డర్లు తీసుకున్న 7 రోజులలోపల సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రు. 500/- డిపాజిట్ చేయాలి

(సం.) సి. భాస్కరరావు,
జిల్లా అటవీశాఖాధికారి,
బాంబూ ప్లాంటేషన్ డివిజన్,
నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా,
ఆంధ్రప్రదేశ్.





N T. R Rao, B A
61 A BAZULLAH ROAD MADRAS 17

సోదరుడు, శ్రీకృష్ణ తీసిన "మోసగాళ్ళకు మోసగాడు" చిత్రం చూశాను ఎంతో ప్రయాసకులోనై ఒక విశిష్టమైన సాంకేతిక విలువతో, యీ చిత్ర నిర్మాణం జరగాలన్నధ్యేయం, పట్టుదల, ప్రతిషాటులోను, ప్రతిఫ్రేములోనూ కన్పించింది. తెలుగు బాషలో చూస్తున్న ఇంగ్లీషు చిత్రమా అనిపించింది. ముఖ్యంగా ప్రశంసించదగినది ఛాయాగ్రహణము ఇంత మనోజ్ఞంగా ఉన్నత ప్రమాణంలో కెమెరాను ఉపయోగించిన శ్రీ స్వామి అభినందనీయుడు కథకు అనుగుణ్యమైన వేగంతో దర్శకత్వం నిర్వహించిన శ్రీదాసు ప్రశంసాపాత్రుడు

ఇంత సాంకేతిక విలువలతో జాతీయత, మన సంస్కృతి, మన సాంఘిక వాతావరణం ప్రతిబింబించే అభ్యుదయ భావ పూరితములైన మహత్తర కళాఖండాలను అభిమానులకు శ్రీకృష్ణ అందించగలరని ఆశిస్తూ సాహసోపేతమైన యీ చిత్ర నిర్మాణ కృషికి అతన్ని అభినందిస్తున్నాను.

A Nageswara Rao
MOVIE ARTIST

ANNAPURNA
1 10 66 BEGUMPET
HYDERABAD 16 (A P) INDIA

"మోసగాళ్ళకు మోసగాడు" చిత్రం చూస్తే అతివ్యయప్రయాసలకోర్చి తీసిన చిత్రంలా కన్పిస్తుంది ఎవ్వరూ వెళ్ళనంత దూరం వెళ్ళి, అధికవ్యయం చేసి, ఎంతో శ్రమపడి తీసిన తెలుగు చిత్రం పంచరంగుల్లో ఒక మంచి చిత్రం తీయాలన్న సదాశయంతో ప్రయత్నించిన శ్రీకృష్ణను ఎంతైనా అభినందించాలి —

౭ 9.71

కృష్ణ సాహస యాత్ర

ఈ ఆట ఎలా ఆడాలి?

1 మామూలుగా 'అష్టా—చెమ్మా' ఆటలో వాడే నాలుగు గవ్వలతోగానీ, నాలుగు చింతపిక్కలతో గానీ, ఈ ఆట ఆడవచ్చు

2. 1 వ గడినుండి బయలుదేరి ఎవరు ముందుగా నిధికి చేరుకొంటారో వారే గెలిచినట్లవుతుంది 50 వ లోకి వచ్చిన తరువాత కన్ను 'ఒకటి' పడితేనే నిధిలోకి వెళ్లాలి

3. మొట్టమొదటి అష్టాగాని, చెమ్మాగానీ పడాలన్న నిబంధన లేదు మొదటి పందెంతోనే కాయలు నడపటం ప్రారంభించవచ్చు బొమ్మవున్న గడిలో పడినప్పుడు ఏం చేయాలో ఆ బొమ్మవున్న గడికి ముందుగడిలో చదివితే తెలుస్తుంది ఆ ప్రకారం కాయను ముందుకుగాని-వెనక్కు-గాని నడపాల్సివుంటుంది. బొమ్మలేని గడిలోపడితే వెనక్కి-ముందుకి వెళ్లాల్సిన పని లేదు! బొమ్మవున్న గడిలోజరిగే పూర్తికథ దిగువనేవుంది చదివిఆనందించండి తర్వాత...

"మోసగాళ్లకు మోసగాడు" సినిమా చూడండి

1 పేదరాలిటి పెన్నిధి. మంచివాళ్ళకు మంచివాడు. మోసగాళ్ళకు మోసగాడు కృష్ణప్రసాద్ సాహసయాత్ర ప్రారంభమైంది

3 రాధని కలుసుకున్నాడు కృష్ణ. రాధ తన తండ్రిని చంపిన హంతకులపై పగ సాధించడానికి వాడికి అన్ని విద్యలూ నేర్పాడు. ముందుకు సాగాడు యువకుడు! (ముందుకి నాలుగులోకి)

5 పాముపిల్ల బిజిలీ అడ్డుపడింది. నిధి సంపాదించడానికి కృష్ణ సహాయం కోరింది. నిరాకరించాడు కృష్ణ. కృష్ణమీద మోజుపడ్డ బిజిలీ రాధమీద పగబట్టింది! (వెనక్కి 2 లోకి)

8 నక్కజిత్తుల నాగన్న కృష్ణని మోసం చేయబోతే. కృష్ణ నాగన్నని ఎడారిలో వదిలిపెట్టి తగినశాస్తి చేశాడు! (ముందుకి 9 లోకి)

10 బిజిలీ చిక్కుడి సహాయంతో రాధని చంపడానికి వస్తే కృష్ణ రక్షించాడు. తన సాహస యాత్రలో మరొక రెండడుగులు ముందుకు వేశాడు! (12 లోకి)

13 ఎడారిలోనుంచి ఎలాగో బయటపడి నాగన్న కృష్ణని చంపడానికి ప్రయత్నించడంతో కృష్ణ సాహస యాత్రకి చిన్న అటంకం వచ్చింది. (11 లోకి)

16 నాగన్న బారినుండి రాధ కృష్ణని రక్షించింది. ఇద్దరూ ముందుకు సాగారు. (ముందుకి18లోకి)

20 నక్కజిత్తుల నాగన్నకి పాముపిల్ల బిజిలీ తోడైంది, ఇద్దరూ కలిసి కృష్ణని ఎడారిలో నానాహింసలు పెట్టారు యాత్రకు మళ్ళీ అటంకం వచ్చింది! (వెనక్కి 12లోకి)

22 ఎడారిలో కృష్ణకి అనుకోకుండా నిధికి మార్గం తెలిసింది. నిధికోసం కృష్ణని తమతో తీసుకు వెళ్ళారు నాగన్న, బిజిలీ. సాహస యాత్ర ముందుకి కొనసాగింది (25 లోకి)

27 తన తల్లిదండ్రులను చంపిన హంతకులపై పగ సాధించడానికి కృష్ణ వాళ్ళని వెదుకుతూ ముందుకు సాగాడు. బిజిలీ జిత్తులు తెలుసుకున్న నాగన్న బిజిలీని దారిలోనే వదిలి కృష్ణని అనుసరించాడు. రాధకూడా కృష్ణతో బయలుదేరింది (29 లోకి)

32 తల్లిదండ్రులను చంపిన హంతకులలో ఒకరైన బెజవాడ ముంగయ్యని పరలోకానికి పంపించాడు కృష్ణ. (ముందుకి 33 లోకి)

35 పగ సాధించడానికి బయలుదేరిన కృష్ణని హంతకుల్లో మరో ఇద్దరు అయిన నెల్లూరు రంగయ్య, ఏలూరు లింగయ్య బంధించారు. యాత్రకు మళ్ళీ మరో అంతరాయం ఏర్పడింది (వెనక్కి 15 లోకి)

38 రాధ శత్రువులను మాయచేసి... కృష్ణని విడిపించింది. పగ సాధించడానికి బయలుదేరాడు కృష్ణ! (39 లోకి)

40 నెల్లూరు రంగయ్య ఏలూరు లింగయ్యలను ద్వంద్వయుద్ధంలో హతమార్చి, కృష్ణ ధైర్యంగా ముందుకు సాగాడు (ముందుకి 41 లోకి)

42 హంతకులలో మరొకడైన చిత్తూరు చెంగయ్య దారికాడు! కృష్ణ వాణ్ణి కూడా పైకి పంపించి నాగన్న, రాధలతో ముందుకు సాగాడు 43 లోకి)

44 హంతకులలో మరొకడు చిన్నయ్యకి కూడా కాలం మూడింది, కృష్ణ చిన్నయ్యని కూడా హతమార్చాడు! (ముందుకి 45 లోకి)

47 దానాపు నిధిని కనుక్కొన్నారు. సమయానికి వచ్చిన సత్యం బిజిలీతో సహా వచ్చి అడ్డు పడ్డాడు. కృష్ణ సాహసయాత్రకి చాలా పెద్ద అవరోధం ఏర్పడింది. (వెనక్కి 4 లోకి)

49 సత్యం, బిజిలీలను ఎలాగో తప్పించుకున్నా ఇంతలో కన్నయ్య నిధి చేజిక్కించుకోబోగా కృష్ణ ప్రయత్నాన్ని అడ్డుకున్నాడు. (వెనక్కి 2లోకి)

50 అన్ని అటంకాలు తొలగించుకొని నిధిని చేరుకున్నాడు సాహసవంతుడు కృష్ణప్రసాద్. ధనికుల కొరకు న్యాయం, దరిద్రుల కొరకు న్యాయంగా పుండవలెనని కోరాడే కృష్ణప్రసాద్ ఆ నిధిని పేదలకు పంచిపెట్టడంలో ఆశ్చర్యం ఏముంది!!


14
15
నాగన్న మళ్లీ వచ్చాడు జాగ్రత్త! వెనక్కి 11 లోకి
12
11
10
చిక్కుడువచ్చాడు తన్నులుతిన్నాడు. ముందుకి 12 లోకి
9
8
నక్కజిత్తుల నాగన్న ఆట కట్టింది! ముందుకి 9 లోకి
7
రాధ వచ్చి రక్షించింది ఇకముందుకి 18 లోకి
15
శత్రువులకి దొరికాడు కృష్ణ వెనక్కి 15 లోకి
34
33
32
బెజవాడముంగయ్య దొరికాడు! ముందుకి 33 లోకి
35
31
6
16
36
నిధిని చేరుకొనే సమయానికి సత్యం అడ్డు తగిలాడు వెనక్కి 4 లోకి
47
46
45
30
5
బిజిలీ అడ్డు పడింది వెనక్కి 2లోకి
17
రాధ మళ్లీ రక్షించింది. ముందుకి 39 లోకి.
కన్నయ్య అడ్డు తగిలాడు. వెనక్కి 2 లోకి
51
44
29
4
37
48
3
38
49
18
అన్ని అటంకాలు తొలగాయి విజయం మీదే!
చిన్నయ్య పని కూడా అయినట్లే! ముందుకి 45 లోకి
28
నాగన్న, బిజిలీ కృష్ణను ఎడారిలో బంధించారు. వెనక్కి 12 లోకి
50
43
27
19
నెల్లూరురంగయ్య ఏలూరులింగయ్య వచ్చారు! ముందుకి 41 లోకి
40
చిత్తూరుచెంగయ్య పనియిపోయింది! ముందుకి 43 లోకి
2
20
39
41
42
హంతకులు పారిపోతున్నారు త్వరగా వెళ్లాలి 29 లోకి.
26
నిధి రహస్యం తెలిసిందిగా! పర్వాలేదు ముందుకి 25 లోకి
22
పక్కన ఉన్నది కృష్ణ తల్లి తండ్రులు మరెం బతుంలేదు!
21
23
24
25
NVKR
పదండి!

దీనిని కత్తిరించి మీ దగ్గర పుంచుకోండి.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-4. R. No. 1138/57